RNI No.TELTEL/2005/16755

# ప్రజాబలం

PRAJABALAM Telugu Daily తెలుగు దినపత్రిక

Website: prajabalam.in




హైదరాబాద్ | 13 జనవరి 2026 మంగళవారం | పేజీలు:12 | వెల రూ.2.00 | సంపుటి:21 | సంచిక:188

## ప్రజా భవన్‌లో బాల భరోసా పథకాన్ని సిఎం రేవంత్ రెడ్డి



వార్తా 3 లో

## రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు సంక్రాంతి పండుగ కానుక రేవంత్ రెడ్డి

వార్తా 3 లో



# అక్రమార్కుల భరతం పడతాం

## మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి






వార్తా 2 లో

## ఇరాన్ దేశంలో హింస ద్వారానే నాయకులు పరిపాలిస్తున్నారు

**ఆ దేశం పరిమితులు దాటిందిఇరాన్ నాయకులతో సమావేశానికి ముందే చర్యలు తీసుకుంటాం అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్**

న్యూయార్క్ జనవరి 12 (ఎక్స్ ప్రెస్ న్యూస్ );: ఇరాన్ దేశంలో హింస ద్వారానే నాయకులు పరిపాలిస్తున్నారని అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ తెలిపారు. ఆ దేశం పరిమితులు దాటినట్లుగా కనిపిస్తుందని, అమెరికా సైన్యం నిశితంగా గమనిస్తుందన్నారు. ఇరాన్ నాయకులు తనకు ఫోన్ చేశారని, వారితో చర్చలు జరపడానికి సిద్ధంగా ఉన్నానని ట్రంప్ ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఇరాన్‌లో ఆందోళనకారులు పెద్ద ఎత్తున నిరసనలు తెలుపుతుండడంతో బలమైన ప్రత్యామ్నాయాలను పరిశీలిస్తున్నామన్నారు. ఇరాన్ నాయకులతో సమావేశానికి ముందే చర్యలు తీసుకునే అవకాశం ఉందని ట్రంప్ స్పష్టం చేశారు. ఇరాన్‌లో ఇంటర్ నెట్ నిలిపివేతపై ట్రంప్ స్పందించారు. స్పేస్ ఎక్స్ అధినేత ఎలాన్ మస్క్‌తో మాట్లాడి ఇంటర్‌నెట్ సేవలు పునరుద్ధరిస్తామని చెప్పారు. ఇరాన్‌లో నిరనసకారులను పెద్ద ఎత్తున అణచివేస్తున్నారు. ఈ ఘర్షణల్లో 496 మంది ఆందోళనకారులు, 48 భద్రతా సిబ్బంది చనిపోయారు. పది వేల మందికి పైగా ఆందోళనకారులను పోలీసులు అరెస్టు చేసి జైలుకు తరలించారు. ఈ ఘర్షణల్లో భారతీయులతో పాటు విదేశీయులు ఎవరు మరణించలేదని ఆ దేశాల రాయబార కార్యాలయాలు వెల్లడించాయి. ఇరాన్‌పై అమెరికా, ఇజ్రాయిల్‌తో కలిసి యుద్ధం చేసే అవకాశం కనిపిస్తుంది. ఇప్పటికు ఇరాన్ పై యుద్ధమేఘాలు కమ్ముకున్నాయి.

## ఖమ్మం జిల్లాలో బేయర్– డ్రోగో డ్రోన్స్ వ్యవసాయ సేవల కార్యక్రమాన్ని ప్రారంభించిన మంత్రి తుమ్మల నాగేశ్వరరావు



**ఖమ్మం ప్రతినిధి జనవరి 12 (ప్రజాబలం)** వ్యవసాయ రంగంలో ఆధునిక సాంకేతికతను రైతుల వరకు చేరవేసే లక్ష్యంతో బేయర్ సంస్థ డ్రోగో డ్రోన్స్ కలిసి నిర్వహించిన డ్రోన్ ఫార్మర్ లాంచ్ ప్రోగ్రామ్ ఖమ్మం జిల్లా రఘునాథపాలెం మండలం చింతగుర్తి గ్రామంలో ఘనంగా నిర్వహించబడింది ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు ముఖ్య అతిథిగా హాజరై డ్రోన్ స్ప్రేయింగ్ సేవలను ప్రారంభించారు ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ డ్రోన్ సాంకేతికత రైతుల శ్రమను గణనీయంగా తగ్గించి సమయాన్ని ఆదా చేయడంతో పాటు పంట దిగుబడులు పెంచడంలో కీలక పాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో అదనపు జిల్లా కలెక్టర్ శ్రీమతి శ్రీజ ఖమ్మం టౌన్ మేయర్ శ్రీమతి నీరజ జిల్లా వ్యవసాయ అధికారి పుల్లా రావు పాల్గొని






రైతులకు డ్రోన్ వ్యవసాయ సాంకేతికతపై అవగాహన కల్పించారుబేయర్ సంస్థ తరపున సౌత్ యూనిట్ హెడ్ శ్రీ జి.వి.ఎస్. నాయుడు మరియు సౌత్ యూనిట్ మేనేజ్మెంట్ సభ్యులు పాల్గొన్నారు ఈ కార్యక్రమం ద్వారా తెలంగాణ రాష్ట్రంలో ఆధునిక డ్రోన్ వ్యవసాయ సేవలకు కొత్త ఊపొచ్చిందని నిర్వాహకులు తెలిపారు

# నిబద్ధతతో ప్రజలకు సేవ చేయాలి

### స్టడీ సర్కిల్ లో మరింత మెరుగైన సౌకర్యాల కల్ప

### గ్రూప్ 1 ట్రైనీలతో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క

**హైదరాబాద్ ప్రజాబలం ప్రతినిధి**ఇందిరమ్మ ప్రజా ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసం నూతన ఆలోచనలు చేసి సరికొత్త కార్యక్రమాలతో ముందుకు వెళుతోందని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క పేర్కొన్నారు. వివిధ సమస్యలతో ఇబ్బందులు పడుతున్న ప్రజలకు మేలు చేసేలా మీరు అత్యంత నిబద్ధతతో ముందుకు వెళ్లాలన్నారు. సామాజికంగా, ఆర్థికంగా వెనుకబడిన స్థానం నుంచి వచ్చిన మీరు రేపటి రోజున వెనుకబడిన వారికి, సమాజంలో నిలదొక్కుకోవాడినికి ఇబ్బందులు పడుతున్నవారికి మీరంతా తోడ్పాటును అందించాలన్నారు. సోమవారం నాడు ప్రజాభవన్ లో తెలంగాణ ఎస్సీ స్టడీ సర్కల్ లో శిక్షణ పొంది గ్రూప్ 1 సాధించిన శిక్షణపొందుతున్న వారికి మెమంటోలు అందించారు. ఈ కార్యక్రమంలో ఉప ముఖ్యంత్రితో పాటు మంత్రివర్యులు అడ్లూరి లక్ష్మన్ కుమార్, ఎంపీ బలరామ్ నాయక్, ఎమ్మెల్యే రాందాస్ నాయక్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. ప్రజా ప్రభుత్వ అధికారంలోకి వచ్చాక స్టడీ సర్కిల్ లో మౌలిక వసతులు ఏమిధంగా మెరుగు పరిచమామో మీకందరికీ తెలుసన్నారు. ఇప్పుడున్న వసతులను మరింతగా మెరుగుపరిచేందుకు వచ్చే ప్రభుత్వం తగు



నిర్ణయం తీసుకుంటుందని చెప్పారు. ట్యాంక్ బండ్ వద్ద అంబేద్కర్ భవన్ ముందున్న ఎకరమున్నర స్థలాన్ని బాగు చేపించి అక్కడ నిరంతరం విద్యాసదుపాయాలు కల్పిస్తామని ప్రకటించారు. తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ద్వారా గ్రూప్ 1కు ఎంపికై శిక్షణ పొందుతున్న మీకు శుభాకాంక్షలు చెప్పారు. సుదీర్ఘకాలం మీరు ఈ ఉన్నత స్థాయి ఉద్యోగాల్లో ఉంటారు.. భవిష్యత్ లో మీ ప్రజలకు పెద్ద ఎత్తున సేవ చేయాలన్నారు. మీ తల్లిదండ్రులు గౌరవింపపడేలా, సమాజం హర్షించేలా మీరంతా ప్రజలకు సేవ చేయాలని చెప్పారు. ప్రస్తుతం ఉన్న



పోటీ ప్రపంచంలో మీరు తట్టుకుని నిలబడి గ్రూప్ 1 వరీక్షలో ఉత్తీర్ణత సాధించడం అంతమాషీ కాదన్నారు. భవిష్యత్ లో మీరు పనిచేసే వివిధ దాల్లో దశాబ్దాల పాటు పనిచేయబోతున్నారు. ప్రజల క్షేమం కోసం ప్రభుత్వాలు తీసుకున్న నిర్ణయాలను మీ పరిధిలో చిత్తశుద్ధితో అమలు చేయాలని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క చెప్పారు.

ప్రజాబలం

13 జనవరి 2026 మంగళవారం

# అందరి చూపు మోడీ వైపు...

ఉరుము ఉరిమి మంగళం మీద పడ్డ చందంగా మారింది అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పరిస్థితి.. రష్యా?ఉక్రెయిన్ యుద్ధం ముగించడానికి ఇప్పుడు భారత్‌పై బాంబు పేల్చాలని నిర్ణయించాడు. రష్యాను ఒప్పించడమో.. ఢీకొనడం సాధ్యం కాక.. రష్యా నుంచి ఆయిల్ కొనుగోలు చేస్తున్న భారత్‌పై భారీగా టారిఫ్ విధించేందుకు పావులు కదుపుతున్నారు. రష్యాపై ఒత్తిడి పెంచేందుకు ద్వైపాక్షిక ఆంక్షల చట్టానికి అంగీకారం తెలిపారు. సెనేటర్ గ్రాహం ఎక్స్‌లో పోస్ట్ పెట్టి ట్రంప్‌తో చర్చలు జరిపినట్లు వెల్లడించారు. రష్యా నుంచి చమురు కొనుగోలు చేసే దేశాలపై 500 శాతం సుంకాలు విధించే అధికారాన్ని యుఎస్ పొందుతుంది. వచ్చే వారంలో ఓటింగ్ జరగనుంది. పుతిన్ యుద్ధానికి పరోక్షంగా నిధులు అందించడానికి భారత్, చైనా కారణమని ట్రంప్ ఆరోపణ. చైనా ప్రపంచంలోని అతిపెద్ద రష్యన్ చమురు కొనుగోలుదారు, భారత్ రెండో స్థానంలో ఉంది. ఈ ఆంక్షలు రక్తపాతానికి మద్దతును కట్టడి చేస్తాయని గ్రాహం వాదన. గతేడాది భారత దిగుమతులపై 50 శాతం సుంకాలు విధించినట్లే ఇప్పుడు మరింత గట్టిగా ఉంటుంది. భారత్?అమెరికా మధ్య వాణిజ్య ఒప్పంద చర్చలు కొనసాగుతున్నాయి. ఈ బిల్లు ఆంక్షలు ఈ సంభాషణలను ప్రభావితం చేస్తాయి. భారత్ ఆర్థిక వ్యవస్థకు చమురు ధరల పెరుగుదల భారాన్ని మోపవచ్చు. పుతిన్ శాంతి మాటలు చెబుతూనే యుద్ధాన్ని కొనసాగిస్తున్నారని గ్రాహం విమర్శించారు. ఈ ఆంక్షలు మాస్కో ఆదాయాలను తగ్గించి ఉక్రెయిన్‌కు మద్దతును బలోపేతం చేస్తాయి. బ్రెజిల్ వంటి ఇతర దేశాలు కూడా ఈ జాబితాలో చేరతాయి. ఈ చర్య భారత్‌కు రష్యన్ చమురు ఆధారాన్ని ప్రశ్నిస్తుంది. ప్రత్యామ్నాయ మూలాలు కనుగొనడం, యుఎస్‌తో దౌత్య చర్చలు జరపడం అవసరం. ట్రంప్ విధానం ఉక్రెయిన్ యుద్ధాన్ని త్వరగా ముగించే అవకాశాన్ని కల్పిస్తుంది. కానీ ఆర్థిక సవాళ్లను తెచ్చిపెడుతుంది. ట్రంప్ పాలిటిక్స్‌లో కొత్త మలుపు ఇది. వెనుజువెలాలోకి అమెరికా సైనికులను పంపించి ఆ దేశ అధ్యక్షుడు నికోలస్ మదురోను, ఆయన భార్యను కిడ్నాప్ చేశారు. ఈ క్రమంలో ఆ దేశంలోని చైనా, రష్యా డిఫెన్స్ సిస్టం విఫలమయ్యాయి. దీంతో అమెరికా ఆపరేషన్ విజయవంతమైంది. దీంతో ట్రంప్‌కు అహంకారం తలకెక్కింది. దీంతో క్యూబా, ఇరాన్, కొలంబియా, మెక్సికోతోపాటు భారత్‌ను టార్గెట్ చేశారు. వెనెజువెలాలో మదురో దంపతులను లక్ష్యంగా చేసుకుని యుఎస్ విజయవంతమైంది. రష్యా ఎస్?300, చైనా రాడార్లు అమెరికా చొరబాటును పసిగట్టలేకపోయాయి. దీంతో యుఎస్ ఆయుధాల ఆధిపత్యాన్ని నిరూపించింది. ఈ సంఘటన ఆయిల్ వనరులపై యుఎస్ ఆకాంక్షలను స్పష్టం చేస్తోంది. వెనుజువెలాలోని 303 బిలియన్ బ్యారెళ్ల క్రూడ్ ఆయిల్‌ను తరలించుకుపోవడానికి యుఎస్ కంపెనీలను ట్రంప్ ప్రోత్సహిస్తున్నారు. వెనుజువెలాలో విజయం తర్వాత ట్రంప్ ఇప్పుడు మరో ఐదు దేశాలపై ఫోకస్ పెట్టాడు. వెనెజువెలాపై ఆధారపడి ఉన్న క్యూబాను త్వరగా కూల్చివేస్తామని ట్రంప్ ప్రకటించారు. ఆయిల్ సరఫరాలు ఆగిపోతే ఇది సులభమవుతుందని వ్యూహం. అందుకే క్యూబాను ఫస్ట్ టార్గెట్ చేశారు. క్యూబాకు చెందిన మచాడో కూడా అమెరికాకు మద్దతు ఇస్తున్నారు. ఇరాన్‌పై మునుపటి దాడుల్లోనూ రష్యన్ టెక్నాలజీ విఫలమైంది. కొలంబియా అధ్యక్షుడు పెట్రోతో మాటల యుద్ధం ఉధృతమైంది. ఈ దేశాల్లో పాలన మార్పులు లక్ష్యంగా యుఎస్ ఒత్తిడి పెరుగుతోంది. కానీ పెట్రో బలంగా నిలబడ్డారు. ట్రంప్‌కు సవాల్ చేస్తున్నారు. అయితే కొలంబియా మెక్సికో పక్కనే ఉంది. అందుకే దానిని కూడా ఆక్రమించి చూస్తున్నారు. అమెరికా కోర్టుల ప్రకారం ఇవి తప్పు చేస్తున్నాయి కాబట్టి అక్కడి ప్రభుత్వాలను కూలుస్తామని ట్రంప్ అంటున్నారు. అక్రమ వలసలు, మాదకాలు కారణంగా మెక్సికోను లక్ష్యంగా చేసుకుని యుఎస్ సైనిక చర్యలు ఆలోచిస్తోంది. సరిహద్దు భద్రతకు ఇది ముఖ్యమని ట్రంప్ వాదన. నాటో సభ్య దేశమైన డెన్మార్క్ భూభాగం గ్రీన్‌లాండ్‌ను యుఎస్ కోరుతోంది. భద్రతా కారణాలతో ఈ డిమాండ్ ప్రపంచవ్యాప్త చర్చనీయాంశం. ఇది యుఎస్ ప్రభావాన్ని ఈ ప్రాంతంలో విస్తరించే అవకాశాన్ని కల్పిస్తుంది. ట్రంప్?మోదీ మధ్య వ్యాఖ్యలు ఉధృతమవుతున్నాయి. రష్యా నుంచి ఆయిల్ దిగుమతులు, టారిఫ్‌లు, మొక్కజొన్న వ్యాపారం విషయాల్లో యుఎస్ ఒత్తిడి పెరిగింది. షెల్ ఆయిల్ కొనుగోళ్లకు భారత్‌ను లక్ష్యంగా చేసుకుంటోంది. భారత్ మౌనంగా ఉండి స్వంత ఆస్థాను కాపాడుకుంటోంది. యుఎస్ ఆయుధాలు అమ్మకాలకు ఈ సంఘటనలు ప్రచారం చేస్తున్నాయి. మన దేశం మీద అమెరికా ఇప్పటికే 50% టారిఫ్ విధిస్తోంది. అప్పట్లో అమెరికా తీసుకున్న నిర్ణయం వల్ల భారత్ కుప్పకూలుతుందని అందరూ అనుకున్నారు. వారు అనుకున్నట్టుగానే స్టాక్ మార్కెట్ కుప్పకూలిపోయింది. సంపద మొత్తం ఆవిరి అయిపోయింది. ఆ తర్వాత నెమ్మదిగా పరిస్థితి మారిపోయింది. అప్పటి మాదిరిగా కాకపోయినప్పటికీ, అమెరికాకు భారత్ నుంచి ఎగుమతులు వెళ్తూనే ఉన్నాయి. వాస్తవానికి ఈ సుంకాల వల్ల అమెరికాలో ఉన్న కస్టమర్ల మీదనే భారం ఎక్కువగా పడుతుంది. ట్రంప్ వల్ల అమెరికాలో ఆ వస్తువులను కొనేవారికి ఆర్థికంగా భారం పెరిగింది. ఈ ఎఫెక్ట్ ఇండియన్ కంపెనీల ఎగుమతుల మీద కాస్త ప్రభావం చూపించింది. అంతేగాని ఆ సంస్థలు భారీగా నష్టాలు చవిచూసిన దాఖలాలు లేవు. ఇప్పుడు ట్రంప్ చెబుతున్నట్టుగా 500% సుంకాలు విధించినప్పటికీ ఎగుమతులు కాస్తలో కాస్త క్షీణిస్తాయి. అయితే అమెరికా మార్కెట్లో భారతదేశం నుంచి వచ్చే వస్తువుల ధర పెరుగుతుంది. అలాంటప్పుడు అమెరికా ప్రజలు వాటిని ఒకవేళ ఎంచుకుంటే.. పెద్దగా ఇబ్బంది ఉండదు. అలాంటప్పుడు ట్రంప్ వెయ్యి శాతం సుంకాలు విధించినప్పటికీ పెద్దగా ఇబ్బంది ఉండదు. కాకపోతే అమెరికాకు భారత్ నుంచి ఎగుమతి వస్తువుల పరిమాణం తగ్గుతుంది.. 500% సుంకాలు విధిస్తామని ట్రంప్ చెప్పగానే భారత్ లోని స్టాక్ మార్కెట్లు ఒత్తిడికి గురయ్యాయి. 8 లక్షల కోట్లు ఆవిరి అయిపోయాయి. వాస్తవానికి ఈ నష్టం స్టాక్ మార్కెట్ చరిత్రలో కొత్తది కాకపోయినప్పటికీ.. ట్రంప్ కు భయపడడం మొదలైతే.. అలానే ఇబ్బంది పెడుతూనే ఉంటాడు. కాస్త నిలబడి గట్టి సవాల్ విసిరితే అన్నీ మూసుకొని కూర్చుంటాడు. మోదీ తనను బతిమాడుతున్నాడని ట్రంప్ చెప్పుకుంటున్నారు. ఈ నేపథ్యంలో మోదీ ఎలాంటి నిర్ణయం తీసుకుంటారు అన్నది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది. మోదీ నిర్ణయంపైనే భారత ఎగుమతులు ఆధారపడి ఉంటాయి.

# అక్రమార్కుల భరతం పడతాం






**మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా ప్రతినిధి ప్రజాబలం జనవరి 12**:గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆలోచనలకు అనుగుణంగా స్టాంప్స్ రిజిస్ట్రేషన్ శాఖను పూర్తిగా పారదర్శకంగా, అవినీతి రహితంగా తీర్చిదిద్దే దిశగా ప్రభుత్వం కీలక సంస్కరణలు అమలు చేస్తోందని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్ సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కూకట్ పల్లి మండలం లో ఎస్. ఎస్. ఆర్ బిల్డర్స్ నిర్మిస్తున్న ఇంటిగ్రేటెడ్ సబ్ రిజిస్టర్ కార్యాలయానికి సోమవారం నాడు మంత్రి శంకుస్థాపన చేశారు. మేనేజ్‌మెంట్ (తాలిమ్) భవనంలో సమీకృత సబ్ రిజిస్ట్రార్ కార్యాలయ నిర్మాణానికి గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా శంకుస్థాపన చేయడం జరిగిందని జూన్ నాటికి ఈ భవనాన్ని ప్రారంభించుకుంటామని వెల్లడించారు. ప్రభుత్వంపై ఆర్థిక భారం పడకుండా బిల్డర్స్ తోనే ఈ 12 సమీకృత భవనాలను నిర్మిస్తున్నామని తెలిపారు. అంతేగాక సమీకృత భవనాలను నిర్మించే సంస్థలే కనీసం ఐదేళ్లపాటు వాటిని నిర్వహించాలన్న నిబంధన కూడా పొందుపరిచామని తెలిపారు. ఇక్కడ కొత్తగా పెళ్లయి రిజిస్ట్రేషన్ కు వచ్చే జంటలు,



ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రజలకు సౌకర్యం, పరిపాలనకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అత్యాధునిక సౌకర్యాలతో, కార్పొరేట్ స్థాయి ప్రమాణాలతో సమీకృత సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలను రాష్ట్ర వ్యాప్తంగా దశల వారీగా నిర్మిస్తున్నామని తెలిపారు. మొదటి విడతలో ఔటర్ రింగ్ రోడ్డు పరిధిలో రెండో విడతలో జిల్లా కేంద్రాల్లో మూడో విడతలో నియోజకవర్గ కేంద్రాలలో సమీకృత భవనాలు నిర్మిస్తామని వెల్లడించారు. మొదటి దశలో ఔటర్ రింగ్ రోడ్ పరిధిలోని హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్, సంగారెడ్డి - నాలుగు జిల్లాల్లోని 39 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలను 12 క్లస్టర్లుగా విభజించి భవనాలను నిర్మిస్తున్నామని తెలిపారు. ఇప్పటికే గచ్చిబౌలిలోని తెలంగాణ అకాడమీ ఆఫ్ ల్యాండ్ ఇన్ఫర్మేషన్ అండ్ చిన్న పిల్లలతో వచ్చే తల్లులు, పేదలకు సకల సౌకర్యాలు ఉంటాయని తెలిపారు. ప్రభుత్వం రిజిస్ట్రేషన్ శాఖను ఆదాయ వనరుగా కాకుండా - సేవా కేంద్రంగా చూస్తోందని స్పష్టం చేశారు. గత రెండేళ్లుగా రాష్ట్ర వ్యాప్తంగా కేవలం రాష్ట్ర ప్రభుత్వ ఖజానాకు డబ్బు చేకూర్చాలనే ఆలోచన కాకుండా పేదవారిని దృష్టిలో పెట్టుకొని వివిధ సంస్కరణలు తెచ్చామని మంత్రి తెలిపారు. పేదలకు గతంలో ఇచ్చిన భూములతోపాటు ప్రభుత్వ భూములను పరిరక్షిస్తామని, ఈవిషయంలో ఉక్కుపాదంతో అక్రమాలను అణచివేస్తామని వెల్లడించారు. ప్రతిపక్షాలతో విమర్శించుకునే పరిస్థితి రాకుండా పేదల పన ప్రభుత్వం పనిచేస్తుందని స్పష్టం చేశారు. ఒకప్పుడు పేదలకు పంపిణీ చేసిన భూములను, అసైన్డ్ భూములను ఒక వేళ ప్రభుత్వం తీసుకోవాలనుకున్నా వారికి తగిన పరిహారం, ప్రత్యామ్నాయ స్థలం మంజూరు వంటి చర్యలు తప్పనిసరిగా ఉంటాయన్నారు. త్వరలో జరగబోయే మేడారం జాతర కోసం భారీ నిర్మాణాలతో ఆధునీకరించామని, ప్రజలు ఈ జాతరకు రావాలని మంత్రి పొంగులేటి కోరారు. ఈ కార్యక్రమంలో మల్కాజ్ గిరి పార్లమెంటు సభ్యులు ఈటెల రాజేందర్, కూకట్ పల్లి శాసనసభ్యులు మాధవరం కృష్ణారావు, శాసన మండలి చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి, ఎమ్మెల్సీ నవీన్ రావు, జిహెచ్ఎంసి డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి, స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ ఐ జి రాజీవ్ గాంధీ హనుమంత్, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి, జిల్లా మార్కెటింగ్ ఛైర్మన్ నర్సింహులు యాదవ్, జిల్లా గ్రంథాలయ ఛైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, జిల్లా ఆర్టిఎ కమీషన్ సభ్యులు జైపాల్ రెడ్డి, ఈ భవన నిర్మాణాన్ని చేపడుతున్న డిఎస్ఆర్ నిర్మాణ సంస్థ అధినేత సుధాకరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**ప్రభుత్వంపై భారం లేకుండా సమీకృత భవనాల నిర్మాణం**

**ఐదేళ్ల పాటు నిర్వహణ కూడా భవన నిర్మాణ దారులదే**

**పేదల, ప్రభుత్వ భూముల పరిరక్షణకు చర్యలు**

**మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి**



## కొత్తగా చేసిందేమీ లేదు..పైగా ఉన్న పథకాలను కూడా ఊడగొట్టారు

## బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్



మహబూబ్‌నగర్ జనవరి 12 రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శలు గుప్పించారు. ఈ ప్రభుత్వం రాష్ట్ర ప్రజలకు కొత్తగా చేసిందేమీ లేదని, పైగా బీఆర్ఎస్ హయాంలో ఉన్న పథకాలను కూడా ఊడగొట్టిందని అన్నారు. మహబూబ్‌నగర్ జిల్లాలో జరిగిన బీఆర్ఎస్ సర్పంచ్‌ల ఆత్మీయ సమ్మేళనంలో ఆయన ప్రసంగించారు. పార్టీ తరఫున గెలిచిన సర్పంచ్‌లు, వార్డు సభ్యులను అభినందించిన అనంతరం.. కాంగ్రెస్ సర్కారుపై విమర్శలు చేశారు. అధికారంలోకి వచ్చిన రెండేళ్లకే కాంగ్రెస్ సర్కారుపై ప్రజల్లో అసంతృప్తి పెరిగిపోయిందని కేటీఆర్ అన్నారు. అందుకే మొన్న జరిగిన పంచాయతీ ఎన్నికల్లో ప్రజలు 40 శాతం సీట్లను ప్రజలు మనకు ఇచ్చారని చెప్పారు. పంచాయతీ ఎన్నికల ఫలితాలు ప్రజల్లో మార్పు మొదలైందనడానికి నిదర్శనమని అన్నారు. పంచాయతీ ఎన్నికల్లో చూసింది శాంపిల్ మాత్రమేనని, ప్రజలు అసంతృప్తిగా ఉన్నరని, రేపు మున్సిపల్ ఎన్నికల్లో కూడా కాంగ్రెస్‌కు బుద్ధి చెబుతరని కేటీఆర్ వ్యాఖ్యానించారు. ఇంకా ఏమన్నారంటే.. 'అబద్ధాలు చెప్పి, అడ్డగోలు మాటలు చెప్పి, 'నేను మీ పాలమూరు బిడ్డను నన్ను ముఖ్యమంత్రిగా గెలిపించండి' అని చెప్పి, ఆరు గ్యారంటీలు అని చెప్పి, 420 హామీలు ఇచ్చి కాంగ్రెస్ గద్దెనెక్కింది. రేవంత్‌రెడ్డి ముఖ్యమంత్రి అయ్యిండు. అధికారంలోకి వచ్చి రెండేళ్లు అయ్యింది. నూరు రోజుల్లో ఆరు గ్యారంటీలు అమలుచేస్తాం అన్నరు. ఒక్క హామీ అయినా అమలయ్యిందా..? ఒక్కసారి గుర్తుచేసుకోండి. ఒక్క హామీ అయినా అమల్లోకి వచ్చిందా..? కొత్తవి అమలు చేయడం దేవుడెరుగు.. ఉన్నయ్ కూడా ఊడగొట్టిండ్రు' అని విమర్శించారు. 'కేసీఆర్ హయాంలో గర్భిణి మహిళలను ఆస్పత్రికి తీస్కపోయ్, బిడ్డ పుట్టినంక కేసీఆర్ కిట్ ఇచ్చి, మళ్లీ ఇంటి కాడ దింపిన సంస్కారం ఉండె. మగ పిల్లగాడు పుడితే రూ.12 వేలు ఇచ్చినం. ఆడపిల్ల పుడితే మహాలక్ష్మి పుట్టిందని రూ.13 వేలు ఇచ్చినం. ఇయ్యాల కేసీఆర్ కిట్టు ఉన్నదా..? అది కూడా పోయింది. బతుకమ్మ పండుగకు కేసీఆర్ ఆడబిడ్డలకు చీరలు పెట్టేది. ఇయ్యాల వస్తున్నదా బతుకమ్మ చీర..? రంజాన్ పండుగ వస్తే రంజాన్ తోఫా ఇచ్చేది. ఇయ్యాల ఇస్తున్నరా రంజాన్ తోఫా..? క్రిస్మస్ పండుగ వస్తే క్రిస్మస్ కానుక ఇచ్చేది. ఇయ్యాల వస్తున్నదా ఆ కానుక..? అది కూడా లేదు' అని ప్రశ్నల వర్షం కురిపించారు.

## తెలంగాణ జాగృతి కార్యాలయంలో ఘనంగా వివేకానంద జయంతి వేడుకలు



హైదరాబాద్ జనవరి 12 ;తెలంగాణ జాగృతి కార్యాలయంలో స్వామి వివేకానంద జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా జాగృతి వర్కింగ్ ప్రెసిడెంట్ రూప్ సింగ్ వివేకానందుడి చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి నివాళులర్పించారు. ఈ కార్యక్రమం లో జాగృతి సంస్థ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రజా భవన్‌లో బాల భరోసా పథకాన్ని సిఎం రేవంత్ రెడ్డి

**దివ్యాంగులకు మానవీయ కోణంలో సహకారందివ్యాంగులను ఇతరులు , దివ్యాంగులు పెళ్లి చేసుకుంటే రూ.2 లక్షల ఆర్థిక సాయం ట్రాన్స్‌జెండర్లకు కూడా ప్రభుత్వ ఉద్యోగాలు, ఇందిరమ్మ ఇళ్లుకార్పొరేషన్‌లో, మున్సిపాలిటీల్లో కోఆప్షన్ సభ్యులుగా ట్రాన్స్‌జెండర్‌ను నామినేట్**

అన్నారు. ప్రణామ్ కార్యక్రమంతో వృద్ధులను ఆదుకోవాలని ప్రభుత్వం నిర్ణయించిందని తెలిపారు. తల్లిదండ్రులను నిర్లక్ష్యం చేస్తే ప్రభుత్వ ఉద్యోగుల జీతాల్లో 10 నుంచి 15 శాతం కోత విధిస్తామని హెచ్చరించారు. బడ్జెట్ సమావేశాల్లో ఈ బిల్లు తీసుకొస్తున్నామన్నారు. “తల్లిదండ్రులను నిర్లక్ష్యం చేసే వారిని మనమే దారిలోకి తీసుకురావాలి. తల్లిదండ్రులపై బాధ్యత లేని వారికి సమాజంపై ఏం బాధ్యత ఉంటుంద” అని సిఎం రేవంత్ అన్నారు. ప్రజా భవన్‌లో బాల

హైదరాబాద్ జనవరి 12 (ఎక్స్ ప్రెస్ న్యూస్ );: ప్రజా భవన్‌లో బాల భరోసా పథకాన్ని సిఎం రేవంత్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా సిఎం మాట్లాడుతూ.. దివ్యాంగులకు మానవీయ కోణంలో సహకారం అందిస్తున్నామని.. రూ.50 కోట్లతో దివ్యాంగులకు పరికరాలు అందించామని తెలిపారు. దివ్యాంగులను దివ్యాంగులు పెళ్లి చేసుకుంటే రూ.2 లక్షల ఆర్థిక సాయం అందిస్తామని హామీ ఇచ్చారు. దివ్యాంగులను ఇతరులు పెళ్లి చేసుకున్నా ఆర్థిక సాయం

తెలిపారు. ట్రాన్స్‌జెండర్లకు కూడా ప్రభుత్వ ఉద్యోగాలు, ఇందిరమ్మ ఇళ్లు ఇస్తామని హామీ ఇచ్చారు. కార్పొరేషన్‌లో, మున్సిపాలిటీల్లో కోఆప్షన్ సభ్యులుగా ట్రాన్స్‌జెండర్‌ను నామినేట్ చేయాలని ఆదేశించారు. ట్రాన్స్‌జెండర్లు వాళ్ల సమస్యలను వాళ్లే చెప్పుకొనే అవకాశం ఇవ్వాలని అన్నారు. ప్రణామ్ కార్యక్రమంతో వృద్ధులను ఆదుకోవాలని ప్రభుత్వం నిర్ణయించిందని తెలిపారు. తల్లిదండ్రులను నిర్లక్ష్యం చేస్తే ప్రభుత్వ ఉద్యోగుల జీతాల్లో 10 నుంచి 15 శాతం





హైదరాబాద్ ప్రజాబలం ప్రతినిధి హైదరాబాద్ జనవరి 12 : ప్రజా భవన్‌లో బాల భరోసా పథకాన్ని సిఎం రేవంత్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా సిఎం మాట్లాడుతూ.. దివ్యాంగులకు మానవీయ కోణంలో సహకారం అందిస్తున్నామని.. రూ.50 కోట్లతో దివ్యాంగులకు పరికరాలు అందించామని తెలిపారు. దివ్యాంగులను దివ్యాంగులు పెళ్లి చేసుకుంటే రూ.2 లక్షల ఆర్థిక సాయం అందిస్తామని హామీ ఇచ్చారు. దివ్యాంగులను ఇతరులు పెళ్లి చేసుకున్నా ఆర్థిక సాయం అందిస్తామని అన్నారు. ప్రభుత్వ ఉద్యోగాల్లో దివ్యాంగులకు సముచిత స్థానం కల్పిస్తామన్నారు. క్రీడల్లో రాణించిన దివ్యాంగులకు ఉద్యోగాలు ఇస్తామన్నారు. ప్రభుత్వం కల్పించే అవకాశాలను ఉపయోగించుకొని దివ్యాంగులు ఎదగాలని రేవంత్ ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ ప్రాంతంలో దివ్యాంగులకు స్పూర్తి జైపాల్ రెడ్డి అని తెలిపారు. ట్రాన్స్‌జెండర్లకు కూడా ప్రభుత్వ ఉద్యోగాలు, ఇందిరమ్మ ఇళ్లు ఇస్తామని హామీ ఇచ్చారు. కార్పొరేషన్‌లో, మున్సిపాలిటీల్లో కోఆప్షన్ సభ్యులుగా ట్రాన్స్‌జెండర్‌ను నామినేట్ చేయాలని ఆదేశించారు. ట్రాన్స్‌జెండర్లు వాళ్ల సమస్యలను వాళ్లే చెప్పుకొనే అవకాశం ఇవ్వాలని భరోసా పథకాన్ని సిఎం రేవంత్ రెడ్డిదివ్యాంగులకు మానవీయ కోణంలో సహకారందివ్యాంగులను ఇతరులు ,దివ్యాంగులు పెళ్లి చేసుకుంటే రూ.2 లక్షల ఆర్థిక సాయం ట్రాన్స్‌జెండర్లకు కూడా ప్రభుత్వ ఉద్యోగాలు, ఇందిరమ్మ ఇళ కార్పొరేషన్‌లో, మున్సిపాలిటీల్లో కోఆప్షన్ సభ్యులుగా ట్రాన్స్‌జెండర్‌ను నామినేట్ అందిస్తామని అన్నారు. ప్రభుత్వ ఉద్యోగాల్లో దివ్యాంగులకు సముచిత స్థానం కల్పిస్తామన్నారు. క్రీడల్లో రాణించిన దివ్యాంగులకు ఉద్యోగాలు ఇస్తామన్నారు. ప్రభుత్వం కల్పించే అవకాశాలను ఉపయోగించుకొని దివ్యాంగులు ఎదగాలని రేవంత్ ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ ప్రాంతంలో దివ్యాంగులకు స్పూర్తి జైపాల్ రెడ్డి అని కోత విధిస్తామని హెచ్చరించారు. బడ్జెట్ సమావేశాల్లో ఈ బిల్లు తీసుకొస్తున్నామన్నారు. “తల్లిదండ్రులను నిర్లక్ష్యం చేసే వారిని మనమే దారిలోకి తీసుకురావాలి. తల్లిదండ్రులపై బాధ్యత లేని వారికి సమాజంపై ఏం బాధ్యత ఉంటుంద” అని సిఎం రేవంత్ అన్నారు.

# రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు సంక్రాంతి పండుగ కానుక రేవంత్ రెడ్డి

మండలాలు, రెవెన్యూ డివిజన్లు, జిల్లాల పునర్వవస్థీకరణపై వస్తున్న డిమాండ్ల నేపథ్యంలో వాటిపై సమగ్ర అధ్యయనం కోసం సుప్రీంకోర్టు లేదా హైకోర్టు రిటైర్డ్ జడ్జీ నేతృత్వంలో ఒక ఉన్నతస్థాయి కమిషన్‌ను నియమిస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించారు. ఈ విషయంతో పాటు సంక్రాంతి పండుగ కానుకగా రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు డీఏ విడుదలకు సంబంధించిన ఫైలుపై సంతకం చేసినట్టు తెలిపారు.

డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ సెంట్రల్ అసోసియేషన్ రూపొందించిన 2026 డైరీ, క్యాలెండర్‌ను ముఖ్యమంత్రి ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా రాష్ట్ర ప్రజలకు, ప్రభుత్వ ఉద్యోగులందరికీ సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఇదే సమయంలో ముఖ్యమంత్రి ఉద్యోగులకు సంబంధించిన పలు అంశాలపై మాట్లాడారు.

ccమండలాలు, జిల్లాలు ఇటుఅటుగా మార్చాలని ఇటీవల రకరకాల డిమాండ్లు వస్తున్నాయి. తొందరల్లోనే సుప్రీంకోర్టు లేదా హైకోర్టు రిటైర్డ్ జడ్జి నేతృత్వంలో వివిధ రంగాల నిపుణులు, ఉన్నతాధికారులతో ఒక కమిషన్‌ను నియమిస్తాం.

ఆ కమిషన్ వివిధ జిల్లాలు, ప్రాంతాల్లో పర్యటించి నియోజకవర్గాల పునర్విభజన ప్రక్రియ తరహాలోనే అధ్యయనం చేసి ప్రజల అభిప్రాయాలను సేకరిస్తుంది. ఆ కమిషన్ నివేదికను అసెంబ్లీ ముందు పెట్టి సమగ్రంగా చర్చించిన తర్వాత రేషనలైజేషన్‌కు సంబంధించి మార్గదర్శకాలను విడుదల చేస్తాం.

ఉద్యోగుల బెనిఫిట్స్‌కు సంబంధించి 11 వేల కోట్ల రూపాయల బకాయిలున్నాయి. కాంట్రాక్టర్లకు చెల్లించాల్సిన బకాయిలు 40 వేల కోట్ల రూపాయలు. ఇవి కాకుండా సింగరేణి విద్యుత్ సంస్థకు బకాయిలు. మొత్తంగా 1.11 లక్షల కోట్ల రూపాయల బకాయిలున్నాయి. బ్యాంకుల్లో తీసుకున్న రుణాలకు అదనం. అన్నింటినీ లెక్కలు కడితే 8.11 లక్షల కోట్ల అప్పుల భారం మా ప్రభుత్వంపై పడింది.

అందుకే అధికారం చేపట్టిన వెంటనే ఆర్థిక పరిస్థితిపై శాసనసభలో శ్వేతపత్రం పెట్టి చర్చకు పెట్టాం. వీటన్నింటినీ క్రమేపే చెల్లించడానికి నెలకు 30 వేల కోట్లు అవసరముండగా, రాష్ట్రానికి నెలకు 18 వేల నుంచి 18,500 కోట్ల ఆదాయం వస్తుంది.

సగటు మధ్య తరగతి ఉద్యోగి గౌరవంగా, గుంబనంగా అందరిముందు సంతోషంగా ఉన్నట్టు ఏ రకంగా సంసారాన్ని ముందుకు నడిపిస్తున్నారో, ఒక రకంగా అదే తీరుగా ప్రభుత్వం ముందుకు వెళుతోంది. ఒక్కొక్కటికీ సవరించుకుంటూ వస్తున్నాం.

రాష్ట్ర ప్రభుత్వాన్ని నడిపిస్తున్నది లక్షలాది ఉద్యోగులే. ప్రభుత్వానికి సమాజంలో గౌరవం నిలబడిందంటే అందుకు ప్రధాన కారణం ఉద్యోగులే. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు పేదలకు చేర్చుతున్న సారథులు, వారధులు ఉద్యోగస్తులే.

గత ప్రభుత్వంలో నెల నెలా జీతభత్యాలు ఎప్పుడు పడేవి. ఈ ప్రభుత్వంలో ఎప్పుడొస్తున్నాయని ఒక్కసారి ఆలోచించండి. ఒక్కటొక్కటిగా అన్నీ పరిష్కరిస్తున్నాం. ఉద్యోగులకు చెల్లించాల్సిన డీఏకు సంబంధించిన ఫైలుపై సంతకం చేసి ఇక్కడికి వచ్చా. ఈ డీఏ వల్ల ప్రభుత్వంపై ప్రతి నెలా 225 కోట్ల భారం పడుతుంది.

రిటైర్మెంట్ బెనిఫిట్స్, ఆరోగ్య భద్రత, సంఘం కార్యాలయ నిర్మాణం విషయంలో సానుకూలంగా ఉంటాం. సంఘం కార్యాలయాల నిర్మాణం కోసం మీరు ఎంత చెల్లిస్తే అంత మ్యాచింగ్ గ్రాంటుగా ప్రభుత్వం చెల్లించడానికి సిద్ధంగా ఉంది. రాష్ట్ర స్థాయిలో గెజిటెడ్ అధికారుల ఆఫీసు కోసం స్థలం ఇస్తాం.

ఉద్యోగుల సమస్యలపై ఇచ్చిన వినతిపత్రంపై ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి గారితో మరోసారి సమావేశం ఏర్పాటు చేయించి పరిశీలిస్తాం.

ప్రతి ప్రభుత్వ ఉద్యోగికి ఆరోగ్య భద్రతకు సంబంధించి 1 కోటి రూపాయల ప్రమాద బీమా సౌకర్యం కల్పించడంపై త్వరలోనే నిర్ణయం తీసుకుంటాం. పదవీ విరమణ బెనిఫిట్స్ ఉద్యోగుల హక్కు. పదవీ విరమణ వయసును 58 నుంచి 61 కు పెంచిన పరిణామాల వల్ల ప్రస్తుతం ప్రతి నెలా దాదాపు వెయ్యి మంది పదవీ విరమణ చేస్తున్నారు. ఉద్యోగుల బెనిఫిట్స్ కోసం ప్రతి నెలా కొంత చెల్లిస్తూ వస్తున్నాం. వచ్చే ఆర్థిక సంవత్సరం నుంచి మరింత పెంచుతాం.

ప్రభుత్వంలో ఉద్యోగులు, పాలకులు వేర్వేరు కాదు. ప్రభుత్వంపై సంపూర్ణ విశ్వాసం ఉంచండి. ఆదాయం పెంచడానికి కొత్తగా పన్నులు ఏమీ పెంచడం లేదు. లొసుగులు ఉన్న చోట సవరించి పన్ను కట్టకుండా తప్పించుకుంటున్న వారిని పట్టుకుంటే ఆదాయం పెరిగి సంక్షేమ పథకాల అమలు చేయడంతో పాటు ఉద్యోగులకు




చెల్లించాల్సిన జీతభత్యాలతో పాటు బెనిఫిట్స్ కూడా సమయానికి చెల్లించవచ్చు.

ఈ ప్రభుత్వం మనందరిదీ. ప్రజలిచ్చిన అవకాశం సద్వినియోగం చేసుకుందాం. ఉద్యోగులకు ప్రభుత్వం ఎప్పుడూ సహకారం అందిస్తుంది:: అని ముఖ్యమంత్రి ఉద్యోగులకు సంబంధించిన అనేక అంశాలను విడమరిచి చెప్పారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ సెంట్రల్ అసోసియేషన్ కార్యవర్గం, ప్రతినిధులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

# కైట్ ఫెస్టివల్ మతసామరస్యానికి ప్రతీక డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు





హైదరాబాద్ ప్రజాబలం ప్రతినిధికైట్ ఫెస్టివల్ మతసామరస్యానికి ప్రత్యేకగా నిలిచిందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. సోమవారం సాయంత్రం నెక్లెస్ రోడ్డు సమీపంలోని ఐమాక్స్ సర్కిల్లో ఎమ్మెల్యే దానం నాగేందర్ ఆధ్వర్యంలో నిర్వహించిన సంక్రాంతి సంబరాల కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. మహిళలు వేసే ముగ్గులు రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలపై చక్కటి సందేశాన్ని ప్రజలకు అందించాయి, ముగ్గుల ద్వారా మహిళల ఆలోచనలతో పాటు విషయ పరిజ్ఞానం బయటికి వస్తుందని తెలిపారు. కార్యక్రమంలో మంత్రి అడ్లూరి లక్ష్మణ్, ఎంపీ బలరాం నాయక్, ఎమ్మెల్యే దానం నాగేందర్, మేయర్ విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# తలసాని కేసీఆర్ కుటుంబానికి గుమస్తా తలసానికి రేవంత్ రెడ్డి గురించి మాట్లాడే స్థాయి లేరు మెట్టు సాయికుమార్ ఫిషరీస్ కార్పొరేషన్ చైర్మన్




నాంపల్లి గాంధీభవన్ ప్రజాబలం ప్రతినిధి:తలసాని కేసీఆర్ కుటుంబానికి గుమస్తాఅని, తలసానికి రేవంత్ రెడ్డి గురించి మాట్లాడే స్థాయి లేదని ఫిషరీస్ కార్పొరేషన్ చైర్మన్ మెట్టు సాయికుమార్ అన్నారు.సామవారం గాంధీ భవన్ లో మీడియా సమావేశం లో మాట్లాడుతూ అతన్ని వసూల్ రాజా అని అంటారు అందుకే ఆయన తలసాని తన దందాలు, వసూళ్లను మర్చిపోవాలన్నారు.ఆయన తలసాని శ్రీనివాస్ యాదవ్ కాదు ఆయన తలసాని శ్రీనివాస్ రావు..తలసానికి దమ్ములేదు, రేవంత్ ను టచ్ చేయడం కాదు రేవంత్ కటవుట్ ను కూడా ఏం చేయలేరన్నారు.దమ్కీలు, డాగులకు బయటపడడానికి రేవంత్ రెడ్డి... కేసీఆర్ లాంటి వాడు కాదు రేవంత్ రెడ్డి తెలంగాణని పునర్నిర్మాణం చేస్తున్నాడు సికింద్రాబాద్, సనత్ నగర్ లకు తలసాని చేసింది ఏంటో చెప్పాలిముక్కలు చేస్తామని చెప్తున్న తలసాని బూడిద కాక తప్పదు తలసాని మాటలను సుమోటోగా తీసుకొని అరెస్ట్ చేయాలి సనత్ నగర్ కు పట్టిన చీడా,పీడా అన్నారు.

# ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ ప్రభుత్వ డ్రీమ్ ప్రాజెక్ట్

**దేశంలోనే రోల్ మోడల్, గేమ్ చేంజర్**

**పనుల పూర్తి క్యాలెండర్ ఖరారు చేయండి**

**నిధులకు ఇబ్బంది లేదు ప్రతి 15 రోజులకు ఒకసారి పిల్లులు పే చేస్తాం**

**జిల్లా కలెక్టర్ల వీడియో కాన్ఫరెన్స్ లో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు**



**హైదరాబాద్ ప్రజాబలం ప్రతినిధి** ఇంటర్నేషనల్ స్టాండర్డ్స్ తో మన పిల్లలు ప్రపంచంతో పోటీపడేలా చేపట్టిఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ రాష్ట్ర ప్రభుత్వం డ్రీం ప్రాజెక్టు అని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. సోమవారం ప్రజాభవన్ నుంచి ఆయన జిల్లా కలెక్టర్లు, చీఫ్ సెక్రటరీ తో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. జిల్లాల వారీగా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ నిర్మాణ ప్రగతిపై డిప్యూటీ సీఎం సమీక్ష నిర్వహించారు. ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ నిర్మాణం పూర్తిచేసే బాధ్యత పూర్తిగా జిల్లా కలెక్టర్ల దేనిని డిప్యూటీ సీఎం స్పష్టం చేశారు. టెండర్లు పూర్తి అయినచోట మంత్రి లేదా స్థానిక ఎమ్మెల్యే తో భూమి పూజ చేయించాలని, భవనాల నిర్మాణం పూర్తికి క్యాలెండర్ ఫిక్స్ చేయాలని ఆదేశించారు. జిల్లా కలెక్టర్లు ప్రతి వారం ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ నిర్మాణ ప్రగతిపై సమీక్ష జరపాలని నెలలో ఒకసారి కలెక్టర్లు తమ పరిధిలోని ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ నిర్మాణ ప్రదేశానికి తప్పకుండా వెళ్లాలని అక్కడే సమీక్ష నిర్వహించాలని తెలిపారు. స్కూల్స్ నిర్మాణంలో నిధులకు సంబంధించి ఎటువంటి ఇబ్బంది లేదు ప్రతి 15 రోజులకు ఒకసారి బిల్స్ పేమెంట్ జరుగుతుందని తెలిపారు. ఎస్సీ, ఎస్టీ బీసీ, మైనారిటీ రెసిడెన్షియల్ స్కూల్స్ ఇప్పటివరకు విడివిడిగా ఉన్నాయి వీటన్నిటిని ఒకే చోట చేర్చి ఒక గొప్ప సందేశాన్ని ప్రపంచానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వబోతున్న అని తెలిపారు. సమాజంలో వర్గాలుగా విడగొట్టబడినట్టు ఉన్న వారందరినీ ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ ద్వారా ఒకచోటకు తమ ప్రభుత్వం తీసుకురాబోతుందని తెలిపారు. ఈ పాఠశాలలు దేశంలోనే ఒక రోల్ మోడల్ గా, గేమ్ చేంజెర్లుగా మారలు ఉన్నాయని తెలిపారు. అగ్రిమెంట్ పూర్తి చేసుకున్న 15 రోజుల్లో కాంట్రాక్టర్లు పని ప్రారంభించక పోతే కలెక్టర్లు చర్యలు తీసుకోవాలని సూచించారు. వచ్చే విద్యా సంవత్సరానికి అత్యధిక శాతం స్కూల్స్ అందుబాటులోకి రావాలని ఆదేశించారు. స్థానికంగా భూమి ఇతర సమస్యలు ఉంటే స్థానిక ఎమ్మెల్యే లేదా సిసిఎల్ఏ, చీఫ్ సెక్రటరీ తో కలెక్టర్లు మాట్లాడుకుని సమస్యలు పరిష్కరించాలని సూచించారు. బిల్డింగ్స్ నిర్మాణంలో ఎప్పటికప్పుడు క్వాలిటీ చెక్ కోసం థర్డ్ పార్టీ ఏజెన్సీని ఏర్పాటు చేయాలని, నిర్మాణం జరిగే ప్రాంతానికే క్వాలిటీ చెక్ బృందం వెళ్లాలని ఆదేశించారు. పనుల ప్రగతిపై వారానికి ఒకసారి చీఫ్ సెక్రటరీ కలెక్టర్ల నుంచి నివేదిక తీసుకోవాలని సూచించారు. వీడియో కాన్ఫరెన్స్ లో మంత్రి అట్లూరి లక్ష్మణ్, ఎంపీ బలరాం నాయక్, చీఫ్ సెక్రటరీ రామకృష్ణారావు, ఆర్థిక శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ సందీప్ కుమార్ సుల్తాన్యా,్ర షఎష ఎఎ గణపతి రావు తదితరులు పాల్గొన్నారు.

# పెట్రోల్ బంక్ ను ప్రారంభించిన ఎంపీ వద్దిరాజు రవిచంద్ర



**ఖమ్మం ప్రతినిధి జనవరి 12 (ప్రజాబలం)** ఖమ్మం జిల్లా బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్ రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర సోమవారం సాయంత్రం ఖమ్మం జిల్లా తిరుమలాయిపాలెం మండలం కొక్కిరేణిలో హిందుస్థాన్ పెట్రోలియం బంక్ ను ప్రారంభించారు ఖమ్మం నగరానికి చెందిన ప్రముఖ వ్యాపారవేత్త తీగల విజయ్ తన కుమారుడు సాయి ఉమేష్ పేరిట నెలకొల్పిన ఈ ఫిల్లింగ్ స్టేషన్ ప్రారంభోత్సవానికి పెట్రోలియంసహజవాయువు శాఖ పార్లమెంటరీ స్థాయీ సంఘం సభ్యులుగా ఉన్న ఎంపీ రవిచంద్ర ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంపీ రవిచంద్ర తన సన్నిహితులు పారా నాగేశ్వరరావుఆకుల గాంధీ పసుపులేటి దేవేందర్,జాబిశెట్టి శ్రీనివాసరావు, మహంకాళి రాజశేఖర్ (నాగసాయి)తదితరులతో కలిసి రిబ్బన్ కట్ చేసి బంక్ ను ప్రారంభించారు ఎంపీ రవిచంద్ర పూజా కార్యక్రమంలో పాల్గొని కొబ్బరికాయ కొట్టారు,విజయ్, ఉమేష్, కుటుంబ సభ్యులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపి తన ఆశీస్సులు అందజేశారు. బంక్ ప్రారంభోత్సవానికి ముఖ్య







అతిథిగా హాజరైన ఎంపీ వద్దిరాజును విజయ్ శాలువా కప్పి ఘనంగా సత్కరించారు

# రాజధాని రచ్చ

అమరావతి, జనవరి 12, అమరావతి రాజధాని విషయంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ , ఆ పార్టీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అవలంబిస్తున్న తీరు రాజకీయ వర్గాల్లోనే కాకుండా సామాన్య ప్రజల్లోనూ తీవ్ర చర్చకు దారితీస్తోంది. ఒక ప్రధాన రాజకీయ పార్టీ రాష్ట్ర భవిష్యత్తుకు సంబంధించిన కీలకమైన అంశంపై కాలక్రమేణా తన వైఖరిని మార్చుకుంటూ రావడం, ఆ పార్టీ రాజకీయ పరిపక్వతను , విశ్వసనీయతను ప్రశ్నార్థకం చేస్తోంది. రాష్ట్ర విభజన తర్వాత ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ సాక్షిగా అమరావతిని రాజధానిగా నిర్ణయించినప్పుడు, అప్పటి ప్రతిపక్ష నేతగా జగన్ మోహన్ రెడ్డి హృదయపూర్వకంగా ఆమోదం తెలిపారు. రాజధాని కనీసం 30 వేల ఎకరాల్లో ఉండాలి, అప్పుడే అది మహా నగరమవుతుంది అని ఆనాడు ఆయన చేసిన ప్రసంగాలు నేటికీ రికార్డుల్లో ఉన్నాయి. అయితే, అధికారంలోకి వచ్చిన తర్వాత అదే 33 వేల ఎకరాల సేకరణను తప్పుబట్టడం, దానిని ఒక రియల్ ఎస్టేట్ కుంభకోణంగా చిత్రించడం ప్రజల్లో మొదటి అనుమాన బీజాన్ని నాటింది. 2019 ఎన్నికల ప్రచారంలో చంద్రబాబు కంటే గొప్పగా అమరావతిని నిర్మిస్తాం అని ప్రజలకు హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన జగన్, అనూహ్యంగా మూడు రాజధానుల నినాదాన్ని తెరపైకి తెచ్చారు. వికేంద్రీకరణ పేరుతో అమరావతిని కేవలం శాసన రాజధాని కే పరిమితం చేయడం వల్ల వేల సంఖ్యలో రైతులు రోడ్డున పడ్డారు. ఐదేళ్ల పాటు అభివృద్ధిని పూర్తిగా నిలిపివేసి, న్యాయస్థానాల్లో కేసులు వేస్తూ కాలయాపన చేయడం వల్ల రాజధాని ప్రాంతం ఒక శిథిలారణ్యంగా మారిందిమూడు రాజధానుల విధానానికి మద్దతు లభించలేదు. ఎన్నికల్లో మునుపెన్నడూ లేని విధంగా 11 సీట్లకు పడిపోయిన తర్వాత, వైసీపీ తన పంథాను మార్చుకున్నట్లు కనిపించింది. మళ్ళీ తాము కూడా అమరావతినే రాజధానిగా కొనసాగిస్తామని సజ్జల ప్రకటించారు. కానీ ఇప్పుడు కొత్తగా అమరావతిని నదీగర్భంలో కడుతున్నారంటూ జగన్ చేస్తున్న వ్యాఖ్యలు మరో కొత్త గందరగోళానికి తెరలేపాయి. రివర్ బేసిన్ అంటే ఏమిటో స్పష్టత లేకుండా ఇటువంటి ఆరోపణలు చేయడం కేవలం అభివృద్ధిని అడ్డుకోవడమేనని విమర్శలు వస్తున్నాయి. గతంలో ఇదే అమరావతిలో తన నివాసాన్ని నిర్మించుకున్నప్పుడు లేని పర్యావరణ ముప్పు, ఇప్పుడు ప్రభుత్వం అభివృద్ధి చేస్తుంటేనే కనిపిస్తోందా అని సామాన్య జనం ప్రశ్నిస్తున్నారు. రాజకీయాల్లో వ్యూహాలు మారవచ్చు కానీ, ఒక రాష్ట్ర మనుగడకు సంబంధించిన ప్రాజెక్టుపై విధానం మాటిమాటికీ మారకూడదు. జగన్ , వైసీపీ అనుసరిస్తున్న ఈ "యూ-టర్న్" రాజకీయం వల్ల ప్రజల్లో పార్టీ పట్ల నమ్మకం సడలుతోంది. ఒకసారి రాజధాని అని, మరోసారి కాదని, మళ్ళీ అవునని, ఇప్పుడు మునిగిపోతుందని చెప్పడం ద్వారా వైసీపీ తన సొంత కేడర్‌ను కూడా అయోమయంలో పడేస్తోంది

. నిత్యం మాట తప్పను.. మడమ తిప్పను అని చెప్పే నాయకుడు, రాజధాని విషయంలో ఇన్నిసార్లు మాట మార్చడం ఆయన రాజకీయ జీవితంలో ఒక పెద్ద మైనస్‌గా మిగిలిపోయే ప్రమాదం ఉంది. ప్రజలు రాజకీయ పార్టీల నుంచి ఆశించేది స్థిరత్వం.

ఈ గందరగోళం ఇలాగే కొనసాగితే, రాబోయే రోజుల్లో కూడా ప్రజల నుంచి సానుకూల స్పందన రావడం కష్టమే. ఇప్పటికైనా విమర్శల కోసం విమర్శలు మానేసి, నిర్మాణాత్మకమైన వైఖరిని అవలంబించడమే ఆ పార్టీకి శ్రేయస్కరం అనేది ఎక్కువ మంది భావన.

# స్త్రీ, శిశు సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తుంది.ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్.

## 23 వ వార్డులో అభివృద్ధి పనులకు శంకుస్థాపన.



**వేములవాడ టౌన్, (ప్రజాబలం),** స్త్రీ, శిశు సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తుంది అని వేములవాడ ఎమ్మెల్యే రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. సోమవారం రోజున వేములవాడ పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయంలో సమగ్ర శిశు సేవ పాత అధికారి కార్యాలయం (సిడిపి ఆఫీస్) ను రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. అనంతరం వేములవాడ పట్టణంలోని 23వ వార్డులో 14 లక్షలతో నిర్మిస్తున్న సిసి రోడ్డు పనులకు విప్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధి సంక్షేమానికి పెద్దపీట వేస్తుందని అన్నారు. వేములవాడ నియోజకవర్గంలో అంగన్వాడీ కార్యకర్తలను మరింత బలోపేతం చేయాలనే లక్ష్యంతో ప్రభుత్వం చర్యలు చేపడుతుందని ప్రభుత్వ విప్, అన్నారు. ఈ సందర్భంగా వేములవాడ నియోజకవర్గంలోని ఐదు మండలాల పరిధిలో అంగన్వాడి సిబ్బందికి అవసరమైన సౌకర్యాల కల్పన కోసం నేర్పించిన నూతన అంగన్వాడీ కార్యాలయ భవనాన్ని ప్రారంభించడం సంతోషంగా ఉందన్నారు. 1996 లో చైల్డ్ డెవలప్మెంట్, చైల్డ్ ప్రొటెక్షన్ కార్యక్రమాలు ప్రారంభమైనప్పటి నుంచి అంగన్వాడీల పాత్ర ఎంతో కీలకమైంది అని గుర్తు చేసిన ఆయన, చిన్నారులకు పోషకాహారం, ప్రాథమిక విద్య, క్రమశిక్షణతో పాటు గర్భిణీ క్ష్మల ఆరోగ్య సంరక్షణలో అంగన్వాడీలు ప్రధాన పాత్ర పోషిస్తున్నాయని తెలిపారు. ప్రభుత్వం ద్వారా బాలామృతం పంపిణీ, గర్భిణీ క్ష్మలకు పౌష్టికాహారం, ప్రతివారం కోడిగుడ్ల వంటి కార్యక్రమాలు అమలు చేస్తున్నామని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో స్త్రీ శిశు సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తూ అనేక సంక్షేమ పథకాలు ముందుకు తీసుకెళుతున్నమని చెప్పారు. వేములవాడ నియోజకవర్గంలో ఇప్పటివరకు 46 కొత్త అంగన్వాడి భవనాలకు నిధులు మంజూరు లభించిందని అదనంగా 27 పాత అంగన్వాడి కేంద్రాలకు మరమ్మత్తులు చేపడుతున్నట్లు తెలిపారు. ఒక్కో అంగన్వాడి భవనానికి సుమారు 12 లక్షల రూపాయల వ్యయంతో నిర్మాణాలు చేపడుతున్నట్లు వెల్లడించారు. ఎక్కడైనా నిర్మాణాల్లో జాప్యం ఉంటే అంగన్వాడీ సిబ్బంది ప్రజాప్రతినిధుల ద్వారా లేదా నేరుగా తన దృష్టికి తీసుకురావాలని సూచించారు. అలాగే గ్రామాల్లో మహిళా సంఘాల కోసం ఒక్కో భవనానికి 10 లక్షల రూపాయలతో హాల్, అన్ని సదుపాయాలతో మహిళా సంఘ భవనాలు నిర్మించాలని ప్రభుత్వ నిర్ణయం తీసుకుందని తెలిపారు. నియోజకవర్గంలో 70 అంగన్వాడి ఆయా ఖాళీలు,15 అంగన్వాడీ టీచర్ ఖాళీలు ఉన్నాయని, వీటిని త్వరలోనే నోటిఫికేషన్ జారీ చేసి భర్తీ చేస్తామని హామీ ఇచ్చారు. అంగన్వాడి కేంద్రాలను మరింత ఆకర్షణీయంగా, సమర్థవంతంగా మార్చి చిన్నారుల పోషకాహారం లోపం లేకుండా చూడాల్సిన బాధ్యత అందరిదని ఆయన గుర్తు చేశారు.

# జాతీయస్థాయిలో వైసీపీకి తగ్గిన బలం!

గుంటూరు, జనవరి 12,జాతీయ స్థాయిలో సైతం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభావం తగ్గుతోంది. మొన్నటి ఎన్నికల్లో ఆ పార్టీకి ఘోర పరాజయం ఎదురైంది. కేవలం నలుగురు ఎంపీలు మాత్రమే గెలిచారు ఆ పార్టీ నుంచి. 175 అసెంబ్లీ స్థానాలకు గాను 11 చోట్ల మాత్రమే ఆ పార్టీ గెలిచింది. అయితే రాష్ట్రంలో శాసనమండలిలో, కేంద్రంలో రాజ్యసభలో ఆ పార్టీకి బలం ఉండేది. ఏపీలో అధికార పార్టీ కంటే ఎక్కువగా ఆ రెండు చోట్ల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి బలం ఎక్కువ. 2024 ఎన్నికల ఫలితాలు వచ్చేసరికి ఏపీ శాసనమండలిలో ఆ పార్టీ బలం 38. రాజ్యసభలో 11 మంది ఎంపీలు ఉండేవారు. అయితే రాజ్యసభలో టిడిపికి కనీస ప్రాతినిధ్యం లేకపోయేది. మండలిలో సైతం ఓ పదిమంది ఎమ్మెల్సీలు మాత్రమే ఉండేవారు. అయితే ఇప్పుడు ఆ రెండు చోట్ల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి బలం తగ్గిపోవడం విశేషంశాసనమండలిలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి 38 మంది ఎమ్మెల్సీలు ఉండేవారు. అయితే క్రమేపి ఆ సంఖ్య తగ్గుతోంది. ఓ ఆరుగురు ఎమ్మెల్సీలు రాజీనామా చేశారు. కూటమి పార్టీలో చేరారు. అయితే మండలి చైర్మన్ గా ఉన్న మోసేన్ రాజు వారి రాజీనామాలను ఆమోదించలేదు. పెండింగ్ లో పెట్టారు. లేకుంటే ఓ పదిమంది ఎమ్మెల్యేల సంఖ్య తగ్గేది. కూటమి పార్టీల ప్రాతినిధ్యం పెరిగేది. ఉపాధ్యాయులతో పాటు స్థానిక సంస్థల కు సంబంధించి ఎమ్మెల్సీలతో సమాన బలం వచ్చేది. అదే జరిగితే మండలి చైర్మన్ పై అవిశ్వాస తీర్మానం పెట్టి పదవి నుంచి దించేసేది టిడిపి. అందుకే శాసనమండలిలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇంకా బలం చాటుతోంది.మరోవైపు రాజ్యసభలో సైతం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ బలం నాలుగుకు పడిపోనుంది. 2024 ఎన్నికల ఫలితాలు నాటికి రాజ్యసభలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ బలం 11. కానీ ఆ పార్టీ నుంచి మోపిదేవి వెంకటరమణ, బీదా మస్తాన్రావు, ఆర్ కృష్ణయ్య బయటకు వచ్చేసారు. రాజ్యసభ పదవులకు రాజీనామా చేశారు. దీంతో వైసిపి బలం 8 కి పడిపోయింది. మరోవైపు విజయసాయి రెడ్డి సైతం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి గుడ్ బై చెప్పారు. ఆ పార్టీ ద్వారా వచ్చిన రాజ్యసభ పదవిని వదులుకున్నారు. దీంతో వారి బలం ఏడుపు పడిపోయింది. మరోవైపు ఈ జూన్ నాటికి వైసీపీకి చెందిన ఆళ్ల అయోధ్య రామిరెడ్డి, పిల్లి సుభాష్ చంద్రబోస్, పరిమల్ నత్వాని పదవీ విరమణ చేస్తారు. వారితో పాటు టిడిపికి చెందిన సానా సతీష్ సైతం పదవీ విరమణ చేస్తారు. అయితే వైసీపీకి ఎప్పటి వరకు ఉన్న ఏడుగురు ఎంపీలు.. నలుగురు గా మిగలనన్నారు. దీంతో ఆ పార్టీ బలం పూర్తిగా తగ్గిపోయినట్టు అవుతుంది. రాష్ట్రంలో ఎమ్మెల్సీల తో పాటు కేంద్రంలో రాజ్యసభ సభ్యులు తగ్గడం మాత్రం

# మేము తలుచుకుంటే తలసాని హైదరాబాద్ లో తిరగలేడు.

## మోతా రోహిత్ ముదిరాజ్ ... ఖైరతాబాద్ డీసీసీ అధ్యక్షుడు



**నాంపల్లి గాంధీభవన్ ప్రజాబలం ప్రతినిధి:** మంత్రి పదవి కోసమే తలసాని బిఆర్ఎస్ లో చేరాడు.తలసాని గోర్లస్కాం కు పాల్పడ్డాడు.గోర్ల స్కిం లో అవకతవకలు జరిగాయని కాగ్ తేల్చింది.యాదవ బిడ్డ గా తలసాని గోర్ల- కుర్మ లను మోసం చేసాడు.తలసాని మాట జాగ్రత్త..పదేళ్లు ప్రభుత్వం లో ఉండి తలసాని సికింద్రాబాద్ జిల్లా ఎందుకు ఏర్పాటు చేయలేదు.తలసాని కి చిత్తశుద్ధి ఉంటె తన పై వస్తున్న ఆరోపణలకు జవాబు చెప్పాలి.మేము తలుచుకుంటే తలసాని హైదరాబాద్ లో తిరగలేడు.

# సమ్ థింగ్ స్పెషల్ గా పవన్



కాకినాడ, జనవరి 12, పొత్తు కుదుర్చడంలో ఆయనదే కీరోల్. ఇంకో పది, పదిహేనేళ్లు కలిసే ఉంటామని చెప్తున్నది కూడా ఆయనే. ఎవరెన్ని కుట్రలు చేసినా కూటమి ఒకటిగానే ఉంటుందని.. జనసేన అధినేత, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ పదే పదే చెప్తున్నారు. కూటమి లాంగ్ లీవ్ అంటూ పవన్ స్టేట్‌మెంట్ ఇవ్వడం ఇదే మొదటి సారి కాదు. అయినా ఈసారి పిఠాపురం వేదికగా పవన్ చేసిన వ్యాఖ్యలు అయితే సమ్‌థింగ్ స్పెషల్‌గా మారాయి. ఇంటా, బయటా అందరికీ ఓ సంకేతం పంపించేలా ఆయన చేసిన ప్రకటన ఇప్పుడు పెద్ద చర్చకు దారితీస్తోంది. నిజానికి కూటమి విషయంలో చంద్రబాబు కంటే ముందే పవన్ ఓపెన్ స్టేట్‌మెంట్లు ఇస్తూ వస్తున్నారు. తాము కలిసే ఉంటామని.. ఇంకో 15ఏళ్లు చంద్రబాబే సీఎంగా ఉండాలని చెప్తూ వస్తున్నారు. అయితే ఈ సారి పవన్ చేసిన వ్యాఖ్యలు సొంత పార్టీ నేతలను ఉద్దేశించే అన్న చర్చ జరుగుతోంది. జనసేనలో కొందరు నేతలు.. టీడీపీ, బీజేపీ నేతలతో కలిసి ముందుకు సాగకపోవడంతో పాటు.. అలయన్స్‌కు భంగం కలిగించేలా బిహేవ్ చేస్తున్నారట. అక్కడక్కడ సమస్యలు ఉన్నాయని..వాటిని పెద్దగా చేసి చూపించే ప్రయత్నం జరుగుతోందనేది పవన్ దృష్టికి వచ్చిందట. దీంతో సమయం సందర్భంగా చూసి మరీ.. పిఠాపురం వేదికగా.. అటు రాజకీయ ప్రత్యర్థులకు.. ఇటు సొంత పార్టీ జనసేన నేతలకు పవన్ క్లియర్ కట్ ఇండికేషన్ ఇచ్చారని టాక్ నడుస్తోంది. చంద్రబాబుకు, తనకు మధ్య మంచి సయోధ్య ఉందని కూడా పవన్ స్పష్టం చేశారు. ఇద్దరి మధ్య ఎలాంటి విభేదాలు, గ్యాప్‌లు లేవని చెప్పుకొచ్చారు పవన్.సేమ్‌టైమ్ పిఠాపురంలో కొందరు చేస్తున్న కుట్రలు ఫలించవంటూ.. తమ రాజకీయ ప్రత్యర్థులను గట్టిగానే టార్గెట్ చేశారు పవన్. గత ప్రభుత్వం కేవలం బూతులు తిట్టడం, అక్రమ కేసులు పెట్టడంపైనే దృష్టి పెట్టిందని, ఇప్పుడు పిఠాపురంలో మళ్లీ అదే పద్ధతులను అమలు చేయాలని చూస్తున్నారని ఫైరయ్యారు. పులివెందులలో సొంత బాబాయిని చంపినా అది వార్త కాదు, కానీ పిఠాపురంలో చిన్న పిల్లల గొడవ పడితే దానికి కులమతాల రంగు పులిమి రచ్చ చేస్తారా అంటూ విమర్శించారు. పిఠాపురంలో అశాంతి సృష్టించాలని చూస్తే, ఇక్కడే కూర్చునే అరాచక శక్తులను ఏరివేస్తానంటూ గర్జించారు సేనాని. తనను మెత్తని మనిషిగా భావించి నెత్తికెక్కాలని చూడొద్దన్న పవన్.. గొడవ పెట్టుకోవాలంటే తాను కూడా సిద్ధమేనంటూ సవాల్ చేసి మరింత ఇంట్రెస్టింగ్ చర్చకు దారి తీశారు. కూటమిని వీక్ చేసేందుకు కొందరు కుట్రలు చేస్తున్నారని, అలాంటి ప్రయత్నాలు చేసేవారు తగిన మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు.ఏపీలో టీడీపీ, బీజేపీ.. కూటమి ఏర్పాటులో జనసేన అధినేత పవన్ కీరోల్ ప్లే చేశారనేది ఓపెన్ సీక్రెట్. ఈ విషయంపై పవన్ కూడా పలుసార్లు క్లారిటీ ఇచ్చారు. అదే పవన్ కల్యాణ్ ఇప్పుడు కూటమి లాంగ్ లీవ్ అని పదేపదే చెప్తున్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నెక్స్ట్ డే నుంచే పవన్ ఈ స్లోగన్‌ను బలంగా వినిపిస్తున్నారు. చాలాకాలం పాటు కూటమి అధికారంలో కొనసాగాలని, అనుభవం ఉన్న చంద్రబాబు నాయకత్వంలో రాష్ట్రం అభివృద్ధి పథంలో నడవాలని ఆకాంక్షిస్తున్నారు. లేటెస్ట్‌గా పిఠాపురంలో జరిగిన సంక్రాంతి వేడుకల్లో కూడా ఆయన ఇదే అంశాన్ని మరోసారి గుర్తు చేయడం ఆసక్తికరంగా మారింది.రాజకీయ ప్రత్యర్థులు అధికార పక్షాన్ని బలహీనపర్చాలని కోరుకోవడం, ప్రయత్నించడం కామనే. ఈ క్రమంలో గతంలోనే వైసీపీకి తేల్చి చెప్పారు పవన్. మీరెన్ని ప్రయత్నాలు, కుట్రలు చేసినా కూటమిని విడదీయలేదరని గతంలోనే పలుసార్లు ఓపెన్ స్టేట్‌మెంట్లు ఇచ్చారు. అయితే ఈ సారి పవన్ వార్నింగ్‌లు మాత్రం బయటి వాళ్లకంటే..సొంత పార్టీ నేతలకే ఎక్కువ తాకుతున్నాయట. కూటమిలో ఉన్న మూడు పార్టీల మధ్య పైస్థాయిలో సఖ్యత ఉన్నా, గ్రౌండ్ లెవెల్‌లో సమన్వయం లోపించిందన్న ప్రచారం ఉంది. అక్కడక్కడ లీడర్ల ఆధిపత్య పోరు, హవా చూపించాలన్న ప్రయత్నాలతో ఐక్యతకు ముప్పుగా మారొచ్చన్న ఆందోళన ఉంది. ఈ క్రమంలోనే కిందిస్థాయి కార్యకర్తలు, నేతలకు క్లియర్ కట్ ఇండికేషన్ పంపించేందుకే పవన్ ఇలాంటి స్టేట్‌మెంట్ ఇచ్చారంటున్నారు.

**ఆ రెండు జిల్లాలు...**

రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గాల్లో కూటమి నేతల మధ్య విభేదాలున్నాయి. టీడీపీ అత్యధిక స్థానాల్లో గెలిచింది. జనసేన కేవలం 21 స్థానాల్లో మాత్రమే విజయం సాధించింది. 175 నియోజకవర్గాల్లో 21 నియోజకవర్గాలంటే లెక్కలో పెద్ద అంకె కాదన్నది అందరికీ తెలుసు. కానీ పవన్ కల్యాణ్ మాత్రం ఆ ఇరవై ఒక్క నియోజకవర్గాలు మాత్రమే కాకుండా మిగిలిన నియోజకవర్గాల్లో కూటమి నేతల మధ్య నెలకొన్న విభేదాలను గురించి పెద్దగా పట్టించుకోవడం లేదు. ఒకరకంగా చెప్పాలంటే పవన్ కల్యాణ్ ఎప్పటిలాగానే ఆ రెండు జిల్లాలకే పరిమితమయి తన రాజకీయాలు చేసే అవకాశాలు ఎక్కువగా కనిపిస్తున్నాయి. పవన్ కల్యాణ్ తరచూ తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాలతో పాటు అప్పుడప్పుడు గిరిజన ప్రాంతాలకు వెళ్లి వస్తున్నారు.కూటమి నేతల మధ్య విభేదాలను పరిష్కరించుకోవడానికి ఎన్నికల ముందు నుంచే అన్ని పార్టీలతో కలసి సమన్వయ కమిటీని ఏర్పాటు చేసుకున్నాయి. రాష్ట్ర స్థాయిలో ఒకటి, జిల్లా స్థాయిలో మరొక సమన్వయ కమిటీలు ఏర్పడ్డాయి. కానీ రెండేళ్లవుతున్నప్పటికీ ఈ జిల్లా సమన్వయ కమిటీ కానీ, రాష్ట్ర స్థాయి సమన్వయ కమిటీ కానీ కలసి కూర్చుని చర్చించలేదు. విభేదాలపై దృష్టి పెట్టలేదు. ఎన్నికలకు ఇంకా సమయం ఉందని పవన్ కల్యాణ్ అనుకుంటూ ఉండవచ్చు. కానీ అప్పటికి నేతల మధ్య గ్యాప్ పెరిగి పూడ్చలేనంతగా తయారవుతుందని, మొగ్గలోనే విభేదాలను తుంచేస్తే కూటమి పదికాలాల పాటు పదిలంగా ఉంటుందన్న సూచనలు వెలువడుతున్నాయి. గ్యాప్ పెరిగే కొద్దీ పార్టీని వీడే వారి సంఖ్య కూడా ఎక్కువవుతుందన్న విషయాన్ని గ్రహిస్తే మంచిది.

# హిందూ సమాజం ఒక్కటే మోహన్ భాగవత్



మధుర హిందూ సమాజం ఒక్కటే. సమాజంలో ఏ విధమైన వివక్ష ఉండకూడదని ఆర్ ఎస్ ఎస్ చీఫ్ మోహన్ భాగవత్ చెప్పారు. అందరినీ సమానంగా చూస్తామని తెలిపారు. 'హిందూ సమాజం అంతా ఒక్కటేనని మేం నమ్ముతాం. భాష, కులం, వర్గ భేదాలను ప్రపంచమే చూపిస్తుంది. ప్రపంచం ఎంత మంది హిందువులను గుర్తించిందో వారందరిలోనూ నాకు స్నేహితులు ఉన్నారు. ఒకరినొకరు కలుస్తాం, తింటాం, తాగుతాం. కష్టసుఖాల్లో అండగా నిలబడతాం' అని ఉత్తర్ ప్రదేశ్ మధురలో జరిగిన ఒక కార్యక్రమంలో చెప్పారు.

# చిత్తూరు జిల్లా గుడిపాల మండలం బట్వాలూరు గ్రామంలో ఏనుగుల విధ్వంసం

## ఫారెస్ట్ అధికారుల నిర్లక్ష్యం, బీట్ ఆఫీసర్పై తీవ్రమైన ఆరోపణలు

చిత్తూరు జిల్లా గుడిపాల మండలం బట్వాలూరు గ్రామ పరిధిలో ఏనుగులు రైతు పొలాల్లోకి చొరబడి తీవ్ర విధ్వంసం సృష్టించాయి. ఫారెస్ట్ ప్రాంతంలో దాదాపు 15 ఏనుగులు దాక్కుని ఉన్నప్పటికీ, అటవీ శాఖ అధికారులు ముందస్తు హెచ్చరికలు ఇవ్వకపోవడంపై రైతులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

ఏనుగుల దాడితో మామిడి తోటలు పూర్తిగా ధ్వంసం కాగా, రైతులకు భారీ నష్టం వాటిల్లింది. ఈ ఘటనపై స్పందించాల్సిన ఫారెస్ట్ అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం విమర్శలకు దారితీసింది.

ఇదిలా ఉండగా, కుసుమ కుమారి అనే ఫారెస్ట్ బీట్ ఆఫీసర్పై తీవ్ర అవినీతి ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.

ఏనుగుల వల్ల మామిడి తోట నష్టపోయిన రైతు శంకర్ నాయుడు ఆరోపణకట్లలోడు ఇటికలు బట్టి ఆవేదన వ్యక్తం చేశారు వాళ్ళ వద్ద  వద్ద నుంచి రూ.10,000 లంచం డిమాండ్ చేసినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి.

అదేవిధంగా, ఇంట్లో వంట చేసుకునేందుకు అటవీ ప్రాంతంలో ఎండిపోయిన పుల్లలు ఏరుకుంటున్న మేస్త్రి సీతాలు పనిచేస్తున్న పేద కుటుంబాన్ని బెదిరించినట్లు గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. తొలుత రూ.10,000 డిమాండ్ చేసి, చివరికి రూ.5,000 ఇవ్వకపోతే కేసు పెడతానని బెదిరించినట్లు బాధితులు చెబుతున్నారు.

ఇంకా, కలెక్టర్ కార్యాలయం సమీపంలో ముష్టికాయలు అమ్ముకుంటూ జీవనం సాగిస్తున్న అనుపు.ఎస్టీ కాలనీకి  చెందిన ముసలవ్వమహిళ వద్ద నుంచి కూడా రూ.5,000 డిమాండ్ చేసి, చివరకు రూ.2,500 వసూలు చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి. లంచం ఇవ్వకపోతే కేసు పెడతానని బెదిరించడమే కాకుండా, ఆమె వద్ద ఉన్న ముష్టికాయలను కూడా తీసుకెళ్లినట్లు బాధితులు వాపోతున్నారు.

ఈ ఘటనలపై చుట్టుపక్కల గ్రామస్తులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ, సంబంధిత ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ కుసుమ కుమారి పై తక్షణమే విచారణ జరిపి కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను డిమాండ్ చేస్తున్నారు.

# చివరి దశకు కల్తీ నెయ్యి కేసు

తిరుమల,  జనవరి 12, తిరుమల లడ్డూ వివాదానికి సంబంధించిన కేసు విచారణ తుది దశకు చేరుకుంది. సిబిఐ నేతృత్వంలోని ప్రత్యేక దర్యాప్తు బృందం విచారణ చేపడుతున్న సంగతి తెలిసిందే. గత కొన్ని నెలలుగా తిరుపతిని కేంద్రంగా చేసుకొని ఈ ప్రత్యేక దర్యాప్తు బృందం విచారణ కొనసాగుతోంది. దీనిని సిబిఐ ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. కేసు విచారణ ఒక కొలిక్కి వచ్చింది. ఈ కేసులో ప్రధాన నిందితుడికి కోర్టు బెయిల్ నిరాకరించడం.. తుది దశకు చేరుకున్నట్లు ప్రత్యేక దర్యాప్తు బృందం సంకేతాలు పంపించింది. అయితే ఈ కేసు విచారణలో భాగంగా సంచలనాలు నమోదయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి. తిరుమల లడ్డు తయారీలో వాడే నెయ్యిలో జంతు కొవ్వు కలిసిందన్న ఆరోపణలు వచ్చాయి. అయితే జంతు కొవ్వుకు సంబంధించిన అంశం బయటకు రాలేదు కానీ.. నెయ్యి మాత్రం కల్తీ అయిందని స్పష్టమైన ఆధారాలు దొరికాయి. అయితే ఈ కేసు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి భారీగా డ్యామేజ్ చేసింది.వైసీపీ హయాంలో టీటీడీ ప్రతిష్టకు మంటగలిపే చాలా రకాల చర్యలు జరిగాయన్నది ప్రధాన ఆరోపణ. అన్యమత ప్రచారం తో పాటు టీటీడీలో చాలా రకాల అవకతవకలు జరిగాయని ఆరోపణలు వచ్చాయి. ఇటువంటి నేపథ్యంలో ఏపీ సీఎం చంద్రబాబు వైసీపీ హయాంలో జరిగిన వ్యవహారం పై మాట్లాడారు. తిరుమల లడ్డు తయారీకి సంబంధించిన నెయ్యిలో జంతు కొవ్వు వాడారని ఆరోపణలు చేశారు. అప్పట్లో ప్రకంపనలకు దారితీసాయి ఆ వ్యాఖ్యలు. అయితే ఈ ఆరోపణలతో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అలర్ట్ అయింది. ఏకంగా సుప్రీంకోర్టును ఆశ్రయించింది. అప్పటికే రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని ఏర్పాటు చేసింది. కానీ సిబిఐ నేతృత్వంలోని దర్యాప్తు కావాలని వైసిపి కోరింది. దీంతో కోర్టు సిబిఐ నేతృత్వంలోని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాధికారులతో ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని ఏర్పాటు చేసింది. గత కొన్ని నెలలుగా సిట్ విచారణ చేపడుతోంది. అయితే ఇది తుది దశకు విచారణ వచ్చినట్లు తెలుస్తోంది.

అప్పట్లో టిటిడిలో పనిచేసిన ఓ అధికారి నెయ్యి సరఫరా చేసిన సంస్థల నుంచి భారీగా వసూళ్లకు పాల్పడినట్లు విచారణలో తేలినట్లు సమాచారం. అయితే దాదాపు 80 లక్షల రూపాయలకు పైగా లావాదేవీలకు సంబంధించి ఆధారాలు సేకరించినట్లు తెలుస్తోంది. ఇప్పటికే అప్పన్న అనే వ్యక్తిని అదుపులోకి తీసుకుని వివరాలు సేకరించారు. తెర వెనుక పెద్ద వ్యక్తుల ప్రమేయాన్ని కూడా గుర్తించినట్లు సమాచారం. మరోవైపు సిబిఐ ఉన్నతాధికారులు ఢిల్లీ నుంచి తరచూ వస్తున్నారు. ఇంకోవైపు కోర్టు ప్రధాన నిందితుడికి సంబంధించి బెయిల్ తిరస్కరించింది. ఇటువంటి పరిస్థితుల్లో కేసు విచారణ తుది దశకు చేరినట్లు స్పష్టమవుతోంది. అయితే ఈ కేసులో సంచలనాలు నమోదయ్యే ఛాన్స్ ఉందని అధికార వర్గాల్లో ప్రచారం నడుస్తోంది.

# సరదాగా భావతరంగిణి సంక్రాంతి సందడి



భావతరంగిణి ఆధ్వర్యంలో స్థానిక మహతి కళావేదికలో ఆదివారం సాయంత్రం జరిగిన సంక్రాంతి సందడి సరదాగా సాగింది. లలిత,  సినీ, జానపద గీతాలు, కూచిపూడి నాట్యాలు, హాస్య స్కిట్స్ , వదిన బిమరదళ్ల హాస్య సంభాషణలు ప్రేక్షకులను విశేషంగా ఆలరించాయి రావినూతల సత్యనారాయణ అలనాటి మేటి సినీ గీతాలు ఆలపించగా, అల్లాడ శ్యామలత భోగి ,గొబ్బెమ్మల పాటలు ఆలపించారు. పాటలకు అనుగుణంగా కొంతమంది మహిళలు నృత్యాలు చేశారు. తుమ్మల షనయ సిరి, మేధశ్రీ లు రాధాకృష్ణుల నృత్యంచేయగా ,దేవిశ్రీ ప్రియ కూచిపూడి నాట్యం చేశారు అనంతరం భవిష్య రచించి దర్శకత్వం వహించిన హాస్య స్కిట్స్ "జలుబు వదలాలంటే , ఫోటోల పెళ్లిళ్లు,అడ్రస్ గందరగోళం, బ్యాంక్ చెక్, డాక్టర్ తెలివి " మొదలైన హాస్య స్కిట్స్ ను ఔత్సాహిక కళాకారులు రావినూతల వెంకటేశ్వరరావు ,కోసూరు ఈశ్వరరావు, ఆర్.ఎస్ .నారాయణ, వై .శ్రీరామ్, శ్రీమతి పి.శాంతి బాల నటుడు చి: కృష్ణ కౌండిన్య దత్ లు అభినయించారు . వదిన మరదలు హాస్య సంభాషణలో హైదరాబాదుకు చెందిన చిలుకూరి నవ్య శ్రీ గాయత్రి,జమ్మలమడక బిందు దత్త శ్రీ లు సరదా సరదా మాటలతో అందరినీ నవ్వించారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసి డిపో మేనేజర్ టి. పెద్దిరాజు , ప్రముఖ న్యాయవాది లంకిశెట్టి బాలాజీ త్యాగరాజ విద్యాపీఠం అధ్యక్షులు బిహెచ్విఎల్ రాధాకృష్ణమూర్తి భావ తరంగిణి గౌరవఅధ్యక్షుడు కనీచనపల్లి కృష్ణమోహన్ రావు ,భావ తరంగిణి అధ్యక్షులు భవిష్య, రోటరీ వెంకటేశ్వర్లుకళాకారులను అభినందించి జ్ఞాపకాలు బహుకరించారు

# మటన్ కేజీ రూ.800..
# నాటు కోడి కేజీ ధర రూ.2,500..

హైదరాబాద్, జనవరి 12, తెలుగు రాష్ట్రాల్లో సంక్రాంతి పండుగ వేళ నాటుకోడి ధరలు చుక్కలు చూపిస్తున్నాయి. పండుగ రోజుల్లో నాటుకోడి మాంసం వండుకోవడం సంప్రదాయంగా వస్తుండటంతో వీటికి భారీ గిరాకీ ఏర్పడింది. ఏపీకి ఆనుకొని ఉన్న ఉమ్మడి ఖమ్మం జిల్లాల్లోని కొన్ని ప్రాంతాలతో పాటు.. ఏపీలోని గోదావరి జిల్లాల్లో నాటుకోడి ధర రికార్డు స్థాయిలో రూ. 2 వేల నుండి రూ. 2,500 వరకు పలుకుతున్నాయి. మటన్ ధర రూ. 800 ఉండగా.. నాటుకోడి ధర దాన్ని మించిపోవడం గమనార్హం. ఉత్పత్తి తగ్గడం, పెంపకం చేసే రైతుల సంఖ్య పరిమితంగా ఉండటమే ఈ ధరల పెరుగుదలకు ప్రధాన కారణం.తెలుగు రాష్ట్రాల్లో సంక్రాంతి పండుగ సందడి మొదలవ్వకముందే నాటుకోడి మాంసానికి గిరాకీ అమాంతం పెరిగింది. పండుగ రోజుల్లో నాటుకోడి వండుకోవడం ఒక సంప్రదాయంగా వస్తున్నందున.. మార్కెట్‌లో వీటికి విపరీతమైన డిమాండ్ ఏర్పడింది. ఈ ఏడాది ఉత్పత్తి తగ్గడం, పెంపకం చేసే రైతుల సంఖ్య పరిమితంగా ఉండటంతో నాటుకోడి ధరలు సామాన్యులకు అందనంత ఎత్తుకు చేరాయి.అందుతున్న సమాచారం ప్రకారం.. ముఖ్యంగా ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం చుట్టుపక్కల ప్రాంతాల్లో.. ఉమ్మడి గోదావరి జిల్లాల్లో నాటుకోడి ధరలు రికార్డు స్థాయికి చేరుకున్నాయి. పందెం పుంజులు, మేలు రకం నాటుకోళ్ల ధర కేజీ రూ. 2,000 నుండి రూ. 2,500 వరకు పలుకుతోంది. కొన్ని ప్రాంతాల్లో పందాలకు ఉపయోగించే కోళ్లకు ఇంకా ఎక్కువ ధర లభిస్తోంది. ఉమ్మడి ఖమ్మం జిల్లాల్లో పందెం కోళ్లను పెంచుతూ ఉంటారు. వీటి ధరలు రూ.లక్షల్లో ఉండటం గమనార్హం.ఇక హైదరాబాద్ వంటి నగరాల్లోనూ కేజీ నాటుకోడి ధర రూ. 600 నుండి రూ. 1,000 వరకు విక్రయిస్తున్నారు. ఆశ్చర్యకరమైన విషయం ఏమిటంటే.. ప్రస్తుతం మటన్ ధర కేజీ రూ. 800 నుండి రూ. 900 ఉండగా.. నాటుకోడి ధర దానిని కూడా దాటేసింది. ప్రస్తుతం గ్రామాల్లో నాటుకోళ్లు దొరకడమే కష్టంగా మారింది. పండుగ అవసరాల కోసం ప్రజలు నెల రోజుల ముందే గ్రామాల్లో ఆరా తీసి వీటిని బుక్ చేసుకుంటున్నారు. పందెం పుంజుల కంటే రుచి పరంగా పిట్టలకే ఎక్కువ గిరాకీ ఉంటోంది. అందుకే చాలా చోట్ల కోడి పిట్టల కొనుగోలుకు వినియోగదారులు పోటీ పడుతున్నారు. నాటుకోడి ధరలు చుక్కలు చూపిస్తున్నప్పటికీ.. సాధారణ బ్రాయిలర్ చికెన్ ధరలు మాత్రం కొంతవరకు స్థిరంగా ఉన్నాయి.ప్రస్తుతం హైదరాబాద్, విజయవాడ, వరంగల్ వంటి నగరాల్లో స్కిన్‌లెస్ చికెన్ ధర కేజీ రూ. 300 నుండి రూ. 320 మధ్య కొనసాగుతోంది. ఆంధ్రప్రదేశ్‌లోని కొన్ని జిల్లాల్లో రూ. 260 నుండి రూ. 280 వరకు లభిస్తోంది. గతంలో ప్రతి ఇంట్లో నాటుకోళ్లు పెంచేవారు.. కానీ ఇప్పుడు ఆ పరిస్థితి లేదు. కేవలం కొన్ని పౌల్ట్రీ ఫారాల్లో మాత్రమే నాటుకోళ్లను పెంచడం వల్ల సరఫరాలో తీవ్ర కొరత ఏర్పడింది. పండుగ రోజున బ్రాయిలర్ చికెన్ కంటే నాటుకోడి తినడానికే జనం ఆసక్తి చూపడం వల్ల ముమ్ముందు ఈ ధరలు మరికొంత పెరిగే అవకాశం ఉందని వ్యాపారులు అంచనా వేస్తున్నారు.

# అక్కడి నుంచి కవిత పోటీ.. అజారుద్దీన్ కి కష్టమే!

నిజామాబాద్, జనవరి 12, తెలంగాణ మంత్రివర్గ విస్తరణలో భాగంగా జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల సమయంలో మాజీ క్రికెటర్, కాంగ్రెస్ నేత మహ్మద్ అజారుద్దీన్‌ను మంత్రివర్గంలోకి తీసుకున్నారు. అయితే ప్రస్తుతం అజారుద్దీన్ ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ కాదు. మంత్రి పదవి చేపట్టిన ఆరు నెలల్లో ఎమ్మెల్యే గానీ, ఎమ్మెల్సీ గానీ కావాలి. లేదంటే మంత్రి పదవికి రాజీనామా చేయాల్సి ఉంటుంది. ఈ నేపథ్యంలో ఉప ఎన్నికలకు సిద్ధమవుతోంది. ఈ క్రమంలో ఇటీవల ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేసిన కవిత కూడా పోటీకి సిద్ధమవుతోంది. కవిత రాజీనామాను గుత్తాసుఖేందర్‌రెడ్డి ఆమోదించారు. కవిత స్థానం ఖాళీ కావడంతో, త్వరలోనే భర్తీ ప్రక్రియ ప్రారంభం కానుంది. అధికార కాంగ్రెస్ పార్టీ ఇక్కడ తమ అభ్యర్థిని ఎంపిక చేసుకునేందుకు సంస్థాగత చర్యలు పూర్తి చేసినట్లు సమాచారం.ఖాళీ అయిన కవిత స్థానాన్ని మాజీ క్రికెటర్ అజరుద్దీన్‌కు ఈ స్థానం ఇవ్వాలని కాంగ్రెస్ నిర్ణయించినట్లు తెలుస్తోంది. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో పోటీ చేయాలనుకున్నప్పటికీ, పరిస్థితుల వల్ల మంత్రి పదవి ఇచ్చి మచ్చిక చేసుకున్నారు. రెండు సభల్లో ప్రాతినిధ్యం లేకపోవడంతో, నిబంధనల ప్రకారం ఆరు నెలల్లో ఏ సభలోనైనా సీటు సాధించాల్సి ఉంది.కవిత 2022లో నిజామాబాద్ స్థానిక సంస్థల కోటా ద్వారా ఎమ్మెల్సీగా ఎన్నికైంది, ఇది ప్రత్యక్ష ఎన్నికే. ఇప్పుడు కూడా అదే విధానం పాటించాల్సి వచ్చింది. కానీ, నిజామాబాద్ ఎంపీ స్థానం బీజేపీ వద్ద ఉండటం, స్థానికంగా బీఆర్ఎస్ బలోపేతం కారణంగా కాంగ్రెస్‌కు సవాలు. అజరుద్దీన్ మండలిలోకి ప్రవేశించి విజయం సాధించగలరా అనేది ఆసక్తికరంగా చూడాలి.

# వరప్రసాద్ గారు... హిట్టు కొట్టేసినట్టే




హైదరాబాద్, జనవరి 12, ఏంది బాసూ సంగతీ అద్దిరిపోద్ది సంక్రాంతి.. ఏంది వెంకీ సంగతీ ఇరగ్గదీద్దాం సంక్రాంతీ' అంటూ థియేటర్స్ సంక్రాంతి విందు భోజనం వడ్డించడానికి వచ్చేశారు చిరు, వెంకీలు. సినిమా మొదలైన ఫస్ట్ సీన్ నుంచి శుభం కార్డు పడే వరకూ చిరంజీవి స్టైల్, స్వాగ్, ఎప్పీరియన్స్, లుక్స్ చూసి ఫ్యాన్స్ ఖచ్చితంగా ఒక 10 సార్లు అయినా బాస్ ఈజ్ బ్యాక్ అనుకొని ఉంటారు. సినిమా స్టార్టింగ్ నుంచి ఎండింగ్ వరకూ ప్రతి ఫ్రేమ్‌లోనూ చిరంజీవే కనిపించేట్టుగా రావిపూడి రచించిన మెగా స్వేగ్ బుక్ అంటే 'మనం శంకరవరప్రసాద్ గారూ'.'భోళా శంకర్' లాంటి భారీ డిజాస్టర్ తర్వాత బాస్.. సంక్రాంతికి వస్తున్నాం లాంటి భారీ బ్లాక్‌బస్టర్ తర్వాత అనిల్ రావిపూడి కలిసి చేసిన సినిమా 'మన శంకరవరప్రసాద్ గారు'. నిజానికి మెగాస్టార్ సినిమాల్లోకి రీఎంట్రీ ఇచ్చిన తర్వాత ఇప్పటివరకూ ఆరు సినిమాలు పడ్డాయి. ఇందులో ఖైదీ నంబర్ 150, వాల్తేరు వీరయ్య సినిమాలు బాస్‌కి సక్సెస్ ఇచ్చాయి కానీ ఫ్యాన్స్‌కి మాత్రం ఆకలి తీర్చలేదు. మరి గతేడాది వెంకీకి కెరీర్‌లోనే బిగ్గెస్ట్ హిట్ ఇచ్చిన అనిల్ రావిపూడి ఈ ఏడాది మెగాస్టార్‌కి కూడా అదే ఫీట్ రిపీట్ చేశారా? అలాంటి పక్కా పండగ బొమ్మ దింపారా లేదా అనేది రివ్యూలో చూద్దాం.ఏదైనా సినిమా హిట్ ఆర్ ఫ్లాప్ అని డిసైడ్ చేసే మెయిన్ పాయింట్లలో 'కథ, కథనం' రెండూ చాలా ముఖ్యమైనవి. అందులోనూ కథ సినిమాకి ఎప్పుడూ ప్రాణం. అయితే అనిల్ రావిపూడి సినిమాల్లో కథ, కథలో లాజిక్స్ కంటే స్క్రీన్‌ప్లే, అంతకుమించిన ఓ మ్యాజిక్ ఉంటుంది. ఇది ఆయన ఒప్పుకున్నా ఒప్పుకోకపోయినా నిజం. ఎందుకంటే ఇప్పటివరకూ ఆయన తీసిన ఏ సినిమా చూసినా కథలో పెద్దగా ఫ్రిక్షన్, మలుపులు అలాంటివేం ఉండవ్. కానీ ఆడియన్స్‌ని థియేటర్లకి రంపించే మ్యాజిక్ మాత్రం ఖచ్చితంగా ఉంటుంది. ఇప్పుడు 'మన శంకరవరప్రసాద్ గారు'తో అదే రిపీట్ చేశారు అనిల్.ఈ సినిమా కథేంటి అంటే రెండే ముక్కల్లో చెప్పేయొచ్చు. నేషనల్ సెక్యూరిటీ ఆఫీసర్ అయిన శంకరవరప్రసాద్ (చిరంజీవి).. మోస్ట్ సక్సెస్‌ఫుల్ బిజినెస్ ఉమెన్ అయిన శశిరేఖ (నయనతార)ని తొలిచూపులోనే ఇష్టపడతాడు.. ఇక అదే ఇష్టం ఆమెకి కూడా కలగడంతో టపీటపీమని మూడు ముళ్లూ పడిపోతాయి. ఒక డ్యూయెట్ పడేలోపు ఇద్దరికీ ఇద్దరు పిల్లలు పుట్టేస్తారు. అయితే తన ఆస్తి, ఐశ్వర్యం అన్నీ వదిలేసి ప్రసాద్‌తో తన కూతురు వెళ్లిపోయిందనే కోపంతో శశిరేఖ తండ్రి జీవీకే (సచిన్ ఖేడేకర్) అల్లుడు-కూతుర్ని తన కుట్రలతో విడదీసి డైవర్స్ ఇప్పించేస్తాడు.అలా పిల్లలకి ఆరేళ్లపాటు దూరమైన మన ప్రసాద్.. వాళ్లకి ఎలా దగ్గరయ్యాడు.. తిరిగి తన శశిరేఖని ఎలా కలుసుకున్నాడు.. ఈ ఫ్యామిలీ కథ ఎలా సుఖాంతమైంది అనేదే మిగిలిన కథ. ఇక ఈ కథలో వెంకీ గౌడ (వెంకటేష్) పాత్ర ఏంటి..? శశిరేఖని, ఆమె పిల్లల్ని ఎవరు చంపాలనుకున్నారు? అనేది తెరపై చూడాల్సిందే.ఓవైపు కామెడీని మరోవైపు హీరోయిజాన్ని అవలీలగా మోస్తూ ఒకప్పుడు మనం చూసిన అదే మెగాస్టార్‌లా.. వింటేజ్ చిరంజీవిలా బాస్ కనిపించారు. ముఖ్యంగా ఆయన ఇందులో పండించిన కామెడీ మాత్రం జై చిరంజీవ, అందరివాడు లాంటి సినిమాల్ని మరోసారి గుర్తుచేస్తాయి. రీఎంట్రీ తర్వాత చిరంజీవికి ఇది సాలిడ్ సినిమా అని బల్లగుద్ది చెప్పొచ్చు. ఇక డ్యాన్స్ అంటే బాస్ గురించి ప్రత్యేకించి చెప్పక్కర్లేదు. హుక్ స్టెప్ పాటలో చిరు వేసిన స్టెప్పులకి ఫ్యాన్స్ విజిల్స్ వేయడం పక్కా. అలానే ఎమోషనల్ సీన్లలో కూడా చిరు చాలా రోజుల తర్వాత తన మార్క్ చూపించారు. పిల్లల్ని కలుసుకోవాడానికి వెళ్లినప్పుడు.. 'మా నాన్న అంటే మీలా ఉండాలి' అని కన్నకూతురు అన్నప్పుడు చిరు కళ్లలో నుంచి కారే కన్నీటిబొట్లు కనిపించకుండా పలికించిన భావోద్వేగాలు ఆయన నటనకు మరోసారి అద్దంపట్టాయి. ఫాదర్ సెంటిమెంట్ సీన్లు ఫ్యామిలీ ఆడియన్స్‌కి బలంగా ఎక్కేస్తాయి.ఇక చిరుకి జోడీగా శశిరేఖ పాత్రలో నయనతార చూడటానికి చాలా అందంగా కనిపించారు. ఆమె ఈ సినిమాలో కనిపించినంత స్టైలిష్‌గా ఈ మధ్య కాలంలో అయితే ఏ మూవీలోనూ కనిపించలేదు. చీర కట్టినా, సూట్ వేసినా, మోడ్రన్ లుక్‌లో మెరిసినా ప్రతి చోటా నయన్ కూడా ఒకప్పటి గ్లామర్ క్వీన్‌లా మెరిశారు. తన పాత్రని అలా అలా ఈజ్‌తో ఈజీగా చేసుకుపోయారు. చిరు-నయన్ మధ్య కెమిస్ట్రీ కూడా చాలా బాగా కుదిరిందిఫస్టాఫ్ అంతా చిరు కామెడీ టైమింగ్, యాక్షన్ ఎపిసోడ్స్, పిల్లలతో ఎమోషనల్ సీన్లతో అలా అలా సాగిపోయింది. కానీ సెకండాఫ్‌లో వెంకీ రాకతో థియేటర్లు దద్దరిల్లాయి. వెంకీ గౌడ పాత్రలో వెంకీ కనిపించిన తీరు, పండించిన కామెడీ.. ముఖ్యంగా మెగాస్టార్-వెంకటేష్ కాంబోలో పడిన ప్రతి సీన్ థియేటర్లో గట్టిగానే పేలింది. అందులోనూ ఒకరి హిట్ సాంగ్‌కి మరొకరు పోటాపోటీగా స్టెప్పులు వేసిన సీన్ అయితే ఫ్యాన్స్ బాగా ఎంజాయ్ చేస్తారు.సినిమా మొత్తంలో వెంకటేష్ అనుకున్న దానికంటే ఎక్కువసేపే కనిపించారు. అలానే క్లైమాక్స్‌లో కూడా జైలర్ టెంప్లెట్‌ని అనిల్ రావిపూడి ఫాలో అయినట్లు అనిపించింది. మొత్తానికి అయితే కథ, కథనం సంగతి పక్కన పెడితే అనిల్ రావిపూడి మరోసారి తన ఫ్యామిలీ ఆడియన్స్‌కి తృప్తిగా తన స్టయిల్లో ఒక పండగ బొమ్మ అయితే దింపేశారు. ఇది అయితే పక్కా. చిరు సిగ్గుపడటం, మొహమాటపడటం, పంచులేయడం, తన మీద తానే జోకులేసుకోవడం ఇలా సీను ఏదైనా చూసిన ప్రతిసారి మెగాస్టార్‌ని ఇలా చూసి ఎన్నాళ్లయిందిరా అని ఆడియన్స్‌కి అనిపిస్తుంది. ఆ క్రెడిట్ మాత్రం ఖచ్చితంగా అనిల్ రావిపూడికే దక్కుతుంది.అనీల్ రావిపూడి సినిమాలను ఇష్టపడేవాళ్లు రావిపూడి వినోదం అనుకుంటారు.. నచ్చని వాళ్ల రొట్టపూడి రోత కొట్టుడు అనుకుంటారు. ఇలాంటి వాటిని ఆయన పట్టించుకోరు.. వచ్చిందే తీస్తా.. నచ్చిందే చేస్తా.. బట్ ఎంటర్ టైన్మెంట్ మాత్రం పక్కా అనిపించే అనీల్ రావిపూడి.. ఈ పండక్కి మాత్రం చిరు, వెంకీతో కలిసి సంక్రాంతి విందు భోజనం అందించారు. ఆరగించినోళ్లకి ఆరగించినంత.. మెగా అభిమానులకు మాత్రం నిజమైన పండగే. అబ్బబ్బే!! కథేం లేదు.. ఇదేం రొట్టపూడి వారి రోతకొట్టుడు అనుకునేవాళ్లకి భేషుగ్గా అవకాశం అవకాశం కల్పించారు. ఫైనల్‌గా సినిమా అంటే ఆడియన్స్‌కి కావాల్సిన వినోదం అందాలి.. థియేటర్స్ హౌస్ ఫుల్ కావాలి.. నిర్మాతలకు డబ్బులు రావాలి.. రికార్డులు బద్దలు కావాలి.. ఇదే అనీల్ రావిపూడి సక్సెస్ మంత్ర కాబట్టి.. 'మనం శంకరవరప్రసాద్ గారు'తో రిపీట్ కాబోతోంది.ఒక్క మాటలో చెప్పాలంటే.. 'రావిపూడి వారి సహకారంతో చిరంజీవి, వెంకటేష్ గార్లచే సంక్రాంతి విందు భోజనం అదిరింది. అన్నట్టుగానే ప్రసాద్ గారు పండగకి వచ్చారు.. హిట్టు కొట్టారు.

## టాలీవుడ్ ఓవర్సీస్ రికార్డు

హైదరాబాద్, జనవరి 12, మన తెలుగు చలన చిత్ర పరిశ్రమకు ఓవర్సీస్ లో మార్కెట్ సృష్టించింది మెగాస్టార్ చిరంజీవి. రెండు దశాబ్దాల క్రితమే ఆయన సినిమాలు ఓవర్సీస్ లో విడుదలై సంచలనాలను నమోదు చేశాయి. ఆ తర్వాత పవన్ కళ్యాణ్, మహేష్ బాబు వంటి వారు ఆ ఓవర్సీస్ మార్కెట్ ని తార స్థాయికి తీసుకెళ్లారు. అయితే ఈమధ్య కాలం లో చిరంజీవి సినిమాలకు ఓవర్సీస్ లో కాస్త క్రేజ్ తగ్గింది. ఆయన రేంజ్ కి తగ్గ కలెక్షన్స్ ని రాబట్టలేకపోయాడు. కానీ రీ ఎంట్రీ లో 'ఖైదీ నెంబర్ 150' చిత్రం తో చిరంజీవి జూం లో 1.3 మిలియన్ డాలర్ల గ్రాస్ వసూళ్లను రాబట్టి సెన్సేషన్ సృష్టించాడు. ఇప్పటి వరకు ఈ రికార్డు ని మరోసారి మెగాస్టార్ అందుకోలేకపోయాడు. అయితే ఈ నెల 12 న విడుదల కాబోతున్న 'మన శంకర వరప్రసాద్ గారుచిత్రం తో 'ఖైదీ నెంబర్ 150' రికార్డుని అందుకోబోతున్నాడు మెగాస్టార్ చిరంజీవి.అంతే కాదు, ఈ చిత్రం రీసెంట్ గా విడుదలైన రెబల్ స్టార్ ప్రభాస్ 'రాజా సాబ్' ప్రీమియర్స్ గ్రాస్ ని కూడా దాటేయబోతుంది. 'రాజా సాబ్' చిత్రానికి ప్రీమియర్స్ ద్వారా దాదాపుగా 1.3 మిలియన్ డాలర్ల గ్రాస్ వసూళ్లను రాబట్టింది. ఇప్పుడు ఈ రికార్డు ని 'మన శంకర వరప్రసాద్ గారు' దాటేయబోతుంది. ఈ చిత్రానికి జూం ప్రీ సేల్స్ ద్వారా దాదాపుగా వి850ఐ డాలర్లు వచ్చాయి. ఓవరాల్ నార్త్ అమెరికా కలిపి ఈ చిత్రానికి వి920ఎ డాలర్లు వచ్చాయి. ప్రీమియర్స్ మొదలయ్యాక పాజిటివ్ టాక్ ని సొంతం చేసుకున్న తర్వాత ఈ చిత్రానికి 1.4 మిలియన్ డాలర్ల గ్రాస్ వసూళ్లు వచ్చే అవకాశాలు ఉన్నాయని అంటున్నారు ట్రేడ్ విశ్లేషకులు. అదే కనుక జరిగితే 'రాజా సాబ్' కంటే ఎక్కువ గ్రాస్ చేసినట్టు.

కేవలం నార్త్ అమెరికా లో మాత్రమే కాదు, ఆస్ట్రేలియా, యునైటెడ్ కింగ్డమ్, మిడిల్ ఈస్ట్ లో కూడా ఇదే రేంజ్ ట్రెండ్ కొనసాగుతుంది. చూస్తుంటే కేవలం ఓవర్సీస్ నుండే మెగాస్టార్ 30 కోట్ల గ్రాస్ వసూళ్లను రాబట్టేలా ఉన్నాడు. సైరా నరసింహా రెడ్డి చిత్రం తర్వాత మెగా ఫ్యాన్స్ మెగాస్టార్ నుండి సరైన ఓపెనింగ్స్ చూడలేకపోయారు. ఇప్పుడు కొంత గ్యాప్ తర్వాత 'మన శంకర వరప్రసాద్ గారు' చిత్రం తో మరోసారి తన ఓపెనింగ్స్ స్టామినా ని చూపించబోతున్నాడు మెగాస్టార్. చూడాలి మరి ఈ సినిమాకు ఎలాంటి టాక్ రాబోతుంది అనేది. ప్రస్తుతానికి ఉన్న ట్రెండ్ ప్రకారం చూస్తే ఈ చిత్రానికి మొదటి రోజు 60 నుండి 70 కోట్ల గ్రాస్

## మాజీ సీఎం రోశయ్య సతీమణి కన్నుమూత



ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ సీఎం కొణిజేటి రోశయ్య సతీమణి శివలక్ష్మి (86) కన్నుమూశారు. వృద్ధాప్య సమస్యలతో బాధపడుతున్న ఆమె హైదరాబాద్ అమీర్పేటలోని నివాసంలో తుదిశ్వాస విడిచారు. దీంతో పలువురు రాజకీయ నాయకులు ఆమె నివాసానికి వెళ్లి నివాళి అర్పిస్తున్నారు. కాగా రోశయ్య 2021లో మరణించారు. ఆయన 2009-10 మధ్య ఏపీ సీఎంగా పనిచేశారు. 2011-16 మధ్య తమిళనాడు గవర్నర్ గా సేవలందించారు.

## కేసీఆర్ ట్రాప్ లో రేవంత్



హైదరాబాద్, జనవరి 12, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ట్రాప్ లో పడుతున్నట్లే కనిపిస్తుంది. కేసీఆర్ పాలమూరు - రంగారెడ్డి ఎత్తిపోతల పథకం గురించి మీడియా సమావేశంలో మాట్లాడిన తర్వాత వరసగా జరిగిన పరిణామాలు చూస్తుంటే కేసీఆర్ మరోసారి విసురుతున్న సెంటిమెంట్ వలలో రేవంత్ రెడ్డి చిక్కుకుంటున్నట్లే కనిపిస్తుంది. తెలంగాణ ఎన్నికలు మరో మూడేళ్లు ముందుగానే జలవివాదాలు ఒక రకంగా అధికార పార్టీని ఉక్కిరి బిక్కిరి చేస్తున్నాయని చెప్పాలి. కేసీఆర్ ఓటమి పాలయిన తర్వాత ప్రధానంగా నీటి విషయంలోనూ అందులోనూ పొరుగు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు విషయంలో సెంటిమెంట్ లేపి కాంగ్రెస్ ను డ్యామేజీ చేయాలని చూస్తున్నారు.అందులో భాగంగానే కేసీఆర్ పాలమూరు - రంగారెడ్డి ఎత్తిపోతల పథకాన్ని పూర్తి చేయలేదని ప్రస్తావిస్తూనే ఇరు రాష్ట్రాలకు సంబంధించి కృష్ణా నీటి పంపకాల తేనెతుట్టెను కదిపారు. రేవంత్ రెడ్డి కేసీఆర్ వేసిన ట్రాప్ లో చిక్కుకున్నారు. కేసీఆర్ తాము పాలమూరు - రంగారెడ్డి ఎత్తిపోతల పథకంపై మహబూబ్ నగర్, రంగారెడ్డి, నల్లగొండలలో భారీ బహిరంగ సభలను ఏర్పాటు చేస్తామని ప్రకటించారు. అందుకు ముందుగానే శాసనసభ సమావేశాలను పెట్టి జలవివాదాలపై సుదీర్ఘంగా చర్చించారు. అయితే ఇక్కడే తాను చెప్పినందునే చంద్రబాబు రాయలసీమ ఎత్తిపోతల పథకాన్ని నిలిపేశారని వ్యాఖ్యానించడంతో అటు ఏపీలోనూ నీటి యుద్ధం మొదలయింది. అయితే చంద్రబాబుకు, రేవంత్ రెడ్డికి మధ్య ఉన్న స్నేహాన్ని మాజీ ముఖ్యమంత్రి జగన్ కూడా బయటపెట్టారు. ఇద్దరి మధ్య రహస్య ఒప్పందం ఏంటని ఆయన ప్రశ్నించారు.తాజాగా రేవంత్ రెడ్డి ఆంధ్రప్రదేశ్, తెలంగాణల మధ్య జలవివాదాలను పరిష్కరించుకోవడం కోసం చర్చలు జరగాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. రెండు తెలుగు రాష్ట్రాల మధ్య జలవివాదాలు ఉండకూడదనే కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిందని అన్నారు. న్యాయస్థానాలు, ట్రిబ్యునల్ లో కాకుండా మనమే పరిష్కరించుకుందామని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబుకు విజ్ఞప్తి చేశారు. ఈ వ్యాఖ్యలు కూడా ఇప్పుడు తెలంగాణ ముఖ్యమంత్రిని రాజకీయంగా ఇబ్బంది పెట్టేలా ఉన్నాయి. కేసీఆర్ అన్న ఒక్క మాటతో రేవంత్ రెడ్డి కెలుక్కుని లేని పోని వివాదాలను కొని తెచ్చుకున్నట్లయిందన్న కామెంట్స్ సొంత పార్టీ నుంచే వినిపిస్తున్నాయి. రేవంత్ రెడ్డి ఎంత కేసీఆర్ పై నీటి విషయంలో విమర్శలు చేసినా మరోసారి సెంటిమెంట్ ను రేకెత్తించడంలో గులాబీ బాస్ సక్సెస్ అయ్యారు.

## చంద్రబాబుకు తలనొప్పిగా సొంత మనుషులు



విజయవాడ, జనవరి 12, చంద్రబాబు నాయుడుకు ఇప్పుడు సొంత సామాజికవర్గంలోనే శత్రువులు ఎక్కువయ్యారు. ప్రత్యర్థులు చేసే విమర్శలను పెద్దగా పట్టించుకోవాల్సిన పనిలేదు. కానీ సొంత సామాజికవర్గం నేతలే చంద్రబాబు ప్రతి నిర్ణయాన్ని తప్పపడుతుండటం ఆయనకు రాజకీయంగా ఇబ్బందులు తెచ్చిపెడుతుందనే చెప్పాలి. ఒకరకంగా చంద్రబాబు నాయుడుకు బయట శత్రువులతో కంటే ఇంట్లో శత్రువులతో యుద్ధం చేయాల్సిన పరిస్థితి ఈసారి కనిపిస్తుంది. ప్రధానంగా ఈసారి మాత్రం కమ్మ సామాజికవర్గం నేతలు మాత్రమే ఆయనను రాజకీయంగా ఇరకాటంలోకి నెడుతున్నారని చెప్పాలి. అందులో ప్రధానంగా వడ్డే శోభనాద్రీశ్వరరావు, ఏబీ వెంకటేశ్వరరావు, ముప్పవరపు వెంకయ్య నాయుడులు ఇటీవల చేస్తున్న వ్యాఖ్యలు ఇబ్బందికరంగా మారాయి.వడ్డే శోభనాద్రీశ్వరరావు మాజీ టీడీపీ నేత. చంద్రబాబు మంత్రివర్గంలో వ్యవసాయ శాఖ మంత్రిగా పనిచేశారు. ఇప్పుడు రాజకీయంగా విశ్రాంతి తీసుకుంటున్నారు. అయితేనేం రాజధాని అమరావతి విషయంలో చంద్రబాబు నిర్ణయాన్ని తప్పుపడుతున్నారు. చంద్రబాబు వ్యతిరేక మీడియాతో పాటు సోషల్ మీడియాలో కూడా వడ్డే ఇంటర్వ్యూలతో చెలరేగిపోతున్నారు. చంద్రబాబు రాజధాని పేరిట రైతులను నిలువునా ముంచుతున్నారంటూ వడ్డే శోభనాద్రీశ్వరరావు పదే పదే వ్యాఖ్యానిస్తున్నారు. తొలిదఫా ల్యాండ్ పూలింగ్ కు ఇచ్చిన రైతులు ఇబ్బందులను చూసైనా రెండో విడత భూ సమీకరణకు సహకరించవద్దంటూ రైతులకు వడ్డే శోభనాద్రీశ్వరరావు పిలుపు నిస్తున్నారు. పచ్చని పంటలు పండే భూములను సర్వనాశనం చేస్తున్నారని, కలల్లో చంద్రబాబు విహరిస్తున్నారని ఫైర్ అవుతున్నారు. మరో ఎయిర్ పోర్టు, మరో ఆరులేన్ల రహదారి అవసరమా? అని ప్రశ్నిస్తున్నారు.ఇక ఏబీ వెంకటేశ్వరరావు చంద్రబాబు నాయుడు ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు ఇంటలిజెన్స్ చీఫ్ గా పనిచేశారు. తర్వాత పదవీ విరమణ చేశారు. కానీ ఈసారి అధికారంలోకి వచ్చిన తర్వాత పెద్ద పదవి వస్తుందని ఏబీ వెంకటేశ్వరరావు భావించారు. పోలీసు కార్పొరేషన్ ఛైర్మన్ గా నియమించారు. దానిని తీసుకునేందుకు ఏబీ వెంకటేశ్వరరావు ఇష్టపడలేదు. పైగా రాష్ట్రంలో కొత్త పార్టీ పెడతానని చెబుతున్నారు. అలాగే యాభై వేల ఎకరాలు తొలి విడత సేకరించిన భూమిని ఎవరెవరికిచ్చారో లెక్కలు చెప్పాలంటూ ఏబీ వెంకటేశ్వరరావు మీడియా ద్వారా నిలదీస్తున్నారు. ఇది కూడా చంద్రబాబుకు ఇబ్బందికరమే. ఇక మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్య నాయుడు ఇటీవల మెడికల్ కళాశాలల ప్రయివేటీకరణను తప్పుపట్టేలా మాట్లాడటం కూడా బాబు సర్కార్ ను ట్రబుల్ లోకి నెట్టింది. విద్య, వైద్యం మాత్రం ఉచితంగా పేదలకు అందించాలని, మిగిలిన పథకాలను రద్దు చేయాలంటూ వెంకయ్య నాయుడు చేసిన వ్యాఖ్యలు జగన్ తో పాటు చంద్రబాబుకు కూడా తగిలినప్పటికీ ఎక్కువ డ్యామేజీ చంద్రబాబుకే నంటున్నారు. అలా ఈ ముగ్గురు చేస్తున్న వ్యాఖ్యలు చంద్రబాబుకు ఇబ్బందులు తెచ్చిపెడుతున్నాయి

# యూపీలో ఎస్ ఐ ఆర్ టెన్షన్

న్యూఢిల్లీ, జనవరి 12, ఉత్తరప్రదేశ్‌లో ఎన్నికల సంఘం జనవరి 6న ఓటర్ల జాబితా ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్ తర్వాత ముసాయిదాను విడుదల చేసింది. ఈ ప్రక్రియలో దాదాపు 3 కోట్ల ఓటర్లను తొలగించారు. గతంలో154.4 మిలియన్ల ఉండగా.. ముసాయిదా జాబితాలో సుమారు 125.5 మిలియన్ల ఓటర్ల పేర్లు ఉన్నాయి, 2.9 కోట్ల పేర్లను తొలగించినట్లు ఉత్తరప్రదేశ్ ముఖ్య ఎన్నికల అధికారి నవదీప్ రిన్వా తెలిపారు. ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ద్వారా మొత్తం ఓట్లలో దాదాపు 18.7 శాతం తొలగించగా.. తమిళనాడు (15%), గుజరాత్ (14.5%) కంటే అధికం. ఈ తొలగింపులకు మరణం, శాశ్వత వలస, పలుచోట్ల నమోదు మూడు కారణాలు ఉన్నాయని తెలిపారు.ముసాయిదా తుది జాబితా కాదని ఈసీ స్పష్టం చేసింది. తమ పేర్లు లేని ఓటర్లు, క్లెయిమ్‌లు, అభ్యంతరాల స్వీకరణకు ఫిబ్రవరి 6 వరకు అవకాశం ఉంది. ప్రధాన పట్టణ కేంద్రాలలో అత్యధిక తొలగింపులు.. లక్నో అత్యధికంగా 30.05 శాతం ఓట్లను తొలగించారు. గతంలో 3.99 మిలియన్ల నమోదిత ఓటర్లు ఉండగా, ముసాయిదా జాబితాలో 2.79 మిలియన్లు ఉన్నారు,ఓటర్ల జాబితా ప్రత్యే?క సవరణ ద్వారా భారీ మొత్తంలో ఓటర్ల తొలగింపుపై ప్రతిపక్ష సమాజ్‌వాద్ పార్టీ, కాంగ్రెస్‌లతో పాటు అధికార బీజేపీ కూడా ఆందోళన వ్యక్తం చేయడం గమనార్హం. యూపీ కాంగ్రెస్ చీఫ్ అజయ్ రాయ్ మాట్లాడుతూ.. ాఎఖీ ప్రక్రియ గందరగోళ వాతావరణాన్ని సృష్టించిందని ఆరోపించారు. దాదాపు 2.9 కోట్ల ఓటర్ల తొలగించడంపై ఖచ్చితంగా దర్యాప్తు జరగాలని, 11.3 మిలియన్ల ఫారాలు తిరిగి రాలేదని చెప్పడం ఒక లోతైన కుట్ర, దానిని దర్యాప్తు చేసి చర్య తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్, బీజేపీ నాయకులు జాబితాలపై ఆందోళనలను వ్యక్తం చేశారు. భారీ సంఖ్యలో పార్టీ మద్దతుదారుల పేర్లు కనిపించకుండా పోయే అవకాశం ఉందని యోగి అన్నారు. ముఖ్యంగా పట్టణ కేంద్రాలలో భారీగా తొలగింపులు ఆందోళనకు గురిచేస్తోందని, నగరాలలో బీజేపీకి ఉన్న ఓటు బ్యాంకు బలహీనపడతుందని భయాలున్నాయని ఆ పార్టీ అన్నారు.ఈ ఆందోళన ముఖ్యంగా ఢిల్లీ, పరిసర నగరాల్లోని పట్టణ ప్రాంతాలలో ఎక్కువగా ఉంది. ఈ ప్రాంతాలకు పెద్ద సంఖ్యలో ఇతర రాష్ట్రాల నుంచి వలస వచ్చినవారే ఉన్నారు. వీళ్లంతా తమ స్వస్థలాలలో ఓటర్లుగా నమోదు చేసుకోవడానికి ఇష్టపడతారు. సవరణ తర్వాత 1.77 లక్షల పోలింగ్ బూత్‌లు ఉన్నాయని సీనియర్ బీజేపీ నాయకుడు తెలిపారు. ఆయన మాట్లాడుతూ.. 'ప్రతి బూత్‌కు 200 మంది ఓటర్లు చొప్పున 3.5 కోట్లకు పైగా నిజమైన ఓటర్లను నమోదు చేయించాలని పార్టీ నాయకులకు ఆదేశాలు వచ్చాయి. యువ ఓటర్ల వద్ద సరైన పత్రాలు లేకపోవడం లేదా ఓటర్ల జాబితాలోని లోపాల కారణంగా జాబితా నుంచి తొలగించినవారిని చేర్పించేందుకు ప్రయత్నిస్తున్నాం' అన్నారు. ప్రస్తుతం యూపీలో సుమారు 15.5 కోట్ల మంది అర్హత కలిగిన ఓటర్లు ఉంటారనే అంచనా ప్రకారం ఈ లక్ష్యాన్ని నిర్దేశించినట్లు ఆ నాయకుడు తెలిపారు.ఓటర్ల జాబితాలో చేర్పులు, తొలగింపులపై అభ్యంతరాలను జనవరి 6 నుంచి ఫిబ్రవరి 6 వరకు స్వీకరిస్తామని, తుది ఓటర్ల జాబితాను మార్చి 6న ప్రచురిస్తామని ఎన్నికల సంఘం పేర్కొంది.

# గులాబీ బాటలోనే కాంగ్రెస్

హైదరాబాద్, జనవరి 12, రేవంత్ రెడ్డి.. కాంగ్రెస్ పార్టీని మొత్తం హైజాక్ చేశాడు. సచివాలయం నుంచి మీడియా సంస్థలకు లీక్స్ ఇస్తున్నాడు. తన అనుకూల మీడియా సంస్థల్లో కథనాలను ప్రసారం చేయిస్తున్నాడు. మంత్రులను ఇబ్బంది పెడుతున్నాడు. వారిని వేధిస్తున్నాడు. కోమటిరెడ్డి వెంకటరెడ్డిని ఆ పోస్ట్ నుంచి పక్కన పెట్టడానికి రకరకాల స్టోరీలను టెలికాస్ట్ చేయించాడు. అదే మా కెసిఆర్ అయితే స్మిత సబర్వాల్ మీద ఔట్ లుక్ అనే మ్యాగజిన్ స్టోరీ పబ్లిష్ చేస్తే.. సర్కార్ సొమ్ముతో కోర్టులో కేసు వేయించాడు తెలుసా.. ఇదిగో ఇలా సాగుతోంది గులాబీ పార్టీ ప్రచారం.వాస్తవానికి స్మితా సబర్వాల్ మీద రాసిన స్టోరీ కి, తెలంగాణ ప్రజలకు ఏం సంబంధం? తెలంగాణ ప్రజలు చెల్లించిన పన్ను ను కోర్టు ఫీజుగా చెల్లించడానికి కెసిఆర్ ఎవరు? ముఖ్యమంత్రి అనంతమాత్రాన తనకి ఇష్టమైన అధికారులకు కోర్టు ఫీజులు చెల్లిస్తారా? ఇదే విషయంపై నాడు హైకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది కదా.. ఆ విషయం గులాబీ పార్టీ పెద్దలకు తెలియదా? ఈరోజు ఇన్ని సుద్దులు చెబుతున్న గులాబీ పార్టీ.. నాడు మంత్రిగా ఉన్న రాజయ్య విషయంలో, రాజేంద్ర విషయంలో చేసింది ఏంటి? అని కాంగ్రెస్ నాయకులు ప్రశ్నిస్తున్నారు.రాజయ్య మంత్రిగా ఉన్నప్పుడు నమస్తే తెలంగాణలో అంబులెన్స్ లో కొనుగోలులో కుంభకోణం అంటూ స్టోరీ రాసింది. ఆ తర్వాత రాజయ్యను మంత్రి పదవి నుంచి బర్తరఫ్ చేసింది. దానికంటే ముందు రాజయ్య మీద గులాబీ పార్టీ అడ్డగోలు నెగిటివ్ ప్రచారం చేసింది. నాడు రాజయ్య తొలగింపు వెనక అంబులెన్సుల కుంభకోణం కాదని, అసలు విషయం వేరే ఉందని ఇప్పటికి గులాబీ నేతలే చెబుతుంటారు.గులాబీ పార్టీకి ఓనర్లమని చెప్పినందుకు ఈటల రాజేందర్ మీద గులాబీ పార్టీ కరపత్రం నమస్తే తెలంగాణ ఎంత వ్యతిరేక కథనాలను ప్రసారం చేసిందో అందరికీ తెలుసు. నాడు ముఖ్యమంత్రికి కొంతమంది లేఖలు రాశారని.. ఆ భూములు అధికారులతో సర్వేలు కూడా నిర్వహించారు. ఈటెల రాజేందర్ కబ్జాకోరు అంటూ ముద్రవేశారు. ఆయనను మంత్రి పదవి నుంచి తొలగించారు. చివరికి ఆయన గులాబీ పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి, ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేశారు. భారతీయ జనతా పార్టీలో చేరి హుజురాబాద్ ఎమ్మెల్యేగా గెలిచారు.. వాస్తవానికి నచ్చని వ్యక్తులను బయటికి పంపించడంలో.. వారిపై అడ్డగోలుగా విమర్శలు చేయడంలో గులాబీ పార్టీ, ఆ పార్టీ అధినేత పీ హెచ్ డీ చేశారని కాంగ్రెస్ నేతలు ఆరోపిస్తున్నారు. ఎమ్మెల్సీ రాములు నాయక్ వ్యవహారంలో.. అంతకుముందు జరిగిన పరిణామాలను జాగ్రత్తగా పరిశీలిస్తే ఇవన్నీ బోధపడతాయని కాంగ్రెస్ నేతలు అంటున్నారు.కోమటిరెడ్డి వ్యవహారం అనేది చాలా చిన్న విషయమని.. దానిని భూతద్దంలో పెట్టి చూస్తున్న గులాబీ పార్టీ.. గతంలో తన అధినేత ఏం చేశాడో గుర్తుంచుకోవాలని కాంగ్రెస్ నేతలు హితవు పలుకుతున్నారు. ఏది ఏమైనప్పటికీ ప్రస్తుతం జరుగుతున్న పరిణామాలను తనకు అనుకూలంగా గులాబీ పార్టీ మార్చుకుంటుందని.. మాకు నీతులు చెప్పేటప్పుడు ముందు తన కింది నలుపు చూసుకోవాలని కాంగ్రెస్ నేతలు సూచిస్తున్నారు.

# మున్సిపోల్స్ కు గులాబీ దళం సన్నద్ధం

హైదరాబాద్, జనవరి 12, మున్సిపల్ ఎన్నికలు జరగబోతున్న నేపథ్యంలో పార్టీ గుర్తులతో జరిగే ఎన్నికలను గులాబీ బాస్ కేసీఆర్ ప్రస్తావించడంతో..బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సీరియస్‌గా తీసుకుంటున్నారట. మున్సిపాలిటీ ఎన్నికల్లో మెజార్టీ మున్సిపాలిటీలను కైవసం చేసుకునేలా పక్కా ప్లాన్‌తో ముందుకు వెళ్తున్నారట.వచ్చే నెలలో మున్సిపల్ ఎన్నికలు జరగబోతున్నాయ్. పదవీకాలం ముగిసిన 117 మున్సిపాలిటీలు, 6 కార్పొరేషన్లలో ఎన్నికల నిర్వహణకు రాష్ట్ర ఎన్నికల సంఘం ఏర్పాట్లు చేస్తోంది. అయితే ఈ మధ్యే జరిగిన పంచాయితీ ఎన్నికల్లో అధికార కాంగ్రెస్ పార్టీ మెజార్టీ సర్పంచులను గెలుచుకున్నా..4 వేలకు పైగా స్థానాలను గెలిచి బలమైన పోటీ ఇచ్చామని ప్రతిపక్ష బీఆర్ఎస్ చెబుతూ వస్తోంది.అయినా పంచాయతీ ఎన్నికల ఫలితాలపై గులాబీ బాస్ కేసీఆర్ సంతృప్తి వ్యక్తం చేయలేదని పార్టీ వర్గాలు చెప్తున్నాయ్. కాంగ్రెస్ పార్టీ కంటే ఎక్కువ సర్పంచ్ స్థానాలను గెలిచి ఉండాల్సిందని పార్టీ నేతలతో జరిగిన అంతర్గత సమావేశాల్లో కేసీఆర్ అభిప్రాయపడినట్లు తెలంగాణ భవన్ వర్గాల టాక్. పంచాయితీ ఎన్నికలు కనుక పార్టీ గుర్తుపై జరిగి ఉంటే..బీఆర్ఎస్ సత్తా ఏంటో కాంగ్రెస్ ప్రభుత్వానికి తెలిసేదని కేసీఆర్ అన్నారట.గుర్తు లేకుండా జరిగిన ఎన్నికల్లోనే ప్రజలు అధికార పార్టీకి బుద్ధి చెప్పారని కేసీఆర్ ఇంటర్నల్ మీటింగ్‌లో కామెంట్ చేశారట. పార్టీ గుర్తులతో ఎన్నికలు జరిగి ఉంటే ఫలితాలు మరోలా ఉండేదని ఓ రకంగా ఛాలెంజ్ చేసిన కేసీఆర్..ఇప్పుడు పార్టీ గుర్తులతో జరుగబోతున్న మున్సిపల్ ఎన్నికలపై స్పెషల్ కాన్సన్‌ట్రేషన్ పెట్టారట.మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్‌ను మించి కాకపోయినా ఆ పార్టీతో సరిసమానంగానైనా స్థానాలను గెలవాలన్న పట్టుదలతో ముందుకు వెళ్తోందట బీఆర్ఎస్. కేటీఆర్ మున్సిపల్ ఎన్నికలపై సీరియస్‌గా దృష్టి పెట్టారట. అందుకే ఉమ్మడి జిల్లాల వారిగా సమీక్షా సమావేశాలు నిర్వహిస్తూ పార్టీ నేతలకు మున్సిపల్ ఎన్నికలపై దిశానిర్దేశం చేస్తున్నారట.మున్సిపల్ ఎన్నికల షెడ్యూల్ వచ్చాక బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ కూడా పార్టీ ముఖ్య నేతలతో కీలక సమావేశం నిర్వహిస్తారని తెలంగాణ భవన్ వర్గాలు చెబుతున్నాయి. పార్టీ గుర్తులతో ఎన్నికలు జరిగితే సత్తా చాటేవాళ్లమన్న తమ అధినేత నమ్మకాన్ని నిలబెట్టేలా మున్సిపల్ ఎన్నికల్లో గౌరవప్రదమైన స్థానాలను గెలుచుకునేలా కేటీఆర్ గ్రౌండ్ వర్క్ స్టార్ట్ చేశారట.రెండేళ్ల కాంగ్రెస్ పాలనపై తెలంగాణ ప్రజలు తీవ్ర అసంతృప్తితో ఉన్నారని, రేవంత్ రెడ్డి సర్కార్‌పై ఆగ్రహంగా ఉన్నారని బీఆర్ఎస్ భావిస్తోందట. మరి మున్సిపల్ ఎన్నికల్లో అధికార కాంగ్రెస్ వర్సెస్ ప్రతిపక్ష బీఆర్ఎస్ పోటీలో ఎవరిది పైచేయి అవుతుందో.? కారు పార్టీ ఎక్స్‌పెక్టేషన్స్‌ను రీచ్ అవుతుందో లేదో చూడాలి మరి.

# గులాబీ చిక్కుముళ్లు..

## కవిత తప్పేంత? కేటీఆర్ చేసిన ద్రోహం ఏంటి?

హైదరాబాద్, జనవరి 12, రాజకీయాలలో ముఖ్యంగా కుటుంబాలు నడిపే పార్టీలలో అంతర్గతంగా కుమ్ములాటలు చోటు చేసుకోవడం మనదేశంలో కొత్తేమీ కాదు. గతంలో కాంగ్రెస్ పార్టీ లో సంజయ్ గాంధీ వ్యవహార శైలి ఈ దేశ ప్రజలకు సుపరిచితమే. తమిళనాడులో డీఎంకే, ఉత్తర్ ప్రదేశ్ లో సమాజ్ వాదీ పార్టీ, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో తెలుగుదేశం పార్టీ.. ఇలా చెప్పుకుంటూ పోతే ఎన్నో ఉదాహరణలు.. అంతిమంగా అధికారం కోసం, అలవిమాలిన సంపాదన కోసం జరిగే పోరాటాలు ప్రాంతీయ కుటుంబ పార్టీల అసలు బాగోతాన్ని బయటపెడతాయి. ఇప్పుడు ఈ జాబితాలోకి భారత రాష్ట్ర సమితి కూడా చేరింది.2014లో అధికారంలోకి వచ్చిన భారత రాష్ట్ర సమితి.. తెలంగాణలో వ్యవస్థలను ఎంత నాశనం చేయాలో అంత చేసింది. ప్రత్యర్థి పార్టీల ఎమ్మెల్యేలను అడ్డగోలుగా కొనేసింది. ప్రతిపక్షం అనేది లేకుండా చూసుకుంది. కాళేశ్వరం నుంచి మొదలు పెడితే గొర్రెల పంపిణీ వరకు ఇలా ప్రతి పథకంలోనూ అవినీతి జరిగిందని, అక్రమాలు చోటు చేసుకున్నాయని ఆరోపణలు వినిపించాయి. వాస్తవానికి ఇటువంటి కుంభకోణాలు పార్టీకి డ్యామేజ్ చేయడం ఒక ఎత్తు అయితే.. పార్టీలో అంతర్గత కుమ్ములాటలు కలిగించే డ్యామేజ్ మరొక ఎత్తు.వాస్తవానికి గులాబీ పార్టీలో ఈ స్థాయిలో అంతర్గతంగా కుమ్ములాటలు జరుగుతాయని ఎవరూ ఊహించలేదు. సాక్షాత్తు కెసిఆర్ కుమార్తె వ్యతిరేక స్వరాన్ని వినిపిస్తారని.. తన తండ్రి పరిపాలనను ఉదాహరణలతో వివరిస్తూ విమర్శిస్తారని ఎవరూ అంచనా వేయలేదు. కాళేశ్వరం ప్రయోజనం నెరవేరలేదని, పాలమూరు రంగారెడ్డి పథకాన్ని పండబెట్టారని, సామాజిక తెలంగాణ సహకారం కాలేదని ఇలా ప్రతి విషయంలోనూ కవిత విమర్శలు చేసుకుంటూ పోయారు. కొన్ని సందర్భాలలో లెక్కలతో సహా వివరించారు. ఒక రకంగా ఈ పనిని కాంగ్రెస్ చేయాల్సి ఉండేది. ఒక రకంగా బలమైన స్వరాన్ని వినిపించే ప్రయత్నం చేశారు కవిత.కవిత చేస్తున్న ఆరోపణల్లో నిజం లేకపోలేదు. కానీ 10 సంవత్సరాల కాలంలో అధికారంలో ఉన్నప్పుడు ఆమె ఏం చేశారు అనేది ఇక్కడ అసలైన ప్రశ్న. భారత రాష్ట్ర సమితి ఏర్పాటును వ్యతిరేకించానని చెప్పిన ఆమె.. పార్టీ ప్రారంభత్సవానికి ఢిల్లీ ఎందుకు వెళ్లినట్టు? 10 సంవత్సరాల కాలంలో తెలంగాణలో విధ్వంసం జరిగిందని చెబుతున్న ఆమె.. గతంలో బంగారు తెలంగాణ సాకారం అయిందని ఎందుకు చెబుతున్నట్టు.. లిక్కర్ కేసులో అడ్డంగా ఇరుక్కుపోయారు కాబట్టి.. కేసుల నుంచి తప్పించుకోవాలంటే ఆమె కెసిఆర్ కు వ్యతిరేకంగా వ్యవహరించాలి కాబట్టి.. అలానే చేస్తున్నారని గులాబీ పార్టీ నాయకులు ఆరోపిస్తున్నారు. కాంగ్రెస్, బిజెపి రాజకీయాల లక్ష్యాలకు అనుగుణంగా ఆమె నడుచుకుంటున్నారని గులాబీ నేతలు మండిపడుతున్నారు.వాస్తవానికి తన పార్టీలో ఉన్నప్పుడు ప్రాధాన్యం దక్కలేదని పదేపదే ఆరోపిస్తున్న కవిత.. ఒకసారి ఎంపీ ఎలా అయ్యారు? మరోసారి ఎమ్మెల్సీ ఎలా అయ్యారు? సింగరేణిలో అధ్యక్షురాలిగా ఎలా ఉన్నారు? ఇలా చెప్పుకుంటూ పోతే చాలానే ఉన్నాయని గులాబి పార్టీ నేతలు అంటున్నారు. అధికారం దూరంగానే కెసిఆర్ కు వ్యతిరేకంగా మాట్లాడటం సమంజసం కాదని ఆమెకు గుర్తుచేస్తున్నారు. మరోవైపు జాగృతి నేతలు స్పందిస్తున్న తీరు వేరే విధంగా ఉంది. కేటీఆర్ కూడా ఆమెకు ద్రోహం చేశారని.. కనీసం ఒక పని కూడా చేసుకునే అవకాశం కల్పించలేదని.. ఆమె భర్త ఫోన్ కూడా టాప్ చేశారని.. అలాంటప్పుడు ఆమె పార్టీలో ఎలా ఉంటారంటూ జాగృతి నేతలు చెబుతున్నారు. గడిచిన 10 సంవత్సరాల కాలంలో చేపట్టిన సాగునీటి ప్రాజెక్టుల పనుల్లో హరీష్ రావు అడ్డగోలుగా దోపిడీకి పాల్పడ్డారని.. అందువల్లే కవిత ఆయన టార్గెట్ చేస్తూ ఆరోపణలు చేస్తున్నారని జాగృతి నేతలు చెబుతున్నారు.. కవిత రాజకీయ ఎదుగుదలను తట్టుకోలేక ఆమెకు అడుగడుగునా అడ్డు పుల్లలు వేస్తున్నారని.. అందువల్లే కవిత ఈ స్థాయిలో స్పందిస్తున్నారని జాగృతి నేతలు అంటున్నారు.కవితకు, కెసిఆర్ కు మధ్యలో గ్యాప్ రావడానికి ప్రధాన కారణం హరీష్, సంతోష్ రావు అని జాగృతి నేతలు చెబుతున్నారు. అందువల్లే ఆమె ఆధారాలతో సహా విమర్శలు చేస్తున్నారని.. ఇందులో వ్యక్తిగత లక్ష్యాలు అంటూ ఏమీ లేవని జాగృతి నేతలు చెబుతున్నారు. ఏది ఏమైనప్పటికీ అంతపురంలో జరిగే కుమ్ములాటలు రాజ్యానికి అసలు మంచివి కావు. ఇప్పుడు భారత రాష్ట్ర సమితిలో చోటు చేసుకుంటున్న పరిణామాలు కూడా ఆ పార్టీకి ఏమాత్రం శ్రేయస్కరం కాదు. ఇప్పటికే పార్లమెంటు ఎన్నికల్లో 0 ఫలితాలు వచ్చాయి. కంటోన్మెంట్, జూబ్లీహిల్స్ నియోజకవర్గాలలో అధికార పార్టీకి సానుకూలమైన ఫలితాలు వచ్చాయి. స్థానిక ఎన్నికల్లో చెప్పుకోదగ్గ స్థానాలు కూడా గులాబీ పార్టీకి రాలేదు. అలాంటప్పుడు ఈ అంతర్గత కుమ్ములాటను ఏ స్థాయిలో కేసీఆర్ పరిష్కరిస్తారో చూడాల్సి ఉంది.

# రెచ్చిపోతున్న సైబర్ నేరగాళ్లు

హైదరాబాద్, జనవరి 12, సైబర్ నేరగాళ్లు రెచ్చిపోతున్నారు. చదువు రాని వారిని, అమాయకులనే కాదు.. బాగా చదువుకున్న వారిని కూడా ఇట్టే మోసం చేస్తున్నారు. ఏ మాత్రం డౌట్ రాకుండా పని కానిస్తున్నారు. మాయ మాటలతో నమ్మించి కోట్ల రూపాయలు కొట్టేస్తున్నారు. తాజాగా మాజీ ఐపీఎస్ అధికారి భార్యకే సైబర్ నేరగాళ్లు టోకరా వేశారు. ఏకంగా 2 కోట్ల రూపాయలు కొట్టేశారు. సైబర్ క్రిమినల్స్ చేతిలో మాజీ ఐపీఎస్ భార్య మోసపోయిన వైనం హైదరాబాద్ లో వెలుగుచూసింది.ఇది ఇన్వెస్ట్ మెంట్ ఫ్రాడ్ కేసు. మాజీ ఐపీఎస్ అధికారి భార్య రూ.2.58 కోట్లు మోసపోయింది. స్టాక్ మార్కెట్ ట్రేడింగ్ చిట్కాలు ఇస్తామని వాట్సాప్ నుంచి ఆమెకు సందేశం వచ్చింది. అయితే, దాని గురించి ఆమెకు అవగాహన లేదు. దాంతో ఆమె తన భర్తను వాట్సాప్ గ్రూప్ లో యాడ్ చేయించింది. ఇక సైబర్ నేరగాళ్లు తమ పని మొదలు పెట్టారు. 500 శాతం లాభాలు వస్తాయని ఆమెకు మాయమాటలు చెప్పి నమ్మించారు. ఒక లింక్ పంపిన సైబర్ మోసగాళ్లు.. సెబీ సర్టిఫైడ్ వెబ్‌సైట్ అని ఆమెను నమ్మించారు. వాట్సాప్ లో సెబీ నకిలీ సర్టిఫికెట్లు కూడా పంపారు. అది చూసి ఆమె పూర్తిగా నమ్మేసింది. 500శాతం లాభాలు అనగానే టెంప్ట్ అయ్యింది.ఆ తర్వాత డబ్బులు ఇన్వెస్ట్ మెంట్ చేయడం ప్రారంభించింది. అలా డిసెంబర్ 24 నుంచి ఈ నెల 5 వరకు 19 లావాదేవీలు చేసింది. మొత్తం 2.58 కోట్లు పంపింది. ఆ తర్వాత డబ్బులు పంపడం ఆపేసింది. అయితే, మరింత డబ్బు పెట్టుబడి పెట్టాలని సైబర్ క్రిమినల్స్ ఆమెపై ఒత్తిడి పెంచారు. ఇన్వెస్ట్‌మెంట్ చేయకపోతే ఇప్పటివరకు పెట్టిన డబ్బు పోతుందని భయపెట్టారు. దాంతో తాను మోసపోయానని గ్రహించిన బాధితురాలు లబోదిబోమంది. హైదరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు చేసింది. కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు జరుపుతున్నారు.సైబర్ క్రైమ్స్ గురించి పోలీసులు నిత్యం అవగాహన కల్పిస్తూనే ఉన్నారు. లాభాల పేరుతో జరిగే మోసాల గురించి హెచ్చరికలు చేస్తూనే ఉన్నారు. ఇలాంటి మాయ మాటలు నమ్మి మోసపోవద్దని చెబుతూనే ఉన్నారు. అయినా ఇంకా కొందరిలో మార్పు రావడం లేదు. అత్యాశతో, అమాయకత్వంతో అడ్డంగా మోసపోతున్నారు. కష్టపడి సంపాదించిన డబ్బును పోగొట్టుకుంటున్నారు.

## సినిమా మంత్రికి తెలియకుండా.. జీవోలా?

హైదరాబాద్, జనవరి 12, తెలంగాణలో ప్రస్తుతం థియేటర్ల కంటే సెక్రటేరియట్ లోనే పెద్ద సస్పెన్స్ థ్రిల్లర్ సినిమా నడుస్తోందని విపక్షాలు విమర్శిస్తున్నాయి. రాష్ట్రంలో అసలు ప్రభుత్వం ఉందా, ఉంటే అది ఎవరి కంట్రోల్‌లో ఉందనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ముఖ్యంగా సినిమా టికెట్ల ధరల పెంపు విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలు, సంబంధిత సినిమాటోగ్రఫీ శాఖా మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి వ్యాఖ్యలు గందరగోళానికి దారితీస్తున్నాయి.తెలంగాణ సినిమాటోగ్రఫీ మంత్రిగా ఉన్న కోమటిరెడ్డి వెంకటరెడ్డి.. టికెట్ల పెంపు జీవోల గురించి తనకు తెలియదని, తన దగ్గరకు ఫైల్ రాలేదని చెప్పడం హాట్ టాపిక్ అవుతోంది. ఒక కేబినెట్ మంత్రికి తెలియకుండానే ఆయన శాఖలో ఇంత పెద్ద నిర్ణయం ఎలా జరిగిందని బిఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీష్ రావు ప్రశ్నించారు. హోం శాఖ నుండి నేరుగా జీవోలు వస్తుంటే, అసలు ఈ ప్రభుత్వాన్ని నడిపిస్తున్న రాజ్యాంగేతర శక్తి ఎవరని నిలదీశారు.గతంలో అసెంబ్లీ సాక్షిగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. తాను సీట్లో ఉన్నంత కాలం టికెట్ల రేట్ల పెంపు, బెనిఫిట్ షోలు ఉండవని ప్రగల్భాలు పలికారని, కానీ ఇప్పుడు రాత్రికి రాత్రే జీవోలు ఎలా విడుదలవుతున్నాయని హరీష్ రావు ప్రశ్నించారు. ఇప్పటికే మూడు సినిమాలకు అడ్డగోలుగా రేట్లు పెంచారని, ఇది ప్రజలను తప్పుదోవ పట్టించడమేనని విమర్శించారు.సినిమా పరిశ్రమను తెలంగాణ ప్రభుత్వం తన రాజకీయ కక్షలకు వేదికగా మార్చుకుందని బిఆర్ఎస్ ఆరోపించింది. "వచ్చేది కేసీఆర్ ప్రభుత్వమే" అన్నందుకు ఒక హీరో సినిమాపై కక్ష గట్టడం, పేరు మర్చిపోయినందుకు మరో హీరోను జైలుకు పంపడం వంటి చర్యలు పాలకుడికి తగవని హరీష్ రావు హితవు పలికారు. నచ్చిన వారికి రూ. 600 టికెట్ రేటుకు పర్మిషన్ ఇస్తూ, ఇతరులకు వివక్ష చూపుతున్నారని విమర్శించింది. ఇటీవల ప్రభాస్ లేటెస్ట్ మూవీ రాజా సాబ్ విషయంలోనూ పాలిటిక్స్ జరిగాయని, డార్లింగ్ ఫ్యాన్స్ ఆరోపిస్తున్నారు. టికెట్ రేట్లపై సకాలంలో నిర్ణయం జరగలేదన్న విమర్శలున్నాయి.గత పదేళ్లలో కేసీఆర్ హయాంలో సినిమా పరిశ్రమను కంటికి రెప్పలా కాపాడుకున్నామని, అందుకే తెలుగు సినిమా ఆస్కార్ స్థాయికి ఎదిగిందని ఈ సందర్భంగా హరీష్ రావు గుర్తు చేశారు. ప్రస్తుతం జరుగుతున్న కమిషన్ల దందాపై రాష్ట్ర గవర్నర్ దృష్టి సారించాలని, సంబంధిత శాఖ మంత్రి కోమటిరెడ్డికి తెలియకుండా విడుదలవుతున్న జీవోలపై సమగ్ర విచారణ జరపాలని బిఆర్ఎస్ తరఫున డిమాండ్ చేశారు.

# బాధితులకు సత్వర న్యాయం చేకూర్చాలి.

## అట్రాసిటీ కేసులు త్వరితగతిన పరిష్కరించాలి.
## జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యుడు వద్దేపల్లి రామ్ చందర్.
## రాజన్న సిరిసిల్ల ఇన్చార్జి జిల్లా కలెక్టర్ గరీమ అగ్రవాల్, ఎస్పీ మహేష్ బి గీతే, అధికారులతో సమీక్ష.
## భీమేశ్వర, బద్ది పోచమ్మ ఆలయాలలో పూజలు.



**వేములవాడ టౌన్, (ప్రజాబలం),** ఎస్సీ అట్రాసిటీ కేసుల్లో బాధితులకు సత్వర న్యాయం చేకూర్చాలని జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యుడు వద్దేపల్లి రామ్ చందర్ ఆదేశించారు. జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యుడు వద్దేపల్లి రామచందర్ వేములవాడ పట్టణానికి సోమవారం రోజున రాగా, రాజన్న సిరిసిల్ల జిల్లా ఇన్చార్జి కలెక్టర్ గరీమ అగ్రవాల్, జిల్లా ఎస్పీ మహేష్ బి గీతే, వేములవాడ ఏ ఎస్ పి రిత్విక్ సాయి పుష్పగుచ్చం అందజేసి ఘన స్వాగతం పలికారుఈ సందర్భంగా భీమేశ్వర ఆలయ సమీపంలోని అతిధి గృహములో ఇన్చార్జి కలెక్టర్ గరీమ అగ్రవాల్, ఎస్పి మహేష్ బి గీతే, ఏ ఎస్ పి రిత్విక్ సాయి, ఎస్సీ సంక్షేమ శాఖ అధికారులతో జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యుడు వద్దేపల్లి రామ్ చందర్ వివిధ పథకాలు, అట్రాసిటీ కేసులు తదితర అంశాలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యుడు వద్దేపల్లి రామచందర్ మాట్లాడుతూ ఎస్సీ అట్రాసిటీ కేసులలో ఎంక్వయిరీ వేగంగా పూర్తి చేసి చార్జ్ సీట్ వేస్తే బాధితులకు న్యాయంతో పాటు ప్రభుత్వ నిబంధన ప్రకారం పరిహారం అందుతుందన్నారు. ఆ దిశగా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో ఎస్సీ పథకాల ప్రయోజనాలు అందిపుచ్చుకునేలాగా అవగాహన కల్పించాలని సూచించారు. వారి సమస్యలను జిల్లా యంత్రాంగానికి తెలియజేసేలా చూడాలని ఆదేశించారు. జిల్లాలోని ఎస్సీ సంక్షేమ హాస్టల్లో ఎంతమంది విద్యార్థులు చదువుతున్నారు, మెనూ, అంబేద్కర్ ఓవర్సీస్ విదేశీ విద్యానిధి, కులాంతర వివాహాలకు ప్రోత్సాహకంపై ఆరా తీశారు. కులాంతర వివాహాలకు ఇటీవల ఇద్దరికీ రెండు లక్షల 50 వేల రూపాయల ఫిక్స్ బాండ్లు అందజేశామని, అంబేద్కర్ ఓవర్సీస్ విదేశీ విద్య నిధి కింద 8 మంది





విద్యార్థులకు ఒక్కొక్కరికి 20 లక్షల రూపాయల చొప్పున మొత్తం ఒక కోటి 80 లక్షల రూపాయలు లబ్ధిదారులకు అందించమని జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యుడు జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యుడు దృష్టికి తీసుకెళ్లారు. అన్ని ఎస్సీ సంక్షేమ రెసిడెన్షియల్ విద్యాలయాలలో ప్రభుత్వ మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం పెడుతున్నామని, కాస్మోటిక్ చార్జెస్, యూనిఫామ్, బుక్స్ అందిస్తున్నామని ఇన్చార్జి కలెక్టర్ గరిమా అగ్రవాల్ పేర్కొన్నారు. భీమేశ్వర ఆలయంలో ప్రత్యేక పూజలు. జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యుడు వద్దేపల్లి రామ్ చందర్ భీమేశ్వర ఆలయానికి చేరుకోగా, ఆలయ అర్చకులు స్వస్తితో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా స్వామివారికి రామ్ చందర్ ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆయనకు ఆలయ అర్చకులు ఆశీర్వచనం అందజేసి, స్వామి వారి తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం బద్దిపోచమ్మ అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో రమాదేవి, ఏ ఎస్ పి రిత్విక్ సాయి, వేములవాడ ఆర్డీవో రాధాబాయి, వేములవాడ అర్బన్ తాసిల్దార్ విజయప్రకాష్ రావు, ఇన్చార్జి ఎస్సీ సంక్షేమ అధికారి రవీందర్ రెడ్డి, ఏ ఎస్

# ఈనెల 21వ తేదీన రాజన్న కోడెల పంపిణీ.

## రాజన్న సిరిసిల్ల జిల్లా ఇన్చార్జి కలెక్టర్ గరీమ అగ్రవాల్.



**వేములవాడ టౌన్, (ప్రజాబలం),** దక్షిణ కాశీగా ప్రసిద్ధి పొందిన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానానికి సంబంధించిన వేములవాడ పట్టణంలోని తిప్పాపూర్ లోని గోశాలలో కోడెలను జనవరి నెల 21వ తేదీన రైతులకు ఉచితంగా పంపిణీ చేయనున్నట్లు రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ ఒక ప్రకటనలో తెలిపారు. తిప్పాపూర్ గోశాలలోని 300 కోడెలను పంపిణీ చేయనున్నట్లు పేర్కొన్నారు. సిరిసిల్ల జిల్లాతో పాటు ఉమ్మడి కరీంనగర్ జిల్లా పరిసర జిల్లాల రైతులు అర్హులని స్పష్టం చేశారు. కోడెల కోసం 1.5 నుంచి 5 ఎకరాల వరకు వ్యవసాయ భూమి ఉన్న సన్నకారు, చిన్న కారు రైతులు అర్హులని, రైతులు వెబ్సైట్లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. అర్హులైన రైతులు పట్టాదారు పాసుబుక్, ఆధార్ కార్డు మొదలకు సంబంధిత ధ్రువపత్రాలతో దేవస్థానం వెబ్సైట్లో తమ వివరాలను నమోదు చేసుకోవాలని పేర్కొన్నారు. ఆన్లైన్లో దరఖాస్తు చేసుకున్న రైతులు దానికి సంబంధించిన పత్రాలతో ఈ నెల 21వ తేదీన (బుధవారం) ఉదయం 09.00 గంటలలోగా వేములవాడ పరిధిలోని తిప్పాపూర్ గోశాలకు ఆధార్, పట్టాదార్ పాస్ పుస్తకం తో రావాలని తెలిపారు. అర్హులైన రైతులకు మాత్రమే జియో టాకింగ్ కలిగి ఉన్న కోడెలను పంపిణీ చేయనున్నట్లు స్పష్టం చేశారు.జియో ట్యాగింగ్ ఉన్న కోడెలు , వెబ్సైట్లో రైతుల వివరాలు నమోదు చేయడంతో జీవాలు పక్కదారి పట్టే అవకాశం ఉండదని, భవిష్యత్తులో వాటి సంరక్షణను పరిశీలించవచ్చని స్పష్టం చేశారు. కోడెలను తీసుకువెళ్లే రైతులు వాటి సంరక్షణ బాధ్యతను సక్రమంగా, పక్కాగా చూసుకోవాలని, వ్యవసాయ అవసరాలకే వినియోగించాలని సూచించారు. పక్కదారి పట్టినట్లు తమ దృష్టికి వస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఇన్చార్జి కలెక్టర్ గరీమా అగ్రవాల్ స్పష్టం చేశారు.

# విజయవాడ హైవేపై భారీగా ట్రాఫిక్.

నల్గొండ, జనవరి 12, హైదరాబాద్ నుండి ఏపీకి వెళ్లే ప్రయాణికులతో సంక్రాంతి పండుగ వేళ హైదరాబాద్- విజయవాడ జాతీయ రహదారి జనసంద్రంగా మారింది. పంతంగి టోల్ప్లాజా వద్ద ఆదివారం తెల్లవారుజాము నుంచే వాహనాల రద్దీ ఒక్కసారిగా పెరిగింది. ప్రయాణికుల రద్దీని దృష్టిలో ఉంచుకుని, వాహనాలు వేగంగా ముందుకు సాగేలా అధికారులు అదనపు టోల్ బూత్‌లను అందుబాటులోకి తెచ్చారు.శనివారం సాయంత్రం నుంచి ఆదివారం ఉదయం వరకు సుమారు 70 వేల వాహనాలు ఏపీ వైపు వెళ్లాయని పంతంగి టోల్ ప్లాజా సిబ్బంది తెలిపారు. ఆదివారం కావడతో నేడు రద్దీ మరింత పెరిగే అవకాశం ఉండటంతో టోల్ వద్ద అందుకు తగినట్లుగా ఏర్పాట్లు చేశారు. కానీ వాహనాలు ఒకేసారి వేల సంఖ్యలో వస్తుండటంతో టోల్ ప్లాజాల వద్ద వాహనదారులకు చిక్కులు తప్పడం లేదు

ప్రయాణికులకు అసౌకర్యం కలగకుండా అధికారులు పటిష్టమైన చర్యలు చేపట్టారు. ఫాస్టాగ్ స్కాన్ వేగంగా జరిగేలా సాంకేతిక ఏర్పాట్లు చేయడంతో పాటు, పంతంగి, కొర్లపహాడ్, చిల్లకల్లు టోల్‌ప్లాజాల వద్ద అత్యవసర సేవల కోసం అంబులెన్స్, క్రేన్, పెట్రోలింగ్ వాహనాలను సిద్ధంగా ఉంచారు. ఏపీలోని నందిగామ వై-జంక్షన్ వద్ద రోడ్డు విస్తరణ పనులు జరుగుతుండటంతో వాహనాలు నెమ్మదిగా సాగుతున్నాయి. దీనివల్ల ఆ ప్రాంతంలో స్వల్పంగా ట్రాఫిక్ జామ్ ఏర్పడి ప్రయాణికులు కొంత ఇబ్బంది పడుతున్నారు.

సంక్రాంతి సంబరాల వేళ ఉమ్మడి నల్గొండ, ఖమ్మం జిల్లాల్లోని ఆర్టీసీ బస్టాండ్‌లు ప్రయాణికులతో కిక్కిరిసిపోతున్నాయి. పండుగకు మరో రెండు రోజులే సమయం ఉండటంతో, ఆంధ్రప్రదేశ్ ప్రజలు తమ సొంతూళ్లకు చేరుకోవడానికి పెద్ద ఎత్తున తరలివస్తున్నారు. ముఖ్యంగా హైదరాబాద్ నుండి ఖమ్మం మీదుగా ఆంధ్రప్రదేశ్ సరిహద్దు ప్రాంతాలకు వెళ్లే జనం సంఖ్య విపరీతంగా పెరగడంతో ప్రధాన బస్టాండ్లు కిటకిటలాడుతున్నాయి. ప్రయాణికుల రద్దీకి అనుగుణంగా తెలంగాణ ఆర్టీసీ ఖమ్మంతో పాటు ఇతర జిల్లాలకు ప్రత్యేక బస్సులను నడుపుతూ ప్రయాణికులకు ఇబ్బంది కలగకుండా చూస్తోంది.శనివారం నుండి సెలవులు కావడంతో విద్యార్థులు, వారి కుటుంబ సభ్యులు పండుగకు ముందే సిద్ధమయ్యారు. రెండు రోజులుగా హైదరాబాద్- విజయవాడ జాతీయ రహదారిపై వాహనాల రద్దీ భారీగా కనిపిస్తుంది. హైదరాబాద్‌లో జాబ్ చేసే వారితో పాటు స్థిరపడిన ఏపీ వారంతా తమ స్వగ్రామాలకు పయనమవుతున్నారు.

రైళ్లు, బస్సులతో పాటు సొంత వాహనాల్లో సొంతూళ్లకు వెళ్తున్నారు. వ్యక్తిగత వాహనాల్లో సొంతూళ్లకు ఎక్కువ మంది వెళ్తుండటంతో టోల్ ప్లాజాల వద్ద కిలోమీటర్ల మేర వాహనాలు క్యూకడుతున్నాయి.

# అగ్రహారం జేఎన్టీయూ కళాశాలను సందర్శించిన ప్రభుత్వ విప్.



**వేములవాడ టౌన్, (ప్రజాబలం),** సోమవారం రోజున వేములవాడ అర్బన్ మండలం అగ్రహారం లోని జేఎన్టీయూ కళాశాలను వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ సందర్శించారు.ఈ సందర్భంగా జెఎన్టియు వైస్ ఛాన్సలర్ కిషన్ కుమార్ రెడ్డి, రిజిస్టర్ వెంకటేశ్వరరావులతో కలిసి ఆయన కళాశాలలోని తరగతి గదులు, ల్యాబ్ లు , క్యాంటీన్, వంటశాలలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం ఈ కళాశాల ఏర్పాటుకు కేవలం పేపర్లకే పరిమితం చేసి వసతులను విస్మరించిందని, తమ ప్రభుత్వం త్వరలోనే కళాశాలకు శాశ్వత భవనాన్ని మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. విద్యార్థులకు మేనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలని, ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించాలని అధికారులను ఆదేశించారు. అలాగే ఫైనల్ ఇయర్ విద్యార్థులకు ఎస్ (ఏ సి ఈ) అకాడమీ ద్వారా ఉచిత గేట్ కోచింగ్ ఇప్పించేందుకు ఏర్పాటు చేస్తున్నామని, విద్యార్థులు చదువు





పూర్తయ్యాక ఉద్యోగాలతో బయటకు వెళ్లాలన్నదే తమ లక్ష్యం పేర్కొన్నారు. బాలికల హాస్టల్ కోసం ఇప్పటికే 10 కోట్ల రూపాయలు మంజూరు చేశామని, ఆ పనులు వేగంగా జరుగుతున్నాయని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో విద్యావ్యవస్థలో పెనుమార్పులు వస్తున్నాయని, రాష్ట్రంలో స్కిల్ మరియు స్పోర్ట్స్ యూనివర్సిటీలతో పాటు వేములవాడలో 200 కోట్లతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ మంజూరు కావడం శుభపరిణామమని ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు.

# వడ్డెర సంఘం ఖమ్మం నియోజకవర్గ అధ్యక్షులుగా కుంచపు కుమార్ నియామకం



**ఖమ్మం ప్రతినిధి జనవరి 12 (ప్రజాబలం )** వడ్డెర సంక్షేమ సంఘం ఖమ్మం నియోజకవర్గ అధ్యక్షులుగా కుంచపు కుమార్ నియమితులయ్యారు సోమవారం జరిగిన ఆ సంఘం సమావేశంలో ఖమ్మం జిల్లా వడ్డెర సంఘం అధ్యక్షులు బత్తుల వీర బాబు నియామకాన్ని ప్రకటించారు. ఈ సందర్భంగా కుంచపు కుమార్ మాట్లాడుతూ తనను గుర్తించి పదవి అప్పగించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. నియోజకవర్గంలోని వడ్డెరలను కలుపుకుపోయి వారి సంక్షేమానికి కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు బత్తుల వీరబాబు,



సంఘం సీనియర్ సలహాదారులు పల్లపు సోమరాజు సలహాదారులు డేరంగుల బ్రహ్మం, నర్రా ఎల్లయ్య, కుంచపు వెంకటేశ్వర్లు, వేముల దుర్గారావు, సంపంగి మల్లయ్య గొడ్డెండ్ల రాము, పల్లపు నరసింహ తదితరులు పాల్గొన్నారు

# ప్రజా సమస్యలు త్వరగా పరిష్కరించాలి

## మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా రెవెన్యూ అధికారి హరిప్రియ



మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా ప్రతినిధి ప్రజాబలం జనవరి 12:ప్రజావాణిలో స్వీకరించిన దరఖాస్తులను సంబంధిత శాఖల అధికారులకు అందజేస్తూ జాప్యం లేకుండా సత్వరమే అర్జీలను పరిశీలించి పరిష్కరించాలని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా రెవెన్యూ అధికారి హరిప్రియ అధికారులను ఆదేశించారు. సోమవారం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి లా ఆఫీసర్ చంద్రావతితో కలిసి డిఆర్ఓ (71) దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా డిఆర్ఓ మాట్లాడుతూ ఎంతో వ్యయ, ప్రయాసలకోర్చుకొని వారి సమస్యలను పరిష్కరిస్తామనే నమ్మకంతో ప్రజలు మన వద్దకు వస్తారని, వారి నమ్మకాన్ని నిలబెట్టాల్సిన బాధ్యత మనందరి పైన ఉన్నదని అన్నారు. ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని దరఖాస్తుల పరిశీలనలో ఏలాంటి జాప్యం లేకుండా చూడాలని డిఆర్ఓ అన్నారు. వివిధ శాఖలకు సంబంధించి పెండింగ్ లో ఉన్న దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. దరఖాస్తులు ఎక్కువగా పెండింగ్ ఉన్న శాఖల వారు సమస్యల పరిష్కారానికి ప్రత్యేక సిబ్బందిని కేటాయించాలన్నారు. అదేవిధంగా తిరస్కరించే దరఖాస్తుల గురించి తిరస్కరణకు గల కారణాలను తప్పనిసరిగా వివరంగా అర్జీదారులకు తెలియజేయాలని అధికారులకు సూచించారు. స్వీకరించిన దరఖాస్తులపై తీసుకున్న చర్యల వివరాలను ఆన్ లైన్ లో వెంట వెంట నమోదు చేయాలని సంబంధిత అధికారులకు డిఆర్ఓ సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# శివన్నమస్మరణతో మారుమోగిన భీమన్న ఆలయం.

**కోడె మొక్కుల కై బారులు తీరిన భక్తులు.**

**భీమన్న దర్శనానికి సుమారు 5 గంటల సమయం.**

**నెత్తిన బోనాలతో బద్దిపోచమ్మ ఆలయంలో భక్తుల రద్దీ.**



**వేములవాడ టౌన్, (ప్రజాబలం),** దక్షిణ కాశీగా ప్రసిద్ధి పొందిన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి అనుబంధ ఆలయమైన శ్రీ భీమేశ్వర స్వామి ఆలయంలో వరస సెలవుల నేపథ్యంలో మరియు త్వరలో జరిగే మేడారం సమ్మ క్కసారాలమ్మ జాతర నేపథ్యంలో భీమన్న ఆలయానికి భక్తుల రద్దీ విపరీతంగా పెరిగింది. వేకువ జాము నుండే భక్తులు స్వామివారికి తలనీలాలు సమర్పించి, కుటుంబ సమేతంగా పుణ్యస్నానాలు ఆచరించి స్వామివారి దర్శనానికి క్యూలైన్ల ద్వారా వెళ్లడం జరిగింది. కోడె మొక్కులకై భక్తులు బారులు తీరడం కనిపించింది. వరుస సెలవులు నేపథ్యంలో తెలంగాణ రాష్ట్రం నలుమూలల నుండే కాకుండా ఇతర రాష్ట్రాల నుండి సైతం భీమన్న దర్శనానికి భక్తులు తరలి రావడంతో ఆలయ పరిసర ప్రాంతాలు భక్తులతో కిక్కిరిసిపోయినాయి. భీమన్న దర్శనానికి భక్తులకు సుమారుగా ఐదు గంటల సమయం పట్టింది. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకొని ఆలయ అధికారులు తగిన ఏర్పాటు చేయడం జరిగింది. భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవడం జరిగింది. భక్తుల రద్దీని దృష్టిలో పెట్టుకొని ఆదివారం రాత్రి మొత్తం భీమేశ్వరాలయాన్ని తెరిచి ఉంచి భక్తులకు దైవ దర్శనం కల్పించడం జరిగింది. ఆదివారం అర్ధరాత్రి నుండి సోమవారం సాయంత్రం 6 గంటల వరకు శ్రీ భీమేశ్వర స్వామిని సుమారు 80,000 మంది భక్తులు దర్శనం చేసుకున్నట్లు ఆలయ వర్గాలు పేర్కొన్నాయి. భక్తుల రద్దీ అధికంగా ఉన్న తగిన ఏర్పాట్లు చేసినట్టు భక్తుల దర్శనాలు ప్రశాంత వాతావరణంలో కొనసాగుతున్నయని ఆలయ ఈవో రమాదేవి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. భీమన్నను దర్శించుకున్న భక్తులు వెంటనే బద్ధి పోచమ్మ ఆలయంలో అమ్మవారికి బోనాలు సమర్పించి తమ తమ మొక్కులు చెల్లించుకున్నారు. బద్ధి పోచమ్మ ఆలయంలో కూడా భక్తుల రద్దీ విపరీతంగా ఉండడంతో బోనాలు సమర్పించడానికి సుమారుగా మూడు గంటల సమయం పట్టింది. ఆలయ అధికారులు, స్థానిక పోలీసుల సమన్వయంతో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా దైవ దర్శనాలు కల్పించడం జరిగింది.




# నిరుపేదలకు నయవంచన...

**తప్పుడు హామీలు - పచ్చి మోసం**

**2014 వరకు అధికారంలో ఉండి కూడా ప్లాట్ల పొజిషన్ చూపించలేకపోయారు**

**మున్సిపల్ ఎన్నికల్లో ప్లాట్లు ఇస్తామని చెప్పి నిరుపేద ప్రజలను మోసం చేయడానికే ఈ ప్రయత్నం**

**సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్**



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి జనవరి 12(ప్రజాబలం)సంగారెడ్డి జిల్లా** :సంగారెడ్డి/సదాశివపేట పట్టణం సిద్ధాపూర్‌లో అధికారులను పిలిపించుకుని జగ్గారెడ్డి నిరుపేదలకు ఆశ చూపించే ప్రయత్నం చేయడం పచ్చి మోసం,నయవంచన అని సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ తీవ్రంగా విమర్శించారు,సమావేశంలో రెవెన్యూ ఇన్‌స్పెక్టర్లను "అరేయ్" అంటూ సంబోధించడం చూస్తుంటే వారు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలేనా అనే అనుమానం కలుగుతోందని అన్నారు,ఈ వ్యవహారంపై ఉద్యోగ సంఘాలు స్పందించాలని ఆయన డిమాండ్ చేశారు,2012-2013లో ఇచ్చిన ప్లాట్ల సర్టిఫికెట్లకు సంబంధించి 2014 వరకు అధికారంలో ఉండి కూడా ప్లాట్ల పొజిషన్ చూపించలేకపోయారని మండిపడ్డారు,"అప్పటి నుంచి గుడ్డి గుర్రం పండ్లు తోమినారా?" అంటూ వ్యంగ్య వ్యాఖ్యలు చేశారు. అప్పట్లో కేటాయించిన ప్లాట్ల వివరాలు పరిశీలిస్తే ఒక్కదానికి కూడా సరైన అడ్రస్ లేకపోవడంతో అప్పటి అధికారులు వాటిని రద్దు చేశారని తెలిపారు,ఆ తర్వాత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో అదే స్థలంలో ఉర్దూ రెసిడెన్షియల్ పాఠశాలకు 10 ఎకరాలు కేటాయించడంతో పాటు, చిల్డ్రన్ పార్క్,ఇండోర్ స్టేడియం,స్విమ్మింగ్ పూల్‌లకు కూడా స్థలాలు కేటాయించామని చెప్పారు,భూములు కోల్పోయిన వారికి భూసేకరణ నష్టపరిహారం మొత్తాన్ని బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అప్పటి మంత్రి తన్నీరు హరీష్ రావు చెక్కుల రూపంలో అందజేశారని గుర్తు చేశారు,కొండాపూర్ మండలం అలియాబాద్ గ్రామంలో కూడా ఇలాంటి పరిస్థితి ఉందని,అక్కడి బాధితులకు డబుల్ బెడ్‌రూం ఇళ్లను అందించామని తెలిపారు. అలా ఉన్నప్పటికీ అలియాబాద్ గ్రామంలో భూములను తెలంగాణ ఇండస్ట్రియల్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ కారిడార్ కు ఎలా కేటాయించారని ప్రశ్నించారు. పెట్టుబడిదారులు ఇచ్చే ఎంగిలి మెతుకులకు ఆశపడి పేదలకు పంచాల్సిన భూములను పరిశ్రమలకు కట్టబెట్టారని విమర్శించారు,ప్రస్తుత ప్రభుత్వానికి ఇంటి స్థలాల పట్టాలు ఇచ్చే అవకాశం లేదని స్పష్టం చేస్తూ, నిజంగా చిత్తశుద్ధి ఉంటే కలెక్టర్, ఆర్డీఓలను పిలిపించి అర్హులైన నిరుపేదలకు పట్టాలు ఇవ్వాలని సూచించారు. కలెక్టర్ ద్వారా విచారణ జరిపించి అందరికీ స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు,తాను 1995 నుంచి 2000 వరకు మునిసిపల్ చైర్మన్‌గా పనిచేసిన సమయంలో సిద్ధాపూర్ కాలనీలో 830 మంది నిరుపేదలకు పట్టాలు ఇచ్చామని, వారు ఇళ్లు నిర్మించుకుని సంతోషంగా నివసిస్తున్నారని చెప్పారు. తన ఐదేళ్ల పాలనలో చేసిన సేవల కారణంగానే ప్రజలు ప్రతీ ఎన్నికల్లో తమవైపు నిలబడి ఎమ్మెల్యేగా గెలిపించుకున్నారని అన్నారు,అసెంబ్లీ ఎన్నికల్లో అమలుకాని హామీలు ఇచ్చిన రేవంత్ రెడ్డిని ఆదర్శంగా తీసుకుని,మున్సిపల్ ఎన్నికల్లో ప్లాట్లు ఇస్తామని చెప్పి నిరుపేద ప్రజలను మోసం చేయడానికే ఈ ప్రయత్నమని ఆరోపించారు. సదాశివపేట ప్రజలు కాంగ్రెస్ పార్టీని, ఆ పార్టీ నాయకులు ఇచ్చే హామీలను నమ్మరని స్పష్టం చేశారు. రానున్న మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీకి ఓటు వేసి కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెబుతారని ధీమా వ్యక్తం చేశారు,ఇలాంటి నీచ రాజకీయ సంస్క ృతికి దిగజారడం దురదృష్టకరమని, వ్యక్తిగత స్వార్థం కోసం పేద ప్రజలను ప్రలోభాలకు గురిచేయడం తగదని మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ ప్రజల మీదకు వదిలిన అంబోతులా వ్యవహరిస్తున్నారని తీవ్ర వ్యాఖ్యలు చేశారు,గతంలో 1995-2000 మధ్య సంగారెడ్డి మున్సిపల్ చైర్మన్‌గా ఉన్న సమయంలో జరిగిన అవినీతి కారణంగా కమిషనర్‌తో పాటు బిల్ కలెక్టర్ వరకు ఆరుగురు సిబ్బంది జైలుపాలై, రిటైర్మెంట్ తర్వాత కూడా లబ్ధులు అందక వారి కుటుంబాలు అగమైపోయిన విషయాన్ని గుర్తుచేశారు,ప్లాట్ల పంపిణీపై బ్యాన్ ఉందా? ఇవ్వడం సాధ్యమా? అనే అంశాలపై కలెక్టర్,ఆర్డీఓ, రెవెన్యూ అధికారులు స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు. పేద ప్రజలను ప్రలోభాలకు గురిచేసే ఆలోచనలు ఇకనైనా మానుకోవాలని హెచ్చరించారు. మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు మీద నోరు పారేసుకుంటే ప్రజలు క్షమించరని స్పష్టం చేశారు,ప్లాట్ల వద్ద నిర్వహించిన సమావేశానికి వచ్చిన ప్రజలు తిరిగి వెళ్లేటప్పుడు నాయకులను దూషిస్తూ వెళ్లిన విషయం వారికి తెలుసా అని ప్రశ్నించారు. ప్లాట్ల కోసం ఎదురుచూస్తున్న అర్హులైన నిరుపేదల కోసం కలెక్టర్ కార్యాలయంలో ప్రత్యేక సెల్ ఏర్పాటు చేసి, కలెక్టర్ హామీ ఇవ్వాలని బీఆర్ఎస్ పార్టీ తరఫున డిమాండ్ చేస్తున్నామని ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ తెలిపారు.

# సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమం

# ఫ్రాడ్ కా ఫుల్ స్టాప్.

**6 వారాల ప్రత్యేక రాష్ట్ర వ్యాప్త ప్రచార కార్యక్రమం సోమవారంతో ముగింపు.**

**వేములవాడ రూరల్ పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో గ్రామాలలో సైబర్ నేరాలపై ఫ్రాడ్ కా ఫుల్ స్టాప్ అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ఎస్సై వెంకట్రాజం వెల్లడి.**

**గ్రామ గ్రామాన సైబర్ పోస్టర్లతో ప్రదర్శన, అంటివేత కార్యక్రమం.**

**ఆటోలకు పోస్టర్లు అంటివేత, డ్రైవర్లకు అవగాహన.**

**వేములవాడ టౌన్, (ప్రజాబలం),** సైబర్ కా ఫుల్ స్టాప్ లో భాగంగా ఆరవ వారం చివరి రోజు సైబర్ నేరాల మీద అవగాహన కల్పించడం జరిగిందని వేములవాడ రూరల్ ఎస్సై వెంకట్రాజం తెలిపారు.ప్రతి పోలీస్ స్టేషన్ కి ఒక సైబర్ వారియర్ కానిస్టేబుల్ ఉన్నారు అని అదేవిధంగా వేములవాడ రూరల్ పోలీస్ స్టేషన్ నుండి కానిస్టేబుల్ రాజశేఖర్ ఈ సైబర్ నేరాలపై విస్తృత అవగాహన కల్పిస్తున్నారని ముఖ్యంగా ఓటిపి ఫ్రాడ్, డిజిటల్ అరెస్ట్, ఏపీకె ఫైల్స్ స్కాం, బెట్టింగ్ యాప్స్, ఆన్లైన్ షాపింగ్ స్కాం, మహిళల రక్షణకు సంబంధించిన డేటింగ్ యాప్ మోసాలు, సైబర్ బుల్లియింగ్, సైబర్ స్టాకింగ్, మ్యాట్రిమోనియల్






ఫ్రాడ్స్, సంబంధించిన నేరాలు వంటి అంశాలపై విద్యార్థులకు/ప్రజలకు సులభంగా అర్థమయ్యే విధంగా వివరించడం జరిగింది. సైబర్ నేరాల పట్ల ఎల్లప్పుడూ జాగ్రత్తగా ఉండాలని, అనుమానాస్పద లింకులు, కాల్స్ మెసేజ్లకు స్పందించకూడదని సూచించారు. ఏవైనా సైబర్ మోసాలకు గురి అయిన వెంటనే 1930 సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్ నెంబర్ కు కాల్ చేయాలని లేదా డబ్ల్యు డబ్ల్యు డబ్ల్యు సైబర్ క్రైమ్ గౌట్ ఇన్ వెబ్సైట్లో ఫిర్యాదు చేయాలని తెలిపారు.

# వేములవాడలో డ్రోన్ ద్వారా నానో యూరియా పిచికారి, రైతులకు అవగాహన కార్యక్రమం.



**వేములవాడ టౌన్, (ప్రజాబలం),** సోమవారం రోజున వేములవాడ మండలం లక్ష్మీపురం గ్రామంలో రైతులకు డ్రోన్ సహాయంతో నానో యూరియా వాడకంపై అవగాహన కల్పించడం జరిగింది. లక్ష్మీపురం గ్రామానికి చెందిన రైతు అంజయ్య వరి పొలంలో నానో యూరియాను పిచికారి చేసి రైతులకు ప్రదర్శించి చూపెట్టారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి సాయికిరణ్ మాట్లాడుతూ సాంప్రదాయ యూరియాకు బదులుగా నానో యూరియా వాడడం వల్ల తక్కువ ఖర్చుతో ఎక్కువ దిగుబడి సాధించవచ్చు అని తెలిపారు.500 మిల్లీలీ లీటర్ల నానో యూరియాను ఒక ఎకరం వరి పొలానికి పిచికారి చేయవచ్చని, అవసరమైతే ఇందులో పురుగు మందులను కూడా కలుపుకోవచ్చు అని వివరించారు. డ్రోన్ సాంకేతికతను వాడడం వల్ల సమయం ఆదా అవడం కాకుండా, కూలీల కొరత సమస్య కూడా తప్పుతుందని ఆయన పేర్కొన్నారు. రైతులందరూ ఆధునిక పద్ధతులు పాటించి నానో యూరియాను వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి రాజు, రైతులు అంజయ్య, కూరగాయల మల్లేశం తదితర రైతులు పాల్గొన్నారు.



# స్వామి వివేకానంద జయంతి



**అమీర్పేట్ (ప్రజా బలం ప్రతినిధి ) జనవరి 12** అమీర్పేట్ డివిజన్ పరిధిలోని హెచ్డిఎఫ్సి బ్యాంక్ సమీపంలో స్వామి వివేకానంద జయంతి 164 వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించబడినది ఈ కార్యక్రమాన్ని అమీర్పేట్ డివిజన్ అధ్యక్షులు అనంత పవన్ కుమార్ ఆధ్వర్యంలో ప్రధాన కార్యదర్శిలు చందు ముదిరాజ్ రజిత్ రెడ్డి ఈ కార్యక్రమానికి ప్రధాన అత్యధిక అమీర్పేట్ డివిజన్ కార్పొరేటర్ శ్రీమతి కేతినేని సరళ హాజరై స్వామి వివేకానంద ఆశయాలు ఆదర్శ లను స్మరించారు అలాగే మహంకాళి జిల్లా ఉప అధ్యక్షులు కాసాని శ్రీశైలం గౌడ్ ప్రత్యేకంగా పాల్గొని తమ సందేశాన్ని అందించారు ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు మహిళా మోర్చా యువ మోర్చా సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామి వివేకానంద జయంతిని ఘనంగా జరిపారు

# ముగ్గుల పోటీలో పాల్గొన్న మాజీ కార్పొరేటర్




**అమీర్పేట్ ( ప్రజాబలం ప్రతినిధి నరేష్ ) జనవరి 12** సంక్రాంతి సంబరాల్లో బాగంగా ముగ్గుల పోటిలు నిర్వహించిన అమీర్‌పేట్ మాజి కార్పొరేటర్ నామన శేషుకుమారి,దీ=నా మహిళా విభాగం అద్వర్యంలోఅన్ని భస్తీలకు చెందిన మహిళలు పాల్గొన్నారు. ప్రథమ బహుమతి హితేషి గౌడ్,రెండవ బహుమతి తనుశ్రీ, ముడవ బహుమతి తులసి గెల్చుకున్నారు. కార్యక్రమంలో అశోక్ యాదవ్, హన్మంత్ రావు, నర్సింహ, బలరాం, నారాయణ రాజు, కుమార్, మల్లన్న గౌడ్, మహిళా నాయకురాలు పాల్గొన్నారు

# ప్రజా సమస్యల తక్షణ పరిష్కారానికి ప్రజావాణి,గ్రీవెన్స్ డే కార్యక్రమాలు

## జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ ఐపీఎస్



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి జనవరి 12(ప్రజాబలం)సంగారెడ్డి జిల్లా:**సంగారెడ్డి/ప్రజల సమస్యలకు తక్షణ పరిష్కారం అందించాలనే ఉద్దేశ్యంతో ప్రతి సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో ప్రజావాణి (గ్రీవెన్స్ డే) కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ తెలియజేశారు,ఈ సందర్భంగా వివిధ సమస్యలతో జిల్లా పోలీసు కార్యాలయానికి వచ్చిన ఫిర్యాదుదారుల నుంచి జిల్లా ఎస్పీ స్వయంగా ఫిర్యాదులను స్వీకరించి, వారి సమస్యలను శ్రద్ధగా వినీ, సమస్యలకు సంబంధించిన అంశాలపై సంబంధిత ఎస్.హెచ్.ఓలతో ఫోన్ ద్వారా మాట్లాడి వివరాలు తెలుసుకుని,ప్రతి కేసును నిష్పక్షపాతంగా విచారణ జరిపి బాధితులకు పూర్తి న్యాయం చేకూర్చాలని ఆదేశించారు,జిల్లా ప్రజలను ఉద్దేశించి ఎస్పీ మాట్లాడుతూ, స్థానిక పోలీస్ స్టేషన్‌లలో పరిష్కారం కాని సమస్యలపై ఎలాంటి భయాలు, ఒత్తిళ్లకు లోనుకాకుండా జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని వినియోగించుకోవాలని సూచించారు. ప్రజావాణి ద్వారా స్వీకరించిన ప్రతి ఫిర్యాదును ప్రత్యేకంగా పర్యవేక్షిస్తూ,త్వరితగతిన పరిష్కారం దిశగా చర్యలు తీసుకుంటామని భరోసా ఇచ్చారు.

# భూభారతి పెండింగ్ దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలి

## అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి



**మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా ప్రతినిధి ప్రజాబలం జనవరి 12:**భూభారతి, రెవెన్యూ సదస్సులలో స్వీకరించిన దరఖాస్తులను త్వరితగతిన పరిశీలించి దరఖాస్తుదారుల సమస్యలను పరిష్కరించాలని దుండిగల్ తహాసీల్దార్ రాజేశ్వర్ రెడ్డిని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి ఆదేశించారు. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి సోమవారం దుండిగల్ తహాసీల్దార్ కార్యాలయాన్ని తనిఖీ చేసారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ భూభారతి, రెవెన్యూ సదస్సులలో స్వీకరించిన దరఖాస్తుల పురోగతిని పరిశీలించారు. పెండింగ్ లో ఉన్న దరఖాస్తులను త్వరితగతిన పరిశీలించి దరఖాస్తుదారుల సమస్యలను పరిష్కరించాలని తహాసీల్దార్ రాజేశ్వర్ రెడ్డికి సూచించారు. అదేవిధంగా అదనపు కలెక్టర్ కార్యాలయ సాధారణ తనిఖీ నిర్వహించారు.

# యువతకు స్ఫూర్తిదాయకుడు స్వామి వివేకానందుడు

## అదనపు కలెక్టర్ పాండు



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి జనవరి 12(ప్రజాబలం)సంగారెడ్డి జిల్లా:**సంగారెడ్డి/మత్తు పదార్థాలకు దూరంగా యువత – ఆరోగ్యకర జీవనశైలితో దేశ నిర్మాణంలో భాగస్వాములు కావాలి,యువతలో దేశభక్తి, ఆత్మవిశ్వాసం, సేవాభావం పెంపొందించడంలో స్వామి వివేకానందుడి బోధనలు ఎంతో ప్రేరణనిస్తాయని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ పాండు అన్నారు,ఈ సందర్భంగా కొత్త బస్టాండ్ సమీపంలోని స్వామి వివేకానంద విగ్రహానికి అదనపు కలెక్టర్ పాండు పూలమాలవేసి నివాళులర్పించారు.అనంతరం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో స్వామి వివేకానందుడి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు,అనంతరం అదనపు కలెక్టర్ మాట్లాడుతూ స్వామి వివేకానంద జయంతిని జాతీయ యువజన దినోత్సవంగా నిర్వహించడం ద్వారా యువతలో చైతన్యం, బాధ్యతాభావం పెంపొందించాలనే ఉద్దేశం ఉందన్నారు. వివేకానందుడు యువతను లక్ష్యంగా చేసుకుని చెప్పిన సందేశాలు నేటి సమాజానికి మరింత ఉపయోగకరమని పేర్కొన్నారు. ప్రభుత్వ ఉద్యోగులు ప్రజలకు సేవ చేయడంలో నైతిక విలువలు, బాధ్యతా భావంతో పనిచేయాలని అదనపు కలెక్టర్ పాండు సూచించారు .కష్టపడి పనిచేయడం, క్రమశిక్షణ, నైతిక విలువలతో ముందుకు సాగితేనే దేశాభివృద్ధి సాధ్యమవుతుందని ఆయన సూచించారు. యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండి, ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవర్చుకోవాలని, శారీరక, మానసిక దృఢత్వంతో దేశ నిర్మాణంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు,ఈ కార్యక్రమంలో జిల్లా యువజన సంక్షేమ అధికారి అఖిలేష్ రెడ్డి, జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఉద్యోగులు, తదితరులు పాల్గొన్నారు.



# ఇందిరమ్మ ఇళ్ల గృహ ప్రవేశం

## ముఖ్య అతిథిగా హాజరైన టీజిఐఐసి చైర్ పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి జనవరి 12(ప్రజాబలం)సంగారెడ్డి జిల్లా:**సదాశివపేట/సంగారెడ్డి నియోజకవర్గంలోని సదాశివపేట మండలం ఆత్మకూరు, కంబాలపల్లి గ్రామాలలో రెండు ఇందిరమ్మ ఇళ్లు పూర్తయ్యాయి. సోమవారం టీజిఐఐసి చైర్ పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి గృహ ప్రవేశాలకు హాజరై లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అంటేనే కన్న తల్లి వంటిదని అన్నారు,గత ప్రభుత్వం డబుల్ బెడ్ రూం ల పేరుతో ప్రజా ధనం దుర్వినియోగం చేసిందన్నారు,ఒక ఊరి వారికి మరో ఊరిలో డబుల్ బెడ్ రూం కేటాయించిందని ఎలాంటి సౌకర్యాలు కల్పించక పోవడంతో అవి నిరుపయోగంగా మారాయన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఒక్కో ఇందిరమ్మ ఇంటికి ఐదు లక్షలు కేటాయించి ఉన్న ఊరిలోనే ఇంటి కలను సాకారం చేసిందన్నారు. ఇందిరమ్మ ఇళ్ల



దరఖాస్తు దారులకు డబ్బులు వస్తాయో రావో అన్న అనుమానం అక్కర్లేదని ప్రతీ ఒక్కరికీ 5 లక్షల రూపాయలు వస్తాయన్నారు. ఇంకా దరఖాస్తు చేయని వారు ఉంటే వెంటనే దరఖాస్తు చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు, సిడిసి చైర్మెన్ గడిల రామ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# వైద్యులు,వైద్య సిబ్బంది సమయపాలన పాటించాలి

## ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలందించాలి: జిల్లా కలెక్టర్ ప్రావీణ్య



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి జనవరి 12(ప్రజాబలం)సంగారెడ్డి జిల్లా:**జిల్లాలోని ప్రభుత్వ ఆసుపత్రుల్లో వైద్యులు, నర్సులు, వైద్య సిబ్బంది తప్పనిసరిగా సమయపాలన పాటిస్తూ అన్ని వేళల అందుబాటులో ఉండాలని జిల్లా కలెక్టర్ ప్రావీణ్య ఆదేశించారు. ఆసుపత్రులకు వచ్చే రోగులకు మెరుగైన, నాణ్యమైన వైద్య సేవలు అందేలా ఆసుపత్రి నిర్వహణపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని సూచించారు,సోమవారం కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో వైద్య ఆరోగ్య శాఖ అధికారులతో మెడికల్ కాలేజీ, సంగారెడ్డి, జోగిపేట నర్సింగ్ కళాశాలలు, టీ-హబ్,జోగిపేటలో నిర్మాణంలో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణ పనులు, అవసరమైన వైద్య పరికరాలు (ఎక్విప్‌మెంట్) తదితర అంశాలపై సమీక్షించి పలు కీలక సూచనలు చేశారు,ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఆసుపత్రుల్లో వైద్యులు, వైద్య సిబ్బంది అన్ని వేళలూ అందుబాటులో ఉండి రోగులకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలని స్పష్టం చేశారు.ఆసుపత్రుల్లో అవసరమైన అన్ని రకాల మందులు ఎప్పటికప్పుడు అందుబాటులో ఉండేలా ముందస్తు చర్యలు తీసుకోవాలని,మందులకు ఎలాంటి కొరత తలెత్తకుండా చూడాలని ఆదేశించారు. రోగులకు అవసరమైన మందులను బయటకు రాయొద్దని స్పష్టం చేశారు,వైద్యులు, నర్సులు, సిబ్బంది హాజరు వ్యవస్థ పారదర్శకంగా ఉండేలా ఫేస్ రికగ్నిషన్ ఆధార్ బేస్డ్ విధానంలో జీతాల చెల్లింపు చేపట్టేందుకు చర్యలు తీసుకోవాలని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి సూపరింటెండెంట్ మురళీ కృష్ణకు సూచించారు,సంగారెడ్డి నర్సింగ్ కాలేజీ భవన ప్రారంభానికి అవసరమైన అన్ని ఏర్పాట్లు తక్షణమే పూర్తి చేయాలని టీజీఎంఐడీసీ ఈఈ రవీందర్ రెడ్డికి ఆదేశించారు. అదేవిధంగా జోగిపేటలో నిర్మాణంలో ఉన్న 150 పడకల ప్రభుత్వ ఆసుపత్రి మరియు నర్సింగ్ కళాశాల నిర్మాణ పనుల పురోగతిని సమీక్షించి, పనులను వేగవంతం చేయాలని సూచించారు,ఈ సమావేశంలో జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ మురళీకృష్ణ, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. వసంత్ రావు, టీజీఎంఐడీసీ ఈఈ రవీందర్ రెడ్డి, తదితర అధికారులు పాల్గొన్నారు.

# భగీరథ వాటర్ పైప్ లైన్ లీకేజీ ను పరిష్కరించిన కార్పొరేటర్ చామకూరి వెంకటనారాయణ



**ఖమ్మం ప్రతినిధి జనవరి 12 (ప్రజాబలం)** ఖమ్మం కార్పొరేషన్ పరిధిలో 19వ డివిజన్ అల్లిపురం కొత్తగూడెం మెయిన్ రోడ్డు టేక్ వేవ్ ఎదురుగా మిషన్ భగీరథ వాటర్ పైప్ లైన్ లీకేజ్ అయినందున ప్రజలకు మరియు వాహనాల రాకపోకలకు ఇబ్బంది అవుతుందని తెలుసుకొని 19వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ కార్పోరేటర్ చామకూరి వెంకటనారాయణ దగ్గర ఉండి ఆర్ అండ్ బి అధికారులకు మరియు మిషన్ భగీరథ అధికారులకు తెలియజేసి మరమ్మత్తులు చేయించడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఆర్ అండ్ బి అధికారులు, మిషన్ భగీరథ అధికారులు, పాషా, నర్సిరెడ్డి, భాస్కర్, బాల, శివరాం, శ్యామల, రాజు, వరికోటి భాస్కర్, విజయలక్ష్మి, కన్నెబోయిన ముత్తయ్య, నాగదుర్గ, గణేష్, గోపాల్, అజయ్, శ్యామ్ మరియు తదితరులు పాల్గొన్నారు

# విద్యారంగ అభివృద్ధికి పెద్దపీట

## రాష్ట్ర కార్మిక,ఉపాధి శిక్షణ, కర్మాగార,గనులు భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేకానంద





ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి జనవరి 12 : రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగ అభివృద్ధి కి పెద్దపీట వేస్తుందని రాష్ట్ర కార్మిక,ఉపాధి శిక్షణ, కర్మాగార,గనులు భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేకానంద అన్నారు. సోమవారం జిల్లాలోని చెన్నూర్ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన ప్రభుత్వ వెనుకబడిన తరగతుల కళాశాల బాలికల వసతి గృహ భవనాన్ని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్,జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి భాగ్యవతి లతో కలిసి ప్రారంభించారు.

ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి మాట్లాడుతూ అన్ని ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థులకు అవసరమైన మోలిక వసతులు,త్రాగునీరు,విద్యుత్, విద్యార్థినీ విద్యార్థులకు వేరువేరుగా మూత్రశాలలు, ప్రహరీ గోడ,అదనపు గదుల నిర్మాణం ఇతర అభివృద్ధి పనులు చేపట్టి విద్యార్థుల ఆరోగ్య దృష్ట్యా పోషక విలువలతో కూడిన మెనూ అమలు చేస్తుందని,నిష్ణాతులైన ఉపాధ్యాయులను నియమించి నాణ్యమైన విద్యా బోధన అందిస్తుందని తెలిపారు. విద్యార్థులు ప్రభుత్వం కల్పిస్తున్న సదుపాయాలను సద్వినియోగం చేసుకుని ఉన్నత స్థాయిలో రాణించాలని ఆకాంక్షించారు.అనంతరం కోటపల్లి మండలం కొల్లూరు గ్రామంలో ఏర్పాటు చేసిన ఇసుక రీచ్ ను జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్,మైనింగ్ ఎ.డి. జగన్మోహన్ రావు,కోటపల్లి మండల తహసిల్దార్ రాఘవేంద్ర, మండల పరిషత్ అభివృద్ధి అధికారి నాగేశ్వర్ రెడ్డి లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలో ఇసుక అక్రమ రవాణాపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని,ఈ క్రమంలో ఆన్ లైన్ లో మన ఇసుక వాహనం వెబ్ సైట్ ద్వారా ఇసుకను బుక్ చేసుకున్న వినియోగదారులకు తక్కువ ధరకు అధికారికంగా ఇసుకను పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. ఇసుక అక్రమ రవాణాతో ప్రభుత్వానికి పన్ను నష్టం జరుగుతుందని, సరైన విధంగా ఇసుకను అందించి ప్రభుత్వం పొందే పన్ను ద్వారా మరింత మంది అర్హులైన లబ్ధిదారులకు సంక్షేమ పథకాలు అందించే అవకాశం ఉంటుందని తెలిపారు.ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఇసుక రీచ్ లలో జిపిఎస్, డ్రోన్, సాటిలైట్ల ద్వారా ఇసుక త్రవ్వకాలు,రవాణా వ్యవస్థను పర్యవేక్షించడం జరుగుతుందని తెలిపారు.సోషల్ మీడియాలో జరుగుతున్న అవాస్తవ ప్రచారాన్ని ప్రజలు నమ్మవద్దని, వినియోగదారులకు సకాలంలో ఇసుకను తక్కువ ధరకు అందించడం జరుగుతుందని తెలిపారు.ఇందిరమ్మ ఇండ్లు, ప్రభుత్వ అభివృద్ధి నిర్మాణాలకు ఇసుకను ఉచితంగా అందించడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అయిన ఇందిరమ్మ ఇండ్లు,రేషన్ కార్డుల జారీ, సన్న బియ్యం పంపిణీ ఇతర పథకాలను అర్హులైన లబ్ధిదారులకు అందే విధంగా అధికార యంత్రాంగం,ప్రజా ప్రతినిధులు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు.జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ...జిల్లాలోని గోదావరి పరివాహక ప్రాంతాలలో ప్రభుత్వ ఆదేశాల ప్రకారం ఇసుక రీచ్ లను ఏర్పాటు చేసి మండలాల వారీగా ఆన్ లైన్ మన ఇసుక వాహనం బుకింగ్ ప్రకారం అందించడం జరుగుతుందని తెలిపారు. ముల్కల్ల ఇసుక రీచ్ నుండి మందమర్రి, క్యాతనపల్లి,ఇందారం ఇసుక రీచ్ నుండి జైపూర్, భీమారం,కొల్లూర్ ఇసుక రీచ్ నుండి కోటపల్లి, చెన్నూర్, వేమనపల్లి ప్రాంతాలకు నిబంధనల ప్రకారం ఇసుక అందించడం జరుగుతుందని తెలిపారు.ఈ క్రమంలో ట్రాక్టర్లు రైతు పొలాల నుండి వెళ్ళినట్లయితే సంబంధిత రైతుకు నష్టపరిహారం అందించడం జరుగుతుందని తెలిపారు. ఇసుక రీచ్ లను ఏర్పాటు చేసి మన ఇసుక వాహనం ద్వారా సరఫరా చేయడంతో స్థానిక ట్రాక్టర్ నిర్వాహకులకు ఉపాధి లభిస్తుందని తెలిపారు. ఎవరైనా అక్రమ ఇసుక రవాణాకు పాల్పడితే చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని, మొదటిసారి జరిమానా,2వ సారి వాహనాన్ని సీజ్ చేయడం జరుగుతుందని తెలిపారు.అనంతరం చెన్నూర్ శాసనసభ్యుల క్యాంపు కార్యాలయంలో 80లక్షల రూపాయల విలువైన వ్యవసాయ పరికరాలను రాయితీ క్రింద రైతులకు అందజేశారు. మండలంలోని కన్నెపల్లి, లంబాడిపల్లి ఐ.కె.పి.సెంటర్ గ్రౌండ్ లో నిర్వహించిన ముగ్గుల పోటీకిలకు హాజరై విజేతలకు బహుమతులు అందజేశారు.అంతకు ముందు జిల్లా కలెక్టర్ చెన్నూర్ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమీకృత కూరగాయల మార్కెట్ ను సందర్శించి అధికారులకు పలు సూచనలు చేశారు. చెన్నూర్ మున్సిపల్ కమిషనర్ మురళీకృష్ణ తో కలిసి చెన్నూర్ పట్టణంలో కొనసాగుతున్న స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ నిర్మాణ పనులను పరిశీలించి వేగవంతం చేసి త్వరగా పూర్తిచేసే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమాలలో సంబంధిత శాఖల అధికారులు,ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# గణతంత్ర దినోత్సవ ఏర్పాట్లు పకడ్బందీగా పూర్తి చేయాలి :అదనపు కలెక్టర్ మాధురి



సంగారెడ్డి జిల్లా ప్రతినిధి జనవరి 12(ప్రజాబలం)సంగారెడ్డి జిల్లా:సంగారెడ్డి/సోమవారం నాడు కలెక్టరేట్ సమావేశ మందిరంలో అదనపు (రెవెన్యూ) కలెక్టర్ మాధురి గణతంత్ర దినోత్సవ ఏర్పాట్లపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పంచాయతీ రాజ్, రోడ్లు-భవనాలు, విద్యాశాఖ, ఆరోగ్యశాఖ, విద్యుత్, అగ్నిమాపక, రెవెన్యూ శాఖలతో పాటు వివిధ శాఖలకు చెందిన సంబంధిత అధికారులు పాల్గొన్నారు,ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ దేశ గౌరవానికి ప్రతీకగా నిలిచే గణతంత్ర దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాల్సిన బాధ్యత ప్రతి శాఖపై ఉందన్నారు. ఈ కార్యక్రమానికి హాజరయ్యే ప్రజలు, విద్యార్థులు, ప్రజాప్రతినిధులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు ముందస్తుగా పూర్తి చేయాలని ఆదేశించారు. చిన్నపాటి లోపాలు కూడా తలెత్తకుండా పకడ్బందీ చర్యలు చేపట్టాలని సూచించారు. పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో నిర్వహించే జాతీయ పతాకావిష్కరణ, పోలీస్ పరేడ్, గౌరవ వందనం, సాంస్కృతిక కార్యక్రమాలు సమన్వయంతో సజావుగా జరిగేలా చూడాలని అధికారులకు తెలిపారు. వేదిక అలంకరణ, సౌండ్ సిస్టమ్, సీటింగ్ ఏర్పాట్లు, ప్రోటోకాల్ అమలు పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. విద్యాశాఖ ఆధ్వర్యంలో విద్యార్థులతో నిర్వహించే సాంస్కృతిక కార్యక్రమాలు దేశభక్తి, జాతీయ సమైక్యతను ప్రతిబింబించేలా ఉండాలని, ప్రేక్షకులను ఆకట్టుకునే విధంగా రూపొందించాలని అన్నారు,అలాగే పారిశుధ్యం, తాగునీటి సరఫరా, విద్యుత్ లైటింగ్, జనరేటర్ల ఏర్పాటు, అగ్నిమాపక భద్రతా చర్యలు, ట్రాఫిక్ నియంత్రణ, వైద్య శిబిరాల ఏర్పాటు వంటి అంశాలపై సంబంధిత శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. అత్యవసర వైద్య పరిస్థితులకు సిద్ధంగా ఉండేందుకు వైద్య సిబ్బందిని, అంబులెన్స్‌లు అందుబాటులో ఉంచాలని వైద్యశాఖను ఆదేశించారు . ప్రతి శాఖకు అప్పగించిన బాధ్యతలను నిర్ణీత కాలవ్యవధిలో పూర్తి చేసి నివేదికలు సమర్పించాలని సూచించారు. ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు మరింత చేరువ చేసేందుకు ప్రత్యేక స్టాళ్లను ఏర్పాటు చేయాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. వివిధ శాఖల ద్వారా అమలవుతున్న పథకాల వివరాలు, అర్హతలు, లబ్ధిదారుల ఎంపిక విధానం తదితర అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించేలా స్టాళ్లను రూపొందించాలని అదనపు కలెక్టర్ మాధురి స్పష్టం చేశారు,ఈ సమావేశంలో బీసీ సంక్షేమ అధికారి జగదీష్, డీఎస్పీ సత్య గౌడ్, ఆర్డీవో రాజేశ్, ఈడీఎస్సీ కార్పొరేషన్ రామాచారి, సోషల్ వెల్ఫేర్ అధికారి అఖిలేష్ రెడ్డి, జడ్పీ డిప్యూటీ సీఈవో పద్మ, జిల్లా సంక్షేమ అధికారి లలిత కుమారి, జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారిని వసంత కుమారి తోపాటు వివిధ శాఖలకు చెందిన జిల్లా అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# నిర్మాణ పనులను వేగవంతం చేయాలి

## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్





ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి జనవరి 12 :.జిల్లా కేంద్రంలోని కాలేజ్ రోడ్డు లో నిర్మితమవుతున్న ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణ పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తిచేసే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణం పనులను ఆకస్మికంగా సందర్శించి పనుల పురోగతిని పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ...ప్రజలకు మెరుగైన వైద్య సేవలను అందుబాటులో ఉంచేందుకు ప్రభుత్వం ఆసుపత్రి నిర్మాణ పనులను చేపట్టిందని, ఈ క్రమంలో పనులు వేగవంతం చేసి త్వరగా పూర్తి చేసే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. 129.25 కోట్ల రూపాయలతో ప్రభుత్వ ఆసుపత్రి, 23.75 కోట్ల రూపాయలతో క్రిటికల్ కేర్ విభాగం ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. వైద్య రంగాన్ని బలోపేతం చేస్తూ ప్రజలకు వేగవంతమైన,మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతిష్టాత్మకంగా యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలల నిర్మాణం

## రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక,ప్రణాళికా శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క





ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి జనవరి 12 :యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలను ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తుందని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి,ఆర్థిక,ప్రణాళికా శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. సోమవారం హైదరాబాద్ నుండి రాష్ట్ర షెడ్యూల్డ్ కులాల, షెడ్యూల్డ్ తెగల,మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్, పార్లమెంట్ సభ్యులు బలరాం నాయక్, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, టి.జి.ఈ.డబ్ల్యూ.ఐ.డి.సి.ఎండి గణపతి లతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లు,టి.జి.ఈ.డబ్ల్యూ.ఐ.డి.సి. అధికారులతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల నిర్మాణ పురోగతిపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ... ప్రభుత్వం గ్రామీణ ప్రాంత విద్యార్థులు అంతర్జాతీయ స్థాయిలో విద్యను అందించి పోటీ ప్రపంచంలో నిలబడేలా తీర్చిదిద్దే ఉద్దేశంతో నిర్మిస్తున్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలను త్వరితగతిన పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రస్తుతం కొనసాగుతున్న ఎస్.సి.,ఎస్.టి., బి.సి రెసిడెన్షియల్ పాఠశాలలలా కాకుండా అందరికీ ఒకే చోట ఉమ్మడి కుటుంబంలా సకల సౌకర్యాలతో పాఠశాలలను ప్రతిష్టాత్మకంగా నిర్మించడం జరుగుతుందని,రాష్ట్ర వ్యాప్తంగా 79 పాఠశాలలు మంజూరు కాగా 76 పాఠశాలలకు టెండర్లు పూర్తి కాబడి 18 పాఠశాలల్లో పనులు మొదలు పెట్టడం జరిగిందని తెలిపారు. ఆయా జిల్లాల కలెక్టర్లు ప్రతి వారం యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలల నిర్మాణ పురోగతిపై సమీక్ష నిర్వహించాలని, ప్రతి నెలలో కనీసం ఒకసారి పాఠశాలల నిర్మాణాన్ని ప్రత్యక్షంగా తనిఖీ చేయాలని తెలిపారు. పాఠశాలలు నిర్మాణంలో ఉన్న చోట పనితీరు పురోగతిపై డాష్ బోర్డు ఏర్పాటు చేయాలని, తద్వారా ప్రభుత్వం ఎప్పటికప్పుడు చర్యలు తీసుకోవడం సులభతరం అవుతుందని తెలిపారు. జిల్లా కలెక్టర్లు యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల నిర్మాణంపై ప్రత్యేక చొరవ తీసుకొని,వచ్చే విద్యా సంవత్సరం నాటికి రాష్ట్రంలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలు ప్రారంభమయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల నిర్మాణం విషయంలో జిల్లా కలెక్టర్లు అలసత్వం ప్రదర్శించకూడదని, పూర్తి స్థాయి నాణ్యత ప్రమాణాలతో పాఠశాలలు పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు.యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలలో విద్యతో పాటు క్రీడలు, సమాజంలో సవాళ్లను ఎదుర్కొనే విధంగా పర్సనాలిటీ డెవలప్మెంట్ తదితర అంశాలలో విద్యార్థులకు శిక్షణ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు.జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... జిల్లాలో 3 యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలు మంజూరు కాగా, సంబంధిత పాఠశాలలకు భూమిని కేటాయించడం జరిగిందని, టెండర్ ప్రక్రియ పూర్తి చేయడం జరిగిందని తెలిపారు. మంచిర్యాల నియోజకవర్గం దండేపల్లి మండలంలో పనులు మొదలు అయ్యాయని, మిగతా పాఠశాలల పనులు కూడా త్వరితగతిన మొదలుపెట్టి వచ్చే విద్యా సంవత్సరం నాటికి పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల ప్రక్రియలో బాల కార్మికులను వినియోగిస్తే కఠిన చర్యలుజిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్



ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి జనవరి 12 :మున్సిపల్ ఎన్నికల నిర్వహణ ప్రక్రియలో బాల కార్మికులను వినియోగిస్తే ఎన్నికల సంఘం, బాలల పరిరక్షణ చట్టం ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్ ఒక ప్రకటనలో తెలిపారు. రాజకీయ పార్టీలు,అభ్యర్థులు తమ ఎన్నికల ప్రచారంలో భాగంగా గోడప్రతుల అతికింపు,ఫ్లెక్సీల ఏర్పాటు, కరపత్రాల పంపిణీ, ప్రచార సమయంలో ప్ల కార్డుల ప్రదర్శన, సభలలో,సమావేశాలలో బాలబాలికలచే పనులు చేపించినా,బాల కార్మికుల ప్రమేయం కనిపించినా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. మున్సిపల్ ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో ఎన్నికల నిబంధనలను అనుసరించి సజావుగా సాగేలా సహకరించాలని తెలిపారు.

# ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారానికి సత్వర చర్యలు

## బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మనోజ్





**ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి జనవరి 12** :ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తుల పరిష్కారానికి అధికారుల సమన్వయంతో సత్వర చర్యలు తీసుకుంటామని బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మనోజ్ అన్నారు. సోమవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో మంచిర్యాల రాజస్వ మండల అధికారి శ్రీనివాస్ రావు, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ మహమ్మద్ విలాయత్ అలీ లతో కలిసి అర్జీదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు.దండేపల్లి మండలం పెద్ద పేట గ్రామానికి చెందిన అగిడి పవన్ నిర్మించుకున్న ఇంటికి ఇంటి నెంబర్ కేటాయించాలని కోరుతూ దరఖాస్తు సమర్పించారు. జైపూర్ మండలం ముదిగుంట గ్రామపంచాయతీ కొత్తగూడెం లోని మొదటి వాడకు చెందిన కాలనీవాసులు తమ త్రాగునీటి అవసరాల కొరకు నూతన బోర్ వెల్ మంజూరు చేయాలని కోరుతూ అర్జీ సమర్పించారు. నెన్నెల మండలం కోనంపేట గ్రామానికి చెందిన పి. రవీందర్ తనకు గల భూమి రికార్డులలో తక్కువగా చూపుతుందని, సవరించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. కన్నేపల్లి మండలం జజ్జరవెల్లి గ్రామపంచాయతీ సర్పంచ్ వడుగుల శాంత తమ గ్రామంలో బంజరు దొడ్డి ఏర్పాటు కొరకు భూమిని కేటాయించాలని, గ్రామపంచాయతీ కార్యాలయ భవన నిర్మాణం త్వరగా పూర్తి చేయాలని కోరుతూ వేరువేరుగా దరఖాస్తులు అందజేశారు. సి ఐ టి యు జిల్లా కార్యదర్శి దుంపల రంజిత్ కుమార్ తన దరఖాస్తులు 2018-19, 2019-2020 సంవత్సరాలలో స్వయం సహాయక సంఘాల సభ్యుల ద్వారా నర్సరీలలో పెంచిన మొక్కలకు సంబంధించి డబ్బులు ఇప్పించాలని కోరారు.భీమారం మండల కేంద్రానికి చెందిన బర్ల చంద్రయ్య తాను గొర్రెల కాపరిని అని,వీధి కుక్కల దాడిలో 6 గొర్రెలు చనిపోగా,2 గొర్రెల పరిస్థితి విషమంగా ఉందని తనకు నష్టపరిహారం ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. కన్నేపల్లి మండలం చింతపూడి గ్రామ రైతులు తమ గ్రామంలో గల చిర్రకుంట చెరువును కొందరు అక్రమంగా ఆక్రమించుకున్నారని, వ్యవసాయ బోర్లు వేయడంతో చెరువు కింద ఆయకట్టుకు సాగునీరు అందే పరిస్థితి లేదని, ఈ విషయంపై విచారించి న్యాయం చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. ఈ సందర్భంగా బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మాట్లాడుతూ... ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి అధికారుల సమన్వయంతో పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. అనంతరం స్వామి వివేకానంద 163వ జయంతిని పురస్కరించుకొని ఏర్పాటు చేసిన జాతీయ యువజన దినోత్సవ కార్యక్రమంలో మంచిర్యాల రాజస్వ మండల అధికారి శ్రీనివాస్ రావు, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ మహమ్మద్ విలాయత్ అలీ, జిల్లా యువజన క్రీడా సేవల అధికారి హనుమంత రెడ్డి, జిల్లా విద్యాధికారి యాదయ్య, షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఉపసంచాలకులు చాతరాజుల దుర్గాప్రసాద్, వయోజన విద్యాధికారి పురుషోత్తం నాయక్, జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి గణపతి, కలెక్టరేట్ పరిపాలన అధికారి పిన్న రాజేశ్వర్ లతో కలిసి వివేకానంద చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మాట్లాడుతూ మనిషి విజ్ఞానంతో పాటు విలువలతో ఎదగాలని బోధించిన మహనీయుడు అని, యువతలో ఆత్మవిశ్వాసం, దేశభక్తి, సేవాభావాన్ని నాటారని అన్నారు."లేవండి, మేల్కొనండి, లక్ష్యాన్ని సాధించే వరకు ఆగకండిః అని చెప్పిన వివేకానంద సందేశం నేటి యువతకు మార్గదర్శకమని తెలిపారు.యువత తమ శక్తిని సమాజ హితానికి వినియోగించి, ఉత్తమమైన మనసు,దృఢ సంకల్పం, సేవా ధృక్పథంతో యువత దేశాభివృద్ధికి కృషి చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# గొల్ల కురుమ సంఘ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం

## మల్లన్న గుడి యూత్ సభ్యుల సహకారంతో



**అందోల్ నియోజకవర్గం ప్రతినిధి జనవరి 12 (ప్రజాబలం) సంగారెడ్డి జిల్లా :** పుల్కల్ మండల పరిధిలో గల ఎస్,ఇటిక్యాల గ్రామంలోని మల్లికార్జున స్వామి దేవాలయం వద్ద ఆదివారం నాడు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది, గత పురాతన ఆలయ మైనటువంటి అలాంటి దేవాలయం వద్ద గ్రామంలోని పెద్ద మనుషులు గాని కురుమ సంఘం సభ్యులు గానీ, ఇప్పటివరకు, ఈ యొక్క మల్లికార్జున స్వామి దేవాలయం వద్ద, ఇలాంటి అన్నదాన కార్యక్రమం చేపట్టిన సంఘటనలు లేవు, కానీ ఇప్పుడు నేటి యువతరం యువకులు ముందుకు వచ్చి, ఎవరి దాతల సహాయం తీసుకోకుండా యువతరం వారే తల కొంచెం వేసుకుని, దేవునికి పాలు పట్టించి,అభిషేకం చేయించి, గ్రామం మొత్తం భారీ ఎత్తున, అన్నదాన కార్యక్రమం నిర్వహించారు, యువకులు ఇంత చేస్తున్నప్పటికీ గ్రామంలోని పెద్దలు, ముందుకు వచ్చి ఈ యువతకు, సలహాలు ఇవ్వడం, గానీ సహాయం చేయడం, గానీ చేయలేదని , కురుమ సంఘం యువత తమ ఆవేదన వ్యక్తం చేశారు, ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పెద్దలు, పిల్లలు, మహిళలు, యువకులు పెద్ద ఎత్తున పాల్గొని, శ్రీ మల్లికార్జున స్వామి యొక్క, ఆశీర్వాదం తీసుకుని, దేవాలయం వద్ద ఏర్పాటు చేసినటువంటి, అన్న ప్రసాదాలు స్వీకరించారు....



# అభివృద్ధి బాటలో గుండ్ల మర్పల్లి సర్పంచ్ కావలి సౌందర్య పురుషోత్తంగ్రామ ప్రజలకు మకర సంక్రాంతి శుభాకాంక్షలు



**వికారాబాద్ నియోజకవర్గం ప్రతినిధి జనవరి 12 (ప్రజాబలం) వికారాబాద్ జిల్లా:** మర్పల్లి మండలం, గుండ్ల మర్పల్లి గ్రామంలో నూతన సర్పంచ్ కావలి సౌందర్యపురుషోత్తం ,సంక్రాంతి పండుగ సందర్భంగా ప్రజలకు చీకటి లేకుండా వెలుగులతో పండుగా జరుపుకోవాలని గుండ్ల మర్పల్లి సర్పంచ్ కావలి సౌందర్య పురుషోత్తం వాటర్ సమస్య లేకుండా కొత్త స్టార్టర్ కొత్త మోటర్ తెప్పించి ఎస్సీ కాలనీ ఏర్పుల బంధప్ప ఇంటిదగ్గర ప్రజలకు పండుగ సందర్భంగావాటర్ సమస్యలు లేకుండా ఫిట్ చేయించడం జరిగింది ముఖ్యంగా గ్రామంలో అభివృద్ధి విషయంలో ఒకటి ఒకటిగా అన్ని కార్యక్రమాలు సజావుగా జరిగేలా కృషి చేస్తామని తెలంగాణ శాసనసభాపతి స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ఆశీర్వాదంతో గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా చేస్తామని బీసీ విద్యార్థి సంఘం జాతీయ జాయింట్ కన్వీనర్ కాంగ్రెస్ నాయకులు ఎం ఈశ్వర్, గ్రామ కాంగ్రెస్ పార్టీ ప్రెసిడెంట్ గొల్లబీరప్ప, నాయకులు ఎండి సలీం, తలారి అనిల్, నాగేష్, జంగం అనిల్, గొల్ల రవీందర్, విట్టల్, లాలు, గొల్ల రాసప్ప ,గొల్ల మల్లేశం ,కుమ్మరి మహేష్ ,ఫయాజ్ ,తలారి కృష్ణ, గంగరాజు పటేల్, బాబు, లాలు, నంది కంటి సురేష్ తెలిపారు



# కాలువల మరమ్మత్తులు లేనట్టేనా సంగమేశ్వర బసవేశ్వర ఎందుకు రద్దు చేశారు

### సమీక్షలు తప్ప పనులు జరగవా

### టెండర్లు పూర్తిఅయ్యి పనులు మొదలయ్యాక మళ్లీ అంచనాలు ఎందుకు

### అందోల్ మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ ప్రశ్న.



**అందోల్ నియోజకవర్గం ప్రతినిధి జనవరి 12 (ప్రజాబలం )సంగారెడ్డి జిల్లా :** అందోల్ నియోజకవర్గంలో, ఇరిగేషన్ శాఖ పనులపై, మంత్రి దామోదర్ రాజనర్సింహ, సమీక్ష తూతూ మంత్రంగా జరిగినట్టుందని, ఆ సమీక్ష కమిషన్ ల పెంపుకోసమే, అన్నట్టు ఉందని, అందోల్, మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్, ఆరోపించారు, సింగూర్ కాల్వల మరమ్మత్తులకు , తాజా అంచనాలు తయారు చేయండి అని, మంత్రి అధికారులను ఆదేశించినట్టు, పత్రికల్లో చూడడం జరిగిందని, అయితే ఈ కాలువల పనులకు, టెండర్లు గతంలోనే పూర్తయ్యాయని, కొంతవరకు పనులు జరిగాయి కానీ, ఇప్పుడు ఆగిపోయాయి, రివ్యూ పెట్టకుండా మళ్లీ అంచనాలు తయారు చేయండి అని, ఆదేశించడం వెనకాల ఉన్న, మతలబు ఏంటని, ఆయన మంత్రి దామోదర్ ను, ప్రశ్నించారు, దామోదర్ రాజనర్సింహ,గెలిచి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక, కాలువ మరమ్మతుల పేరా, రెండేళ్లు నీరు వదలలేరు, పైగా రైతులు పంట పండించుకోకుండా, క్రాప్ హాలిడే ప్రకటించారు, ఈ రెండేళ్ల కాలంలో పనులు పూర్తి చేయకుండా, ఎందుకు కాలయాపన చేశారని, క్రాంతి కిరణ్ ధ్వజమెత్తారు, నియోజకవర్గంను సస్యశ్యామలం చేసే , సంగమేశ్వర, బసవేశ్వర, ప్రాజెక్టులను ఎందుకు ఆపారో, నియోజకవర్గ ప్రజలకు సమాధానం చెప్పాలని, ఆయన డిమాండ్ చేశారు, సింగూరు కాలువలు సంగమేశ్వర, బసవేశ్వర, లిఫ్టుల సాధనకై త్వరలో కార్యచరణ ప్రకటిస్తామని ఆయన అన్నారు.

# పంచలింగాల్ గ్రామ ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపిన ఉపసర్పంచ్ ఆంజనేయులు గౌడ్



**వికారాబాద్ నియోజకవర్గ ప్రతినిధి జనవరి 12 (ప్రజాబలం) వికారాబాద్ జిల్లా:** మర్పల్లి మండలం పంచలింగాల్ గ్రామ ప్రజలకు సంక్రాంతి శు భాకాంక్షలు తెలియపరిచిన ఉపసర్పంచ్ ముత్యాల ఆంజనేయులు గౌడ్, సంక్రాంతి పండగకి కొత్త పంట చేతికి వచ్చే మొదటి పండుగ రైతులకు సంతోషాన్ని ఇచ్చే పండగ మకర సంక్రాంతి అని తెలిపారు మకర సంక్రాంతి పండగ రోజు సూర్యుడు మకర రాశిలోనికి ప్రవేశిస్తాడు కావున ఆ పండుగ ను మకర సంక్రాంతి పండగ పండగ అంటారు ఈ పండగ గ్రామ ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో సంతోషంగా మకర సంక్రాంతి పండుగ జరుపుకోవాలని గ్రామ ప్రజలందరికీ గ్రామ కాంగ్రెస్ పార్టీ ప్రెసిడెంట్ ఉప సర్పంచ్ ముత్యాల ఆంజనేయులు గౌడ్ ,శుభాకాంక్షలు తెలిపారు

# వికారాబాద్,ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపిన మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ సన్నగారి కొండల్ రెడ్డి



**వికారాబాద్ నియోజకవర్గ ప్రతినిధి జనవరి 12 (ప్రజాబలం) వికారాబాద్ జిల్లా:** ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలియపరిచిన ఎస్ కె ఆర్ ట్రస్ట్ వ్యవస్థాపకులు, మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్, డాక్టరేట్ అవార్డు గ్రహీత సనా గారి కొండల్ రెడ్డి, సంక్రాంతి పండగకి కొత్త పంట చేతికి వచ్చే మొదటి పండుగ రైతులకు సంతోషాన్ని ఇచ్చే పండగ మకర సంక్రాంతి అని తెలిపారు మకర సంక్రాంతి పండగ రోజు సూర్యుడు మకర రాశిలోనికి ప్రవేశిస్తాడు కావున ఆ పండుగ ను మకర సంక్రాంతి పండగ అంటారు పండగ రోజు ప్రజలందరూ సంతోషంగాఇంట్లో అరిసెలు సకినాలు మిఠాయిలు నువ్వు ఉండలు పిండి పదార్థాలతో వంటలుసిద్ధపరిచిఆరగించిసంతోషంగాఈ పండగ ను జరుపుకుంటారనివికారాబాద్ జిల్లా ప్రజలు సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో సంతోషంగా మకర సంక్రాంతి పండుగ జరుపుకోవాలని మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ సనా గారి కొండల్ రెడ్డి ప్రజలందరికీ, పండగశుభాకాంక్షలు తెలిపారు

Edited ,Printed Published & Owned by A.SRAVANTHI ,Printed at: SRAVANTHI ENTER PRISES 1-9-18/A,Ramnagar,Hyderabad - 500020, T.S
and Published at 5-2-518,Osmangunj ,Risala Abdulla,Hyderabad -95 Editor; A.SRAVANTHI, RNI NO ; TELTEL/2005/16755 Cell ; 92921 04449
Email;prajaabalamnews@gmail.com